PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODDHARAKA K. NAGESWARA RAO

ANDHRA PATRIKA - Regd. No. H/HD 221 — Licenced to post without prepayment — హైదరాబాదు — గురువారం — 16-6-83 — సంపుటం: 70 — సంచిక: 74 — పుటలు: 8 — వెల: 50 పైసలు — ★ HYDERABAD EDITION

ఆంధ్రపత్రిక
చందా వివరాలు

	ఏజెంటు ద్వారా	పోస్టు ద్వారా
	రూ. పై.	రూ. పై.
1 మాసం	15-40	17-30
3 మాసములు	46-20	51-90
6 మాసములు	92-40	103-80
1 సంవత్సరం	184-80	207-60

శ్రమజీవుల మాసపత్రిక
భారతి
చదవండి

★ డెన్మార్క్ నేర్పే పాఠం

స్టాక్‌హామ్, జూన్ 15:

డెన్మార్క్ లాంటి చిన్న దేశం దాని భౌగోళిక పరిస్థితిని బట్టి చూస్తే చాలా పేద, వెనుకబడిన దేశమై ఉండాలి. అయితే ఆ దేశం ప్రజలు యుక్తి పరులు. కష్టజీవులు కావడం వల్ల అది ఒక ప్రధాన పారిశ్రామిక దేశంగా రూపొందింది. 50 లక్షలకు కొంచెం పైగా ఉన్న ఆ జనాభాను అందరు మెచ్చుకోవాలి.

ఈ దేశం విస్తీర్ణం 44010 చదరపు కిలో మీటర్లు మాత్రమే ఒక చిన్న ద్వీపకల్పము, 406 దీవులతో కూడిన ఈ దేశం ఉత్తర సముద్రం, బాల్టిక్ సముద్రం మధ్య ఉంది. ముడి పదార్థాలు గాని, సహజ వనరులు గాని అంతగా లేని ఈ దేశం తన ప్రజలకు కావలసిన దానికంటే మూడు రెట్లు ఆహారధాన్యాలు పండిస్తుంది.

★ దయానాగర్భిణా?

"అంతఃపురాని బహు వృత్తాంతాని" అన్నాడు భాసమహాకవి. రావణగృహంలోని రాణివాసంలో జరిగే వి అతి విగూఢం. పోతులీగ కాదుగదా ఈగ కూడా లోపలికి దూరటానికి వీలు ఉండదు.

బ్రిటిష్ యువరాజు చేసించి పెళ్ళి చేసుకున్న రాణి డయానా గర్భం దరించినట్లు వార్తాపత్రికల్లో వచ్చిన వార్త నిజమేనని చెప్పుకు కొరుక్కుంటున్నారు. ఇటీవల భర్త పోలోమాచ్ ఆడుతూ ఉండగా డయానా చూడటానికి రాలేదట. అంతఃపుర్రాంచేత నిజం బయట పడిందు. ప్రిన్స్ చార్లస్ కొంత డిప్రెస్డ్‌గా మెల్లిగా పత్రికలవాళ్ళకు కబురు పంపి, డయానా అలసట కొంటికి అడ్డుకాలు వస్తేనుందని ఆయన తమ కార్యక్రమం జరుపుకుంటే ప్పేడట. డయానా బరువుకూడా పెరిగిందట.

రాజ ప్రాసాదం మాత్రం అట్లాంటి నిశేషం ఏమీలేదని తోసిపుచ్చారట.

★ మదరాసు వస్తే...

మద్రాసు జూన్ 15:

కేంద్ర సమాచారశాఖ మంత్రిగా ఎవరు వచ్చినా వెంటనే అయనకు ఆశాభంగం ఉద్యానవన చెప్పడం జరుగుతోందని ఒక విలేఖరి అన్నప్పుడు "మీ శుభాకాంక్షలు నాకున్నాయని అశిస్తాను" అని సమాచారశాఖ మంత్రి శ్రీ హెచ్. కె. ఎల్. భగత్ చమత్కరించారు.

ఇదివరకు మీ పదవిలో ఉన్న ప్రతి మంత్రి మదరాసురావడం, పదవి పోగొట్టుకోడం జరిగిందని మంత్రితో ఒక విలేఖరి అన్నాడు. శ్రీ వసంత సాఠేను రసాయనాల శాఖకు బదిలీ చేశారు అతడువాత శ్రీ సాల్వేసుబ్రహ్మణ్యంకు మార్చారు అని అంటున్నాడు. మరో విలేఖరి కలగ చేసుకుని వారికి మంత్రిశాఖలే లభించాయి అన్నారు.

★ శతకోటి మానవులకు మంచినీరే లేదు

భూమిపై శతకోటి జనులకు తాగడానికి కాలువంత నీరు లేదు-ఇతర పనులకు ఎన్ని ఉన్నప్పటికీ-అన్నారు యుగోస్లావియా జాగ్రెబ్ నగరంలో మాసేజ్ పైన జల ధర్మాసన మహాసభలు.

జాతీయ, ప్రాంతీయ ఉపాంతీయ సరిహద్దు జలకేంద్రాలను ఏర్పాటు చెయ్యాలని వారు చింతించారు. ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న దేశాలలో నీటి సంపదా విషయంలో సంయుక్త సహకారం ఉండాలని, సహకారాలవల్ల జలసమృద్ధి ప్రాంతాలు నుండి లేని ప్రాంతాలకు మంచినీటిని పంపుటకు వీలు కలుగుతుందని వారు అభిప్రాయపడ్డారు.

[illegible] ఎజెన్సీ [illegible] ఆధారాలతో [illegible] సేకరించిన సమాచారం [illegible] ఈ మహాసభ తీర్మానం [illegible] అయితే తమ వద్ద నున్న [illegible] "జలసేకరణ పథకాలు ఎన్నాటు కావాలని నిధి కోరింది.

పంజాబ్‌లో 300 మంది

అకాలీ కార్యకర్తల అరెస్టు

చండీగఢ్ జూన్ 15:

అకాలీ తీవ్రవాదులు ఖడ్గవారం నాడు "రైల్‌రోకో" ఉద్యమాన్ని ప్రారంభించనున్న దృష్ట్యా ముందు జాగ్రత్తగా పంజాబులో 300 మంది అకాలీ కార్యకర్తలను ప్రభుత్వం బుధవారం నాడు అరెస్టు చేసింది.

రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించి రైలు నిర్మాణాలు, మార్గాలను, 200 మీటర్ల పరిధిలో నిషేధాజ్ఞలు అమలు జరపాలని కేంద్రం నిశ్చయించింది. రైల్వే ఆస్తులను కాపాడ కాచేందుకుగాను కేంద్రం 28 బెటాలియన్ల పి.ఆర్.పి., సరిహద్దు భద్రతా దళాలను రాష్ట్రానికి పంపిస్తోంది.

ఇది ఇలా ఉండగా అకాలీ వర్గం టీడ్లు ఆయుధాల ధరించి రైల్‌రోకో ఉద్యమం ప్రారంభిస్తారన్న వార్తలను ఢిల్లీ నాయకుడు సంత్ హర్చంద్ లాంగోవాల్ తిరస్కరించారు. అందోళన శాంతియుతంగానే కొనసాగుతుందని చెప్పాడు. అరెస్టులను తిప్పి చుకుని చాలా మంది అకాలీ నాయకులు, కార్యకర్తలు రహస్య ప్రదేశాలకువెళ్లిపోయారు. రైలు మార్గాల కావలా అప్పుడే ప్రారంభమైంది.

పోలీసులు లాటీ బార్జీలు, కాల్పులు జరిపితే దానివల్ల ఎదురయ్యే పరిణామాలకు ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాల్సి వస్తుందని లాంగోవాల్ హెచ్చరించారు.

అకాలీల రైల్‌రోకో ఉద్యమం రాజ్యాంగ విరుద్ధమైదని, ప్రజావ్యతిరేకచర్య అని మంత్రి దర్బారాసింగ్ అన్నారు ప్రజలు ఈ అందోళనకు దూరంగా ఉండాలని చాలా మంది.

కేంద్ర పంజాబ్ సమస్య పరిష్కారం వల్ల శ్రద్ధ చూపుతోందని, సంఘర్షణ మార్గాన్ని విడనాడి చర్చల ద్వారా పరిష్కారానికి యిత్నించమని అకాలీలకు అయన విజ్ఞప్తి చేశారు.

విషాహారం తిని 300 మంది అస్పత్రిపాలు

హైదరాబాదు, జూన్ 15

పెళ్ళి విందారగించి సుమారు 300 మంది అనారోగ్యానికి లోనయి బుధవారం రాత్రి అసుపత్రి పాలయినారు. వారిలో స్త్రీలు, పిల్లలు కూడా ఉన్నారు.

వారందరికి వెంటనే ఫీవర్ ఆసుపత్రికి తరలించారు. డాక్టర్లను ఎమర్జన్సీ డ్యూటీకి పిలిపించి వారందరికి చికిత్స చేయిస్తున్నారు. మిగతా వివరాలేవీ ఇంకా తెలియరాలేదు.

అమెరికన్ విమానం దారి మళ్లింపు

మియామి, జూన్ 15:

మియామి నుంచి మంగళవారం రాత్రి బయల్దేరిన 95 మందితో కూడిన ఈస్టర్న్ ఎయిర్‌లైన్సు విమానాన్ని దారి మళ్లించి హవానాకు తీసుకు వెళ్లినట్టు ఎయిర్‌లైన్సు ప్రతినిధి ఒకరు చెప్పారు.

ఈ విమానంలో 84 మంది ప్రయాణికులు, 11 మంది సిబ్బంది వున్నారని, అది ఇక్కడి నుంచి న్యూయార్క్‌కు వెళ్తుండగా ఒక పాయింటుదైన వ్యక్తి బెదిరించి దారి మళ్లించాడని అధికారులు చెప్పారు. ప్రయాణికులు, విమాన సిబ్బంది అంతా సురక్షితంగానే వున్నారట.

అమెరికా ఎయిర్‌లైన్సు విమానాలను క్యూబా రాజధాని హవానాకు దారి మళ్లించడం నెల రోజుల్లో ఇది నాల్గవసారి.

రామన్‌పై పిటిషన్ హైకోర్టు స్వీకారం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, 15:

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా శ్రీ బి ఎస్. రామన్ నియామకం చెల్లదన్నదని, ఆ పదవిలో అతను కొనసాగకుండా నిరోధించాలని కోరుతూ బెల్లంపల్లికి చెందిన శ్రీ పిన్నమనేని వెంకటేశ్వరరావు, మరొకరు పెట్టుకొన్న కోర్టు ధిక్కారం రిట్ పిటిషన్‌ను రాష్ట్ర హైకోర్టు నేడు విచారణకు స్వీకరించింది. అయితే ఇంజక్షన్ ఇవ్వాలనే పిటిషన్‌ను తిరస్కరించింది. న్యాయమూర్తి శ్రీమతి కె. అమరేశ్వరి కోర్టు ధిక్కార రిట్ పిటిషన్‌ను దాఖలు చేసుకున్నారు.

మాజీ శాసన సభ్యుడు శ్రీ చేకూరి కాశయ్య గూడా ఇట్టి దరఖాస్తు పెట్టుకొన్నారు.

శ్రీ రామన్ 1971లో కలకత్తాలో పర్యటించిన సందర్భంలో తాను బస చేసిన హోటల్ బిల్లులు చెల్లించకుండా ఆ హోటల్ అతిథిగా గడిపాడని. ఒక టూరింగ్ సంస్థకు 16 నెలల వరకు బిల్లులు చెల్లించలేదని మొదలగు ఆరోపణలపై విచారణ జరిపి అతని జీతాన్ని నెలకు రు 3వేల నుండి రు. 2000 లకు నాలుగేళ్ళపాటు తగ్గిస్తూ శిక్ష విధించారు ఈ శిక్ష 1981 ఏప్రిల్ నుండి అమలులోకి వచ్చింది. ఈ శిక్ష అనుభవిస్తున్న కాలంలో అతను ప్రమోషన్‌కు అర్హుడు కాదని, రు. 3500లు జీతం ఉండే చీఫ్ సెక్రటరీ పదవికి అతన్ని నియమించడం నిబంధనలకు విరుద్ధమని పిటిషనర్లు ఫిర్యాదు చేశారు.

చీఫ్ సెక్రటరీగా శ్రీ రామన్‌ను 1982 నవంబర్‌లో నియమించిన నాటికి అయన కన్నా తొమ్మిదుగురు అధికారులు ఎక్కువ జీతం పొందుతున్నారని వారు పేర్కొన్నారు.

శ్రీ రామన్ అక్రమంగా ప్రధాన కార్యదర్శి పదవి నిర్వహిస్తున్నందువల్ల తమకు తీవ్ర నష్టం జరిగే అవకాశం ఉందని అందువల్ల అతడు ఆ పదవిలో కొనసాగకుండా నిరోధించాలని పిటిషనర్ హైకోర్టును వేడుకొన్నారు.



5 జిల్లాలలో సంక్షేమ కార్యక్రమాల

అమలుబాధ్యత యువకులకు అప్పగింత

హైదరాబాద్, జూన్ 15

రాష్ట్రంలోని 5 వెనుకబడిన జిల్లాలను దత్తు తీసుకొని సమగ్ర సంక్షేమ కార్యక్రమాల అమలు బాధ్యతను యువకులకు అప్పగించవలసినట్టు ముఖ్యమంత్రి శ్రీ ఎన్ టి రామారావు పిలుపిచ్చారు.

తెలంగాణా ప్రాంతంలోని ఒకజిల్లా, రాయలసీమ, ఆంధ్రప్రాంతంలో రెండేసి జిల్లాలను ముఖ్యమంత్రి శ్రీ ఎన్ టి రామారావు పిలుపిచ్చారు.

పెద్దపల్లి లోకసభ నియోజక వర్గం ఎన్నికల సందర్భంగా కరీంనగర్ జిల్లాలో ముస్తాబాదు, హుస్నాబాదు, కొత్తపేట, జడ్చర్ల, చిగురుమామిడి, కొమనపల్లి, లింగాలఘణపురం, సైదాపూర్, హుజూరాబాదులలో జరిగిన ఎన్నికల సభల్లో ముఖ్యమంత్రి ప్రసంగించారు.

ఇందిరా కాంగ్రెస్ పార్టీ గత 35 సంవత్సరాలుగా మహాత్మాగాంధీ, పండిత జవహర్‌లాల్ నెహ్రూ అదికార నాయకులు పేర్కొన్నట్లు పేదప్రజలకు ఏ మాత్రం మేలు చేయలేదని శ్రీ రామారావు విమర్శించారు.

గత శాసనసభ ఎన్నికలలో తెలుగు దేశం పార్టీ గెలవడానికి తీర్పు ఇచ్చిన ఓటర్ల మేలును మరచి నిర్లక్ష్యం ఓటర్లచే ఎన్నుకోబడిన మంత్రులు అధికారం మంత్రి పదవులవారు కొనసాగుతూ సమస్యలు పరిష్కరించవలసిన వారు బాధ్యత వహిస్తారని చెప్పారు.

సమాజంలో అన్నివర్గాల ప్రజలకు సమాన పాత్ర పరిశీలనకు సౌకర్యాలు కల్పించడం తెలుగుదేశం భుత్వ కర్తవ్యమని ఆయన చెప్పారు.

గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలలో యువకుల ఇ దికలు పాల్గొనేందుకు పథకా రూపొందిస్తున్నట్లుఆయనచెప్పారు

హుస్నాబాద్‌లో జరిగిన సభలో కరీంనగర్ సమితి ఉపాధ్యక్షులు శ్రీ డి. శ్రీనివాసరావు కడుపు పనులు వత్తి పోతల పథకాలు చేపట్ట వలసిందిగా ముఖ్యమంత్రిని కోరారు

అధ్యక్షోపన్యాసం మంత్రి శ్రీ టి. జీవన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ శ్రీ చంద్రశేఖర్, సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ శ్రీ బల్విందర్‌సింగ్, తెలుగుదేశం పార్టీ పదవీ కార్యదర్శి శ్రీ పి. ఉపేంద్ర ముఖ్యమంత్రి వెంట ఉన్నారు. (కం)

ఉపఎన్నిక మాకు అగ్నిపరీక్ష : ఎన్టీఆర్

పాలకుర్తి, జూన్ 15:

పద్దెపల్లి లోకసభ నియోజక వర్గంలో జరుగుతున్న ఉప ఎన్నిక తెలుగుదేశం పార్టీకి అగ్ని పరీక్షలా పరిణమించిందని ముఖ్యమంత్రి శ్రీ ఎన్ టి. రామారావు అన్నారు

ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొనడానికి ఆయన బుధవారం ఉదయం హైదరాబాదు నుండి రైలు ద్వారా పాలకుర్తి వచ్చారు. అక్కడినుంచి పెదపల్లి వెడుతూ దారిలో హుస్నాపత్రి గ్రామంలో ప్రజలను ద్దేశించి సుమారు మూడు నిముషాలు ఆయన ప్రసంగించారు.

గత ప్రభుత్వం అభివృద్ధికి పాల్పడక కారణంగా ఎన్నికలలో వారికి గుణపాఠం చెప్పి తెలుగుదేశం పార్టీని ఎన్నుకున్న మీకు కృతజ్ఞతలు ఎలా చెప్పాలో. ఏమని చెప్పా తెలియటంలేదని ఆయనన్నారు. ఆలస్యంగా అయినా మీకు కృతజ్ఞతలుచెప్పుకునేఅవకాశం లభించినందుకు ఆనందంగా ఉంది. అని ముఖ్యమంత్రి శ్రీ రామారావు అన్నారు.

చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు ముఖ్యమంత్రి వస్తున్న వార్త తెలిసి వెల్లివాడు జామునుండే హనుమత్రి రోడ్డుపై నిలుచుండి ఆయనకోసం నిరీక్షించారు ప్రజల సమస్యలను తమప్రభుత్వం తీరుస్తుందని ఆయన హామీ ఇచ్చారు. అటు తర్వాత ఆయన పెదపల్లికి వెళ్లిపోయారు. (ని)

మహాకవి శ్రీశ్రీ కన్నుమూత

మద్రాసు, జూన్ 15

మహాకవి శ్రీ శ్రీ మరో ప్రపంచానికి నిర్గమించాడు. ఆయన వయస్సు 13 ఏళ్లు. కొద్దికాలం అస్వస్థత తరువాత ఈ రోజు సాయంత్రం ఇక్కడి జనరల్ హాస్పిటల్‌లో కన్నుమూశాడు. శ్రీ శ్రీ కి భార్య, ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు వున్నారు.

శ్రీ శ్రీ గా అభిమానధ్యాతి నార్జించిన శ్రీరంగం శ్రీనివాసరావు 1910 జనవరి 2వ తేదీన విశాఖపట్నంలో జన్మించారు. 1931 లో ఆయన మద్రాసు క్రిస్టియన్ కళాశాలలో డిగ్రీ తీసుకున్నారు.

ఆధునిక కవితా లోకంలో శ్రీశ్రీకి ప్రత్యేక స్థానం వుంది. ఆయనకు శబ్దంమీద ఎంతో అధికారం వుండేది. మాటల్ని కత్తులు, ఈటెలు, మంటలుగా మార్చడం అంటికే చాతవునను అన్నాడు చెలం. కృష్ణశాస్త్రి దారి ప్రపంచానికి బాధ, ప్రపంచపు బాధ శ్రీశ్రీ బాధ అని అన్నాడు చెలం. ఈ బాధను వ్యక్తం చేయడానికి ఛందో బంధాలు అడ్డం రాలేదు శ్రీశ్రీకి. అందుకే బాటిని త్రెంది వేసుకుని తన హృదయాన్ని ప్రపంచం ముందుంచగలిగాడు. కుక్కపిల్లలోనూ, అగ్గిపుల్లలోనూ కవితా వస్తువును చూడగలిగాడు. తాజమహాల్ నిర్మాణానికి రాళ్లెత్తింది కూలీలని గుర్తించగలిగాడు. పరామర్శించక, పరిశ్రమించే కర్షక వీరుల బాయంనిండా కాలువకట్టే మర్మజలానికి ధర్మజలానికి తేడాలేదని ఉద్ఘోషించాడు.

సరకాటి చరిత్ర సమస్తం పరపీడన పరాయణత్వం అనే నున్న సత్యాన్ని కళ్లకు కట్టినట్టు చిత్రించాడు.

ఎముకలు కుళ్ళిన వయసు మళ్లిన సోమదేవులా దాదండి అని శపించిన శ్రీ శ్రీ నేను పైతం భువన మోహనుడు పెళ్లిగొంతుక ఎచ్చి మోహాను అని తృప్తి చెందాడు.

శ్రీ శ్రీ అల్ప సంతోషి. అతనిది పసి హృదయం, ఈ ప్రపంచాన్ని వంక్ర చెప్పడానికి. మద్రాసు కావన మండలిలో అయన క్రొత్తకాలం సభ్యుడిగా వున్నాడు. సోవియట్‌లాండ్ అవార్డు అందుకున్నారు. రెండుసార్లు రష్యా పండర్శించాడు. చైనాలోనూ, బ్రిటన్‌లోనూ పర్యటించాడు. ఒక మహాకవిగా ప్రజల మేల్కొల్పి ఉత్తేజ పరిచిన ప్రజాకవిగా ప్రజలనించి అందుకున్న అవార్డులే ఎక్కువ వున్నాయి.

సినిమా పాట ప్రాసినా అందులో తన సిద్ధాంతాన్ని ధ్వనింప జేశాడు, తక్కని కవితా సౌరభాన్ని గుబాళింప జేశాడు-శ్రీశ్రీ. అందుకే ఆయన లేక పోయినా ఆయన కవిత్వం ప్రజల గుండెల్లో పదింగా వుంది. వుంటుంది.

ముఖ్యమంత్రి సంతాపం

హైదరాబాద్, జూన్ 15:

మహాకవి శ్రీ శ్రీ మరణవార్త విని ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

అట్టడుగున నలుగుతున్న బడుగు వర్గాల ఆకలి కేకలు పదునైనవే వంటి ఆయన కలం నోట అద్భుతమైన కవితా ఖండికలుగా అమరత్వం పొందాయి. తెలుగు కవిత్వంలో విప్లవ శకానికి నాంది పలికిన మహాకవి శ్రీ శ్రీ తెలుగు కవితా పూదోటలో కోకిల అయినానం చేయాలని, మయూరం అయి నాట్యం చేయాలని కోరుకోలేదు. ప్రతి కన్నీటి బొట్టూ ఒక కాగడాగా రూపెత్తి మహా ప్రస్థానం చేసే అద్భుతమైన కవితా వదంలో ఆరని అఖండ జ్యోతిగా వెలగాలని ఆయన ఆకాంక్షించాడు. తెలుగు నేలే కాదు వాగ్దేయ కారుడుగా ఆయన చేసిన అమూల్య సేవ చిరస్మరణీయం ఆయన మరణం వల్ల తెలుగు తల్లి తన ప్రియతమ పుత్రుణ్ణి కోల్పోయింది. ఆయన గొంతు మూగపోయినా ఆయన కవిత భావితరాలకు స్ఫూర్తినిస్తూ అజరామరం కావాలనుకున్న శ్రీ శ్రీ ఇకలేడు, మరో శ్రీశ్రీ ఎక్కడా అని ముఖ్యమంత్రి తమ సంతాప సందేశంలో అన్నారు.

కర్నాటకలో హెచ్.టి. పరిశ్రమలకు విద్యుచ్ఛక్తి బంద్

బెంగుళూరు, జూన్ 15:

రాష్ట్రంలో హైటెన్షన్ పరిశ్రమలకు ఈనెల 17 నుంచి విద్యుచ్ఛక్తి సప్లయి పూర్తిగా నిలిపి వేయాలని విద్యుత్ మండలి నిర్ణయించింది వర్షాలు బాగా కురిసేవరకు ఈ ఉత్తర్వు అమలులో ఉంటుంది.

తెలుగు గంగ ప్రాజెక్టువల్ల మలేరియా?

న్యూఢిల్లీ, జూన్ 15:

మదరాసుకు మంచినీరు తెచ్చేందుకు ఉద్దేశించిన "తెలుగు గంగ" ప్రాజెక్టువల్ల మలేరియా, మెదడువాపు, బోదకాలు లాంటిదోమలవల్లవచ్చేవ్యాధులు వ్యాపించవచ్చునని భారతీయ వైద్య పరిశోధన మండలి (ఐ. సి. ఎం. ఆర్) కి చెందిన వైద్య నిపుణులు అంటున్నారు.

మదరాసు నగరానికి రోజూ 1000 మిలియన్ లీటర్ల కృష్ణాజలాలను తీసుకు పోయేదుకుగాను శ్రీశైలం రిజర్వాయరు నుంచి 850 కి లో మీటర్ల పొడవైన కాల్వను త్రవ్వడానికి తెలుగు గంగ ప్రాజెక్టు ఉద్దేశించబడింది.

ఇలాంటి ప్రాజెక్టుల నిర్మాణంవల్ల "మలేరియావ్యాధిని కొనితెచ్చుకున్న" ఉదాహరణలు చాలా ఉన్నాయని ఈ నివేదికలు అంటున్నారు.

కర్నాటకలోని మాండ్యాజిల్లా ఒకప్పుడు మెట్టప్రాంతంలో 1962లో కాల్వలు త్రవ్వి సాగుకు నీరందించడం పారంభించిన ఎడాదికల్లా మలేరియా వ్యాధి వ్యాపించిన విషయాన్ని వారు ఉదాహరించారు. దాంతో చాలా పెద్ద ఎత్తున ప్రాణనష్టం జరిగిందన్నారు అలాగే 1934లో కావేరీ నదిపై మెట్టూరు డామ్ నిర్మాణానంతరం కొద్ది కాలానికే తంజావూరు జిల్లాలో మలేరియా వ్యాధి వ్యాపించినవి వారన్నారు

వరి పొలాలు నీరు నిలిచే గుంటలు కాల్వలలో దోమల వృద్ధిఅయి, మలేరియా వ్యాపించడానికి దోహదం చేస్తాయని రాక్‌ఫెల్లర్ ఫౌండేషన్ జరిపిన సర్వేలో వెల్లడియైందని వారన్నారు

తమిళనాడులో సాంబూర్ డామ్, దిగువ భవానీడామ్‌ల నిర్మాణంవల్ల అనైకట్టు వెంటగల్లగ్రామంలో మలేరియా వ్యాపించిన విషయాన్ని వారు గుర్తు చేశారు.

తెలుగు గంగ ప్రాజెక్టు కింద నాలుగు కొత్త రిజర్వాయర్లు నిర్మించడమో, ఉన్నవాటిని విస్తృతపరచడమో జరుగుతుంది. వాటిని కాల్వలతో కలుపుతారు. దీనివల్ల అదనంగా రెండు లక్షల హెక్టార్లకు సాగునీటి సౌకర్యం సమకూరుతుంది. దీనితో ఇంతవరకూ మెట్ట ప్రాంతంగావున్న నల్లమల, ఎర్రమల, కుందేరు, కనుపు లోయలలో ఎంతో మార్పు వస్తుంది.

ఈ ప్రాజెక్టు నిర్మాణంవల్ల వాతావరణంలోను, భూగర్భ జలసంపదమీద ఎలాంటి ప్రభావం వుంటుందో అక్కడి ప్రజల ఆరోగ్యంపై దాని ప్రభావం ఎలా వుంటుందనేది ఐ.సి.ఎం.ఆర్. పూర్తిగా పరిశీలించే విషయంలో ఆలోచిస్తోంది. పుదుచ్చేరిలోని వెదర్ కంట్రోల్ రిసెర్చి సెంటర్ ఈ పరిశీలనలో ఈ వ్యవస్థకు తోడ్పడవచ్చునని ఐ.సి.ఎం.ఆర్. డైరెక్టర్ జనరల్ డాక్టర్ వి. రామలింగస్వామి చెప్పారు.

ఈ వ్యాధులుగనుక వ్యాపిస్తే ఈ ప్రాజెక్టులవల్ల ఒనగూడే ఆర్థిక లాభాలు మరోవిధంగా నష్టాలకు దారితీయవచ్చునని ఆయన హెచ్చరించారు

పంజాబ్, హర్యానా రాష్ట్రాలలో మలేరియా వ్యాప్తికి ఇందిరా ప్రాజెక్టులే కారణమని ఆయనఅన్నారు. ఈ ప్రాజెక్టు వున్న ప్రాంతాలలో ఎలుకలు కూడా ఎక్కువయ్యే అవకాశం ఉంటుందన్నారు.

మంచినీళ్లు ఇవ్వలేము: ఆంధ్రకు మహారాష్ట్ర స్పష్టీకరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు జూన్ 16

మంజీరా నదిలోకి వదలడానికి తమ వద్ద అదనంగా నీరు లేదని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి మహారాష్ట్ర అధికారులు స్పష్టం చేయడంతో పరిందిరా బాధ్ బంజారాహిల్స్ ప్రాంతాలకు మంజీరా నీరు కేవలం మరో రెండు రోజులే సరఫరా అవుతాయి. మున్సిపల్ పరిపాలన శాఖ మంత్రి శ్రీ యనమల రామకృష్ణుడు బుధవారం సచివాలయంలో ఈ విషయం విలేకరులకు తెలిపారు.

జంటనగరాలలో నీటిసమస్యను తీర్చడానికి ఏ మి తక్షణచర్యలు తీసుకుంటున్నారని విలేకరులు పదేపదే అడిగిన ప్రశ్నలకు మంత్రి, అధికారులు ఇతమిత్థమైన సమాధానాలు ఇవ్వలేకపోయారు.

మహారాష్ట్ర భూభాగంలోని మంజీరాలో అదనపు నీరు లేదని ఆంధ్రప్రదేశ్‌కు నీరు ఇవ్వలేమని మహారాష్ట్ర ఇరిగేషన్ కార్యదర్శి శ్రీ బిడ్లే రాష్ట్రప్రభుత్వానికి విశదపర్చారని మంత్రి చెప్పారు. విజయవాడనుంచి కృష్ణాజలాలను రైలుబండిలో తెప్పిస్తారాని ప్రశ్నించగా తప్పిన్చడ్డ స్వేచ్ఛ ప్రతిపాదన ఏదీలేదని ఆయన తెలిపారు.

మంజీరా రిజర్వాయర్ మంచి మామూలుగా రోజుకు 280 లక్షల గ్యాలన్ల నీరు జంటనగరాలకు సరఫరాచేసే వారిని. ఇప్పుడు కేవలం 60 లక్షల గ్యాలన్లే ఇవ్వలేనుగుతామని చెప్పారు. రెండు రోజుల తర్వాత ఇంతమాత్రం నీరుకూడా లభించదని అన్నారు

మంజీరా రిజర్వాయర్‌లో నీటి అడుగుల ఒంద్రుమట్టే వూడిక ఎడిందని, ప్రస్తుతం 610 మంది కూలీలు ఈ వూడిక తీస్తున్నారని ఆయన తెలిపారు. పికాఖట్ లో డెడ్డింగ్ కార్పొరేషన్ వారి తత్వజ్ఞానాలద్వారా యంత్రాలద్వారా వూడిక తీయడంమనుకుంటే రిజర్వాయర్‌లో నీరు లేకపోతే వూడిక తీయడం యంత్రాలకు సాధ్యంకాదని. జూలైలో ఈ యంత్రాలు రాగలవని చెప్పారు

జంటనగరాలలోని 25 లక్షల జనాభాకు మామూలుగా 780 లక్షల గ్యాలన్ల నీరు సరఫరా చేసేవారు ఇప్పుడది 520 లక్షల గ్యాలన్లకు పడిపోయిందని అన్నారు.

హిమాయత్‌సాగర్ (బుద్ధవాలు) లోకి ఈసారి ముందుగా వర్షపునీరు అడుకోట్ల గ్యాలన్లు వచ్చి, నీటి మట్టం బహుబాగా పెరిగిందని. ఈ నీరు నాలుగు రోజులకు సరిపోతుందని చెప్పారు.

గండిపేట (ఉస్మాన్‌సాగర్) పూర్తి రిజర్వాయర్ లెవల్ 1790 అడుగులుకాగా ఇప్పుడు 1778 అడుగులవరకు నీరు వుందని, ఇది జూలై నెలాఖరువరకు సరిపోగలదని మంత్రి చెప్పారు. బుద్ధవాలు చెరువులో పూర్తి రిజర్వాయర్ లెవల్ 1768 అడుగులుకాగా, అది ఇప్పుడు 1740 అడుగులకు పడిపోయింది.

మంజీరానీరు అందే పికిల్‌దాదాద్, బంజారాహిల్స్ ప్రాంతాలకు రోజుకు కోటి గాలన్ల గండిపేట నీరు సరఫరా చేస్తున్నామని, సికిం దాబాదుకు మామూలుగా రోజుకు 60 లక్షల గ్యాలన్ల నీరు అవసరంకాగా 30 లక్షల గ్యాలన్ల నీరు, బంజారాహిల్స్ ప్రాంతానికి 40 లక్షల గ్యాలన్ల నీరు ఇస్తున్నామని చెప్పారు.

జంటనగరాలలో ప్రస్తుతం 900 గొట్టపు బావులుండగా, అదనంగా గత జనవరి నుంచి మార్చి వరకు 528 గొట్టపు బావులు తవ్వారు, ఇటీవల మరో 90 గొట్టపు బావులు తవ్వారని, మరో 100 బావులు తవ్వడానికి వంటాయతీరాజ్‌శాఖ రిగ్గులను తెప్పించామని శ్రీ రామకృష్ణుడు తెలియజేశారు.

పనర్‌నగర్, సికింద్రాబాద్ ప్రాంతంలో 46 రిగ్గులు, హైదరాబాద్‌లో 21 రిగ్గులు, పనిచేస్తున్నాయని చెప్పారు.

ఇరిగేషన్‌శాఖనుంచి, నాగార్జునసాగర్ నుంచి అదనంగా టాంకర్లు తెప్పిస్తున్నామని ప్రస్తుతం 67 టాంకర్లలో నీరుసరఫరా చేస్తున్నామని తెలిపారు.

పరిశ్రమలకు 160 లక్షల గ్యాలన్ల నీరు సరఫరా చేసేవారమని, వారికి అంత నీరు సరఫరా చేయడానికి తమ వద్ద టాంకర్లు సరిపోవని చెప్పారు. గండిపేట నుంచి స్వంత టాంకర్లద్వారా నీరు తెచ్చుకోవాలని పరిశ్రమలను కోరినట్లు మంత్రి తెలిపారు.

మంజీరా రిజర్వాయర్ లోకి ప్రతిసారి వర్షాకాలం అరంభంలోనే నీరు వచ్చేదని ఈ ఏడాది అది ఆలస్యమయిందని చెప్పారు.

నాకెక్కడ కోపం వచ్చిందంటే-నన్ను 'లంచగొండి' అన్నందుకు కాదు, అదినిరూపిస్తానన్నందుకు!

[illegible]

[illegible] మధ్య థియేట్రీ, గుంటూరల్లి జాగనీ [illegible] గ్రేడ్ 1 మేస్త్రీగా పనిచేయుచు [illegible] విజయవాడ—520001 లో నివసించుచున్న పి. హెచ్. రాములు అనబడే నేను (తండ్రి చిన్నామునయ్య) నా పేరును [illegible] అని మార్చుకొని ఇట్టి వ్యవహరించుటకు లేదని యిందు మూలముగా తెలియజేస్తున్నాను. ఈ సందర్భములో [illegible] పై అన్ని అంశములు పూర్తి చేయదమైనది.

(సం) పి. హెచ్. రాములు

ఏజెంట్లు కావలెను

1984 క్యాలెండర్లు, షీటర్ క్యాలెండర్లు, కీచెయిన్లు, డైరీలకు ఆర్డర్లు బుక్ చేయు ఏజెంట్లు కావలెను. సంప్రదించండి.

Prabhu Calendars,
P. B. No. 225, Sivakasi.

ఆంధ్రసచిత్ర వారపత్రిక

తప్పక చదవండి.

ఆంధ్రప్రదేశ్ అటవీ అభివృద్ధి సంస్థ

ప్రాజెక్టు డివిజన్ వరంగల్లు నార్తు

వేలము ప్రకటన

ప్లాంటేషను కూపులను కండితీయబడిన సుమారు 1200 ఘ. మీ. సేకు మరియు సారుజాతి కలప కార్పొరేషన్ కలపడిపో భూపాల్‌పెల్లిలో 27-6-88 మరియు అవసరమయితే 28-6-93 4.9 గం. బహిరంగముగా వేలము నేయబడును.

కలప కార్పొరేషన్ డిపో భూపాల్ పెల్లిలో లాట్లు చేయబడి ఉన్నది. కొనదలచినవారు వరుకు అనికీ చేసుకొనవచ్చును. వేలము నియమములకు డిపో మేనేజర్ భూపాల్ పెల్లి లేదా ప్రాజెక్టు ఆఫీసర్ వరంగల్లు (నార్తు) నుండి పొంద వచ్చును.

మహారాజ్ ప్రసాద్ మాతుర్
ప్రాజెక్టు ఆఫీసర్
అటవీ అభివృద్ధి సంస్థ, వరంగల్లు (నార్తు)

DIPR No. 333/C3/AdvtII/83

డిఫెన్స్ రిసర్చ్ అండ్ డెవలప్‌మెంట్ లేబొరేటరీ

హైదరాబాద్

30 టన్నుల హైడ్రాలిక్ ప్రెస్ సప్లయి చేసుటకు డైరెక్టర్, డిఆర్‌డిఎల్, పోస్టు: కాంచన్‌బాగ్, హైదరాబాద్—500 258 వే టెండర్లు 29-7-83 వరకు కోరబడుచున్నవి. టెండర్లలో సెటు డైరెక్టర్, డిఆర్‌డిఎల్ పేర్న రు. 50 లకు డి.డి. పొంది పంపకలెడు. ఇది నావను చేయుండదు. స్పెసిఫికేషన్ కొపాసిటీ 30 టన్నుల డబుల్ స్ట్రోక్, ప్లాటెన్ సైజు—500 mm × 500 mm గ్రౌండ్ ఫినిష్ [illegible], డెలైట్ - సిగిలి 200-250 mm వోపెనింగ్‌లో, స్పీడ్ స్ట్రోక్ - 10 - 12 కెజి / cm sq హీటింగ్ — ఎలక్ట్రిక్, టెంపరేచర్—35 డిగ్రీ సి-, ఆపరేషన్-మాన్యుయల్ & సెమి ఆటోమాటిక్ ప్లాటెన్ పవర్ సప్లయ్—220 v సింగిల్ ఫేజ్ 50 Hz లేదా 440 v, త్రీ ఫేజ్.

davp 686(47)/83

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము- అటవీ శాఖ

అదిలాబాద్ మండలము

కలప వేలము ప్రకటన

ఆర్. సి. నెం. 4660/83 యం. 5 తేది : 9—6—1983

ఇందు మూలముగా తెలియజేయునదేమనగా, అదిలాబాద్ మండలములో ప్రభుత్వ యాజమాన్యమున నరకబడిన, కలప లేకు. మరియు సారుజాతి ఈ క్రింద చూపబడిన ప్రభుత్వ కలప డిపోలలో పెట్టబడియున్నది. అట్టి కలపనాట్లు జూన్, మరియు జులై 1983, నెలలో క్రింద చూపబడిన వనములో అయా డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్లచే బహిరంగముగా వేలము చేయబడును. కావున పాటదారులందరు వేలములో పాల్గొనగలరని కోరడమైనది.

క్రమ సంఖ్య	వేలము చేయు అధికారి	కలపనాట్లు పెట్టబడిన డిపో పేరు	అమ్మబడు కలప ఘనపు మీటరు: సేకు	సారుజాతి	సైజులు	వేలము తేదీలు
1	2	3	4	5	6	7
1)	డి.ఎఫ్.ఓ. లాగింగ్ నిర్మల్	1. నిర్మల్	1000	150	—	28-6-83
		2. ఖానాపూర్	1650	500	—	29-6-83
2)	డి.ఎఫ్.ఓ. సామిల్లు జన్నారం	1. జన్నారం	750	—	—	30-6-83
		2. సామిల్లుడిపో జన్నారం	—	1400	200	1-7-83
3)	డి.ఎఫ్.ఓ. లాగింగ్ మంచిర్యాల	1. భీమారం	550	400	—	2-7-83
		1. బెల్లంపల్లి	100	250	—	3-7-83
4)	డి.ఎఫ్.ఓ. లాగింగ్ కాగజానగర్	2. కాగజానగర్	600	1000	—	4-7-83
		మొత్తం	4650	3700	200	

(సం) యం సీతారాంరావు
అటవీ సంరక్షణాధికారి, అదిలాబాద్ సర్కిల్
అదిలాబాద్

DIPR No. 1108/Advt/C2/83

రీజినల్ హౌసింగ్ ఇంజనీర్ కార్యాలయం — కుకట్‌పల్లి డివిజన్ II

ఆంధ్రప్రదేశ్ హౌసింగ్ బోర్డు, హైదరాబాద్

టెండరు నోటీసు

టెండరు నోటీసు నెం. 4/HD/RHE/KKP.II/82 తేది 7-6—1983

ఈ క్రింది విడి విడివనులు చేయుటకై ఎ. పి. హౌసింగ్ బోర్డులో తగిన తరగతిలో రిజిస్టరైవున్న కాంట్రాక్టర్లు నుండి మరియు ఈ తరహా పనుల నిర్వహణలో తగిన అనుభవం గల్గివున్న సంస్థలనుండి సీలువేసిన టెండర్లు 18-7-1983 నాడు మ. 2.30 గం. వరకు అందుకొనబడును. పదరు టెండర్లు అదేరోజు మ. 3 గంలకు రీజినల్ హౌసింగ్ ఇంజనీర్, కుకట్‌పల్లి డివిజన్ - II వారిచే ఆ సమక్షమందు హాజరైవున్న టెండరుదారులు లేదా వారి అధికారి ప్రతినిధుల సమక్షంలో తెరువబడును.

వరుస నెం.	పని పేరు	టెండరు డాక్యుమెంట్లకై దరఖాస్తులు చేరుటకు ఆఖరు తేది	కాంట్రాక్టు మొత్తం రు.లో	కాంట్రాక్టు స్వభావం	ధరావత్తు సొమ్ము మొత్తం 1½%	టెండరు షెడ్యూల్ ఖరీదు (వాపసు చేయబడదు)	పని పూర్తికి గడువు	అర్హులైన కాంట్రాక్టర్ల తరగతి
1	2	3	4	5	6	7	8	9
1)	కుకట్‌పల్లిలో, ఎ.పి. హౌసింగ్ బోర్డు కంపెక్స్ III A దశ గ్రూపు III మరియు IV గృహాలకై వెలుపలి డ్రైనేజి కనెక్షన్ కొరకు సెప్టిక్ ట్యాంకు నిర్మించుట.	7-7-83	8.60.000	ఎల్.ఎస్	12.900	157.50	ఆరు నెలలు	II వ తరగతి & అపైన
2)	కుకట్‌పల్లిలో. ఎ.పి. హౌసింగ్ బోర్డు కాంప్లెక్స్, III A దశ క్రింద గ్రూపు V మరియు VI గృహాలకై వెలుపలి డ్రైనేజి కనెక్షన్ కొరకు సెప్టిక్ ట్యాంకు నిర్మించుట.	7-7-83	10,00.000	ఎల్.ఎస్.	15,000	157.50	ఆరు నెలలు	II వ తరగతి & అపైన

షరతులు :

1. టెండరు డాక్యుమెంట్లకై దరఖాస్తులతో పాటుగా టెండరు డాక్యుమెంట్లు ఖరీదు క్రింద రీజినల్ హౌసింగ్ ఇంజనీర్ (KKP.II) పేర్న అవసరమైన డిమాండు డ్రాఫ్టు జతపర్చి రీజినల్ హౌసింగ్ ఇంజనీరు (KKP.II) చిరునామాకు 7—7—83 నాడు లేదా అంతకుముందుగా అందుకోబడునట్లు పంపవలెను. అర్హులైన దరఖాస్తుదారులకు టెండరు షెడ్యూళ్లు లభించును. టెండరు డాక్యుమెంట్లు ఖరీదు ఎట్టి పరిస్థితులలోను వాపసు చేయబడదు.
2. టెండరు షెడ్యూలు రీజినల్ హౌసింగ్ ఇంజనీర్ (KKP.II) కార్యాలయము నందు 13—7—1983 నుండి 14—7—1983 వరకు (రెండు రోజులు) చేరి [illegible] చేయబడును. టెండరు షెడ్యూళ్లు పోస్టుద్వారా పంపబడవు. వాటిని రీజినల్ హౌసింగ్ ఇంజనీరు KKP.II) కార్యాలయమునుండి స్వయంగాగాని లేదా అధికార ప్రతినిధి ద్వారా గాని పొందవచ్చును. ఇతర సమాచారమంతా రీజినల్ హౌసింగ్ ఇంజనీరు KKP.II) కార్యాలయమునకు నందు ఏ పని రోజున నైనా ఆఫీసు వేళలో పొందవచ్చును.
3. ధరావత్తు సొమ్ము 1½ శాతం వంతున రీజినల్ హౌసింగ్ ఇంజనీరు (KKP.II) ఎ. పి. హౌసింగ్ బోర్డు పేర్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ యొక్క ఏదేని బ్రాంచి నందుగాని లేదా ఏదేని ఇతర షెడ్యూల్డ్ బ్యాంకునందుగాని డిమాండు డ్రాఫ్టు రూపంలో పొంది టెండరుతోపాటు పంపవలయును. విజయం పొందిన టెండరు దారుడు నిర్ణయించిన 1% ధరావత్తు సొమ్ముకు అగ్రిమెంటుబాండు ఖరారు చేయుట నిమిత్తమునకు మరొకడిమాండు డ్రాఫ్టును ఇవ్వవలయును. లేదా పనిప్రారంభించుటకు పనిందు బ్యాంకు గ్యారంటీ ఇవ్వవలయును.
4. టెండరు డాక్యుమెంట్లతో పాటు ఈ క్రింది వాటిని జతచేసి పంపవలయును.
   (1) ఎ.పి. హౌసింగ్ బోర్డునందు తగిన తరగతిలో రిజిస్ట్రేషన్ అయినట్లు తెలియ జేయునట్లకు.
   (2) గత 3 యేండ్ల కాలంలో నిర్వహించిన పనుల జాబితా వారియు నదరు పనులను సంతృప్తికరంగా నిర్వహించినట్లు పనికి సంబంధించిన ఇంజనీరు ఇచ్చిన సర్టిఫికేటు పత్రిపై చేయబడిన విధ్యుక్తపని.
   (3) టెండరు దారునిచే పనిలో పెట్టు యంత్రములు వారియు ఇతర ఎక్విప్‌మెంట్ జాబితా.
   (4) టెండరుదారుని క్రింద పనిచేయుచున్న సాంకేతిక సిబ్బంది జాబితా.
   (5) తగిన ఇన్‌కంటాక్సు అధారిటి నుండి పొందిన ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికేటు.

గమనిక :—దరఖాస్తుతోపాటు పై వాటిని జతపర్చక పంపినవూ వారియు పైన తెలియజేసిన పనిని నిర్వహించుటకుగల సామర్థ్యమునకు తెల్పు విధ్యుక్తమునకు దరఖాస్తుదారుడు పంపవిధముగల టెండరు డాక్యుమెంట్లు నిరస్కరించబడును.

టెండరు దరఖాస్తులన్నవైనా లేదా అన్ని టెండర్లను ఏ కారణం తెలియజేయకనేరదల్చి వరకట్టుకుని ఈ బోర్డు కలిగి అధికారంగలదు.

(సం) ఎం. బాబు అనంతరావు
రీజినల్ హౌసింగ్ ఇంజనీర్ (KKP.II)

DIPR No. 335/C3/Advt/1983

ఇన్‌స్పెక్టర్ గరుడ

బొమ్మలు : కొప్పు పాటిల్
మాటలు : ఎ.పి. జైన్

శవపేటికలు చేయబడును



నీటిసమస్యపై తనతప్పును బోర్డుపై నెట్టే ప్రభుత్వం: ఎం. ఎల్. ఎ. రాజీనామా

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 15:

హైదరాబాద్ మెట్రో పాలిటన్ నీటి సరఫరా బోర్డును "సంక్షేమ" గా చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ శాసనసభ్యుడు డాక్టర్ పి. శంకరరావు ఆ బోర్డు సభ్యత్వానికి రాజీనామా చేశారు.

జంటనగరాలలో మంచినీటి కొరత ఎర్పడే అవకాశం ఉన్నదని ముందుగానే గుర్తించి రిజర్వాయర్లలో నీటిని పొదుపుగా వాడుకునేటికి బోర్డు సకల చర్యలు తీసుకొన్నదని ఆయన చెప్పారు.

"మంజీరా ఇనుక పొటలు తీసివేయడానికి గత నవంబర్‌లోనే ప్రభుత్వానికి ఒక ప్రతిపాదన పంపడం జరిగింది. ఇప్పుడు ఇనుక తీసివేస్తున్నారు. ఎప్పుడో పంపించిన ఎస్టిమేట్సు ప్రభుత్వం ఎందుకు మంజూరు చేయలేదు. ఇతర పనులతోపాటు దీనికి కూడా నిధులను సంబంధిత శాఖలోనే" అని డాక్టర్ శంకరరావు ప్రశ్నించారు.

"ఎంతో వేదనతో బోర్డు సభ్యత్వానికి నేను రాజీనామా చేస్తున్నాను. హైదరాబాదులో పుట్టి పెరిగిన నాకు ఇక్కడి సమస్యలు కరతలామలకం గనుక, ఈ బోర్డుద్వారా ప్రజలకు సేవ చేద్దామని అశించాను కాని తెలుగుదేశం ప్రభుత్వం ఈ బోర్డును రాజకీయవాదుల, బ్యూరోక్రాట్ల చేతుల్లో పావుగా మార్చివేసింది. జంటనగరాల ప్రజలు, ముఖ్యంగా సికింద్రాబాదు ప్రజలు అనవసరమైన ఇబ్బందులకు గురిచేయబడ్డారు. నగర చరిత్రలో ఎప్పుడూ ఇలా జరగలేదు" అని ఆయన విచారం వ్యక్తంచేశారు.

"వేసవిలో మంచినీటికొరత రాకుండా నీటిపొదుపు చేయడానికి బోర్డు అన్ని చర్యలూ తీసుకున్నది. గత అక్టోబరులో వర్షాలు రాకపోవడంతో నవంబర్‌లోనే ఈ చర్యలు ఆరంభించింది. పత్రికలు, దూరదర్శన్, రేడియో, సినిమా స్లయిడ్‌ల ద్వారా నీటిపొదుపు అవసరం గురించి విస్తృత ప్రచారం చేసింది. రిజర్వాయర్లలో నీరు అవసరికాకుండా విహారం డానికి, నీటిమట్టం తగ్గితే నీటిని పంప్ చేయడానికి బోర్డు చర్యలు తీసుకున్నది. పరిశ్రమలకు సరఫరా చేస్తున్న నీటిపై కోత విధించడం గత జనవరిలోనే బోర్డు ప్రారంభించింది. క్రమంగా ఈ కోతను పెంచాలని తలపెట్టింది. ఇనుకమేట్లను తొలగించే ప్రతిపాదనను నవంబర్‌లో నే ప్రభుత్వానికి పంపింది. వెసవిదాకా నీటిని నిలవచేయడానికి గత శీతాకాలంలోనే మంజీరా నీటిసరఫరా తగ్గించింది. ఒకేపూట నీటి సరఫరా చేయడంకూడా ప్రవేశపెట్టింది. గొట్టపుబావుల త్రవ్వకం అదనపు ట్యాంకర్లను అద్దెకుతీసుకోవడం వంటి చర్యలు అరంభించింది. బోర్డు నీటిస్థితిపై విపరీతాలను ప్రభుత్వానికి పంపింది. అయితే, ఇప్పుడు ఆ శాఖ మంత్రి, ముఖ్యమంత్రి తమకేమీ తెలీదంటున్నారు. తెలుగుదేశం ప్రభుత్వ అసమర్థతవల్ల ప్రజలు కడుగండ్లకు లోనుకావలసి వచ్చింది" అని డాక్టర్ శంకరరావు అన్నాడు.

ఒక జూడియర్ అధికారిని నియమించి అతనికి మూడు పోస్టుల బాధ్యత ఎందుకు అప్పగించారు? నగర నీటి సరఫరా వ్యవస్థకు కొత్తి వాడయిన ఈ అధికారికి నీటి సరఫరా బోర్డు అధ్యక్షుడుగా పబ్లిక్ హెల్త్ చీఫ్ ఇంజనీర్‌గా, నీటి సరఫరా బోర్డు చీఫ్ ఇంజనీరుగా బాధ్యతలు ఎందుకు ఇచ్చారు?

నీటికొరతకు అతడెలా బాధ్యుడవుతాడు? ఇంజనీరు కు పిండించిలా ఛ పేమి టీ ఎవరో ఒకరిమీద నిందవేయడానికి తెలుగుదేశం ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది అని ఆయన అన్నాడు.

"ఈ పరిస్థితులలో బోర్డులో కొనసాగడం అత్మ గౌరవమున్నవాడికి నీలు కాదు. కనుక నేను రాజీనామా చేస్తున్నాను. నీటి కొరతకు బాధ్యత అంగీకరించి శ్రీ ఎన్. టి. రామారావు ముఖ్యమంత్రి పదవికి రాజీనామాచేయాలి. లేదా అశాఖ మంత్రిని తొలగించివేయాలి" అని డాక్టర్ శంకరరావు డిమాండ్ చేశాడు.

"నీటి ఎద్దడి తీవ్ర తరమవుతున్నదని తెలిసి కూడా నీటి సరఫరాబోర్డు అధ్యక్షుడి పోస్టును ప్రభుత్వం ఎందుకు ఖాళీ చేయలేదు. కనీసం ఆ శాఖ కార్యదర్శి అయినా ఆ పోస్టు బాధ్యతలను నిర్వర్తించి ఉండవలసింది. లేదా బోర్డుకు చెందిన ఏ సీనియర్ ఇంజనీర్‌ను అయినా ఆ బాధ్యతలు తీసుకోవలసిందిగా ప్రభుత్వం సూచించి ఉండవలసింది.

"మహాప్రస్థాని నుండి నాలుగులోయలో నీరు తెప్పిస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. ఆ హామీ ఏమయిందో" అని డాక్టర్ శంకరరావు ప్రశ్నించారు.

బెంగాల్ ప్రంట్ విచికిత్స

కలకత్తా, జూన్ 15:

ఇటీవల పంచాయతీ ఎన్నికల్లో అధికారంలో వున్న వామపక్ష పార్టీలు అధిక సంఖ్యాక స్థానాలు గెల్చుకున్న కాంగ్రెస్ (ఐ) పార్టీ గతంలో కంటె బలం పెంచుకున్న దృష్ట్యా వామపక్ష పార్టీలమధ్య ఐక్యతను మరింత పటిష్టం చేయాలని వామపక్ష ప్రంట్ సమన్వయ సంఘం నిర్ణయించింది.

ప్రంట్ సమన్వయ సంఘం శ్రీ సరోజ్ ముఖర్జీ అధ్యక్షతన సమావేశమై కాంగ్రెస్ (ఐ)ని ఎకాకిని చేయడానికి వామపక్ష పార్టీల మధ్య ఐక్యత అవసరమని నిర్ణయించింది. పంచాయతీ ఎన్నికల్లో అధిక సంఖ్యాక స్థానాల్లో వామపక్ష పార్టీలు పోటీపడి పోటీ చేశాయి. కాంగ్రెస్ (ఐ) బలం పెరగడానికి ఇదొక కారణమని వారు భావిస్తున్నారు.

ఉదయం 9 కి పాఠశాల, సాయంకాలం 7 కి టెంపిలియర్డ్స్, (బ్యూరకత) నాజర్, ఏల్లల కార్యక్రమం, దేవీ కవిత భరత నాట్యం కర్ణాటక సంగీతం-శ్రీ బాలమురళీ కృష్ణ, హిందీ వార్తలు, యాత్రాస్థలం గోల్డెన్ టెంపిల్, కాశ్మీరి లలిత గీతాలు, ఇదేనా మనదేశం, ఇంగ్లీషు వార్తలు.

లాభాలొచ్చే రంగంలో ప్రయివేట్ రంగానికి అప్పగిస్తారా?

హైదరాబాదు, జూన్ 15:

పాల్వంచలోని ఆంధ్రప్రదేశ్ స్టీల్స్ సంస్థను ప్రయివేటు యాజమాన్యానికి అప్పగించాలన్న ప్రభుత్వ ఆలోచనను రాష్ట్ర ఎ. ఐ. టి. యు. సి. వ్యతిరేకించింది.

ఆ సంస్థ లాభాలు సంపాదించే దశకు చేరుకున్న సమయంలో ఈ పని తలపెట్టడంపట్లవారు తమవిచారం వ్యక్తం చేశారు. అలా కాకుండా దానికి రీహాలింగ్ మిల్లును చేర్చి ఆ సంస్థ పూర్తి శక్తితో పనిచేసి లాభాలు గడించేట్లు చేయాలని సూచించారు. రాష్ట్ర పరిశ్రమల సంస్థను మూసివేయడానికి ప్రభుత్వం పర్ణయించడం దురదృష్టకరమన్నారు.

ప్రభుత్వం ప్రయివేటు రంగానికి అనుకూలమైన విధానాన్ని అనుసరిస్తే కార్మిక లోకం నష్టపోవడమే హెచ్చరించారు.

బడిపిల్లలకు తలిరోజే మధ్యాహ్న భోజనం పథకం

చిత్తూరు, జులై 16: చిత్తూరు, బంగారుపాళియం, గంగాధర నెల్లూరు, పలమనేరు సమితి పాఠశాలల విద్యార్థులకు ఈ విద్యా సంవత్సరం ప్రారంభం రోజునే మధ్యాహ్న భోజనం అందలేదు.

పైన పేర్కొనబడిన సమితులలో 75 శాతం పాఠశాలల విద్యార్థులకు భోజనం సమకూర్చలేక పోయాయి.

గంగాధర నెల్లూరు సమితిలో కొన్ని పాఠశాలలకు అవసర పదార్థాలు రానట్లు తెలిసింది. పలమనేరు సమితిలో కొన్ని పాఠశాలలో వినియోగం కోసం ఒక చోటికి అవసర పదార్థాలు వచ్చినట్లు, అయితే బడి పిల్లలకు వినియోగించడానికి ఎవరూ శ్రద్ధ తీసుకోనట్లు తెలిసింది.

వంట చేయడానికి అయ్యే ఖర్చు రానందున ఉపాధ్యాయులు గానీ, సర్పంచి గానీ ఈ కార్యక్రమం నిర్వహించడానికి లేకపోయినట్లు చెప్పబడుతోంది. మధ్యాహ్న భోజన పథకం బాధ్యతను స్వీకరించడానికి అది నుండి వీరు తమ అయిష్టత వ్యక్తం చేస్తూనే వున్నారు.

సమితులు సాధారణ నిధులనుంచి ఈ పథకానికి ఖర్చుచేయవచ్చునని కలెక్టర్ చెప్పారు.

జిల్లాలో 6—11 సంవత్సరాల మధ్య వయసుగల బడిపిల్లల సంఖ్య మూడు లక్షల 33 వేలు. షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగలు, వెనుకబడిన తరగతులు, పేద విద్యార్థులకు ఈ పథకం వర్తింపచేయాలని ప్రభుత్వం సంకల్పించింది. అందుచేత మొత్తం విద్యార్థులలో సగం మందికి మధ్యాహ్న భోజన పథకం కల్పించవలసిందిగా ప్రభుత్వం ఆదేశించినట్లు చెప్పబడుతోంది. (క)

నార్మన్ సెరార్ మృతి

లాస్‌ఏంజిల్స్, జూన్ 15:

1980 దశాబ్దపు ప్రముఖ హాలీవుడ్ సినిమా నార్మన్ సెరార్ 15 వ తేదీ ఇక్కడ మృతి చెందారు. ఆమె వయసు 81 సంవత్సరాలు.

గుంటూరు కౌన్సిలర్ హత్య

గుంటూరు, జూన్ 16: నిన్న సాయంత్రం పడి రోడ్డు నీద జరిగిన హత్య పట్టణంలో ప్రజలను భయభ్రాంతులను చేసింది.

సాయంత్రం 5 గంటలకు శివాజీనగర్ నివసించే మున్సిపల్ కౌన్సిలర్ చెల్లా సాంబశివరావును దారుణంగా హత్యచేశారు.

గ్రాండ్ ట్రంక్ రోడ్డులోని విజయలక్ష్మి టాకీసు సెంటరులో ఒక బ్రాందీ షాపు ముందు కూర్చున్న శివాజీని గత అక్టోబరులో హత్య గావింపబడిన పమాను లేటి నరసయ్య అనుచరులు కత్తులు, గండ్ర గొడ్డళ్లు వంటి మారణాయుధాలతో దాడి చేసి దారుణంగా హత్య చేసినట్లు పోలీసులు తెలిపారు.

శివాజీ హత్యకు పాత కక్షలే కారణమని భావిస్తున్నారు. ఈ హత్య జరిగిన ప్రదేశములోనే గత అక్టోబరు 28 న వరద్యాను అతని తమ్ముడు పమాను లేటి నాగేశ్వరరావును శివాజీ అనుచరులు దారుణంగా హత్య చేశారు అని పోలీసులు తెలియజేశారు. (సి)

గంగానదిలో పడవ బోల్తా : 6 గురి గల్లంతు

పాట్నా, జూన్ 14 పాట్నా జిల్లా బార్ సమీపంలో గంగానదిలో పడవ బోల్తా పడగా ఆరుగురు స్త్రీలు నీట మునిగిపోయారు. వారి జాడ తెలియ లేదు.

పడవలో 14 మంది వున్నారు 8 మంది ఈదుకుని ఒడ్డు చేరారు.

ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ [illegible] 12న కోపెన్‌హాగన్‌లో స్వీడన్ ప్రధానమంత్రి శ్రీ ఓలాఫ్ పామ్ [illegible] చర్చలు జరిపారు.

రైళ్ల రాక పోకలు

హైదరాబాద్ (బ్రాడ్‌గేజ్)

	పోక		రాక	
బెంగుళూర్ ఎక్స్‌ప్రెస్	మ.	2—50	సా.	4—15
గోల్కొండ ఎక్స్‌ప్రెస్	మ.	2—15	మ.	1—35
మద్రాస్ ఎక్స్‌ప్రెస్	మ.	3—55	ఉ.	8—45
కాకతీయ ఎక్స్‌ప్రెస్	సా.	5—15	ఉ.	9—45
రాయలసీమ ఎక్స్‌ప్రెస్	సా.	5—40	ఉ.	8—30
గోదావరి ఎక్స్‌ప్రెస్	రా.	7—05	ఉ.	7—15
విజయవాడ్ (ఢిల్లి) ఎక్స్‌ప్రెస్	రా.	8—55	ఉ.	6—15
బొంబాయి ఎక్స్‌ప్రెస్	రా.	9—05	ఉ.	5—50
నాగపూర్ పాసింజర్	ఉ.	6—20	రా.	11—55
రాయచూర్ పాసింజర్	ఉ.	6—55	ఉ.	11—15
నల్గొండ పాసింజర్	మ.	3—00	మ.	12—15
పూనె పాసింజర్	రా.	6—40	రా.	9—50
వర్లి పేట్‌వాడ్ పాసింజర్	రా.	10—15	ఉ.	8—05

సికింద్రాబాద్ (బ్రాడ్‌గేజ్)

ఆంధ్ర ప్రదేశ్ ఎక్స్‌ప్రెస్	ఉ.	7—30	మ.	2—10
కృష్ణా ఎక్స్‌ప్రెస్	ఉ.	6—20	రా.	9—45
కోణార్క్ ఎక్స్‌ప్రెస్	మ.	12—25	సా.	3—40
గోల్కొండ ఎక్స్‌ప్రెస్	మ.	2—50	మ.	12—55
మద్రాస్ ఎక్స్‌ప్రెస్	సా.	4—35	ఉ.	7—55
మిరాజ్ ఎక్స్‌ప్రెస్	సా.	4—35	ఉ.	11—45
కాకతీయ ఎక్స్‌ప్రెస్	సా.	5—50	ఉ.	9—00
గోదావరి ఎక్స్‌ప్రెస్	రా.	7—45	ఉ.	6—35
పరసాపూర్ ఎక్స్‌ప్రెస్	రా.	9—00	ఉ.	6—20
విజయవుద్దీన్ (ఢిల్లి) ఎక్స్‌ప్రెస్	రా.	9—45	ఉ.	5—20
వర్లిపేట్‌వాడ్ పాసింజర్	ఉ.	9—15	రా.	7—20
లింగంపల్లి షటిల్	ఉ.	6—20	సా.	5—05
నాగపూర్ పాసింజర్	ఉ.	7—40	రా.	10—40
నల్గొండ పాసింజర్	సా.	3—50	ఉ.	11—15

గమనిక:

1. ఆంధ్రప్రదేశ్ ఎక్స్‌ప్రెస్ వారమునకు నాలుగుసార్లు సికింద్రాబాద్ నుండి ఆది, మంగళ, బుధ, శుక్ర వారములలో బయలుదేరును. ఢిల్లీ నుండి ఆంధ్ర ఎక్స్‌ప్రెస్‌లు సికింద్రాబాద్‌నకు ఆది, మంగళ, గురు, శుక్రవారములలో చేరును.
2. బెంగళూరు న్యూఢిల్లీల మధ్య కర్ణాటక ఎక్స్‌ప్రెస్‌లు సికింద్రాబాద్ ద్వారా ప్రయాణించును. బెంగళూరు నుండి న్యూఢిల్లీ పోవు ఎక్స్‌ప్రెస్‌లు ప్రతి సోమ, గురు వారములలో సికింద్రాబాద్‌నకు ఉ. 7.15 గం. లకు చేరి, ఉ. 7.30 గం.లకు బయలుదేరును. న్యూఢిల్లీ నుండి బెంగళూరు పోవు ఎక్స్‌ప్రెస్‌లు సికింద్రాబాద్‌నకు ప్రతి మంగళ, శుక్ర వారములలో ఉ. 5.45 నకు చేరి, ఉ. 6.00 గం.లకు బయలుదేరును.

సికింద్రాబాద్ (మీటర్ గేజ్)

గుంతకల్ ఎక్స్‌ప్రెస్	రా.	9—10	ఉ.	6—10
వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్	సా.	3—05	ఉ.	9—40
అజంతా ఎక్స్‌ప్రెస్	సా.	6—35	ఉ.	8—45
అజ్మీర్ ఎక్స్‌ప్రెస్ (బై.పిక్)	రా.	8—45	ఉ.	4—30
మన్మాడ్ పాసింజర్	ఉ.	5—15	రా.	10—40
విజయవాడ్ పాసింజర్	ఉ.	10—50	ఉ.	9—55
అజ్మీర్ ఫాస్ట్ పాసింజర్	మ.	3—20	మ.	2—45
మన్మాడ్ ఫాస్ట్ పాసింజర్	రా.	9—20	ఉ.	6—30

కాచిగూడ (మీటర్ గేజ్)

వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్	మ.	3—28	ఉ.	9—15
అజంతా ఎక్స్‌ప్రెస్	సా.	6—00	రా.	9—25
అజ్మీర్ ఎక్స్‌ప్రెస్ (బిపిక్)	రా.	8—05	ఉ.	5—10
ధోణాచలం పాసింజర్	ఉ.	6—10	రా.	9—10
మహబూబ్‌నగర్ పాసింజర్	ఉ.	9—15	సా.	5—45
అజ్మీర్ ఫాస్ట్ పాసింజర్	మ.	2—40	మ.	3—35
కర్నూల్ పాసింజర్	మ.	1—10	సా.	4—50
మన్మాడ్ ఫాస్ట్ పాసింజర్	రా.	8—40	ఉ.	7—25
గుంతకల్ ఎక్స్‌ప్రెస్	రా.	9—35	ఉ.	5—35

Printed and published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Basheer Bagh, Hyderabad-29, Editor: S. Radha Krishna, Phones: 36992, 35867.

నాటి నైజాంతాపత్రయం

న్యూఢిల్లీ, జూన్ 15: తన సంస్థానాన్ని పరిరక్షించుకోవడానికి విపరీతంగా యత్నించిన చివరి రాజ్య పరిపాలిని కోరాలని నాటి నిజాం నవాబు మీర్ ఉస్మాన్ అలీఖాన్—1 తలపోశారట. ఆ ప్రయత్నంలో నాటి బ్రిటిష్ ప్రధాని శ్రీ అట్లీ సహాయాన్ని కూడా కోరారు.

భారత దేశానికి స్వతంత్రం వచ్చిన తొలి రోజులలో నైజాం ప్రభుత్వానికి బ్రిటిష్‌అధికారులకు జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాల ద్వారా తెలుస్తున్నది. ఇవి 17 వైట్‌కో ఫైళ్ళలోనైతే లోతో తదుపరాతో హైదరాబాద్ నిజాంగా ఉన్నారు. వాటిని భారత ప్రామీణ పత్రాల అనుసరించాలని మీర్ టి. విజయ రాఘవాచారి తాము ఇటీవల లండన్‌కు వెళ్ళి పరిశీలించారు. చెప్పారు.

ఈ వైట్‌కో ఫైళ్ళలో ఉర్దూకు సంబంధించిన కొన్ని పత్రాలు కూడా ఉన్నాయి.

విద్యార్థులకు మాతృభాషలో కవిద్యబోధన

హైదరాబాద్ చరిత్రపై పరిశోధన జరిపే జరుగవలసిన ఆవశ్యకతను 1925 సంవత్సరంలోనే మీర్ అక్బర్ హైదర్ వివరించి ఉన్నారు. వారం ఎక్కువగా ఉపయోగపడవచ్చు.

1948 జులై 4న లేదీన నైజాం నవాబు బ్రిటిష్ ప్రధాని శ్రీ అట్లీకి ఒక లేఖ వ్రాశారు. యుద్ధతర ఒప్పందంలోని షరతులను అమలు పరచడానికి భారత్ ప్రయత్నించలేదని ఆ లేఖలో పేర్కొన్నారు.

శ్రీ అట్లీ 1948 జులై 27 న ఒక జవాబు వ్రాశారు.

భౌగోళికపరమైన కారణాలవల్ల తదితర కారణాలవల్ల హైదరాబాద్ ప్రజల సంబంధాలు భారత ప్రజలతో సన్నిహితంగా ఉండాలి. అది సన్నిహితంగా ఉండాలని కూడా మేము అనుకుంటున్నాము. భారత్ నుంచి మీరు రాజకీయంగా విడిపడినట్లయితే అలా ఉండవని మేము అనుకుంటున్నాము అని ఆ లేఖలో అట్లీ వ్రాశారు.

1948 జులై 19 నైజాం నవాబు ఖరీద జార్జి రాజుకు ఒక లేఖ వ్రాశారు. ఐక్య రాజ్య పనితికి వెళ్ళడానికి వారితోడ్పాటును అర్థించాడు. నైజాం సంస్థానానికి బ్రిటిష్ రాజ్యానికి గల చిర కాల సంబంధాలవల్ల మీ సహాయాన్ని అంద చేయడంలకి లబ్బుంది కిండదని తాము అశిస్తున్నా మన్నారు. అవసరమైతే చివరలో బల ప్రయోగం చేస్తామన్న క్షయాన్ని కూడా ఉటంకించారు.

ఈ వైట్‌కో ఫైళ్ళలో లేఖలు మాత్రమే కాక 1948 ప్రాంతంలో భారత్ హైదరాబాద్‌కు గల సంబంధాలపై పత్రికలో వచ్చిన వ్యాసాలు కూడా ఉన్నాయి.

నైజాంకు సార్వభౌమాధికారంకు చరిత్ర పరంగా హక్కు లేదని మీర్ టి. విజయ రాఘవాచారి చెప్పిన అంశం కూడా ఉంది.

పత్రికలలో వ్యాఖ్యానాలు చరిత్ర ప్రకారం నైజాం మొగలాయి చక్రవర్తులకు ఒక గవర్నరు మాత్రమేనని 1748 ప్రాంతం తరువాతనే హైదరాబాద్ నిజాంగా ఉన్నారు. వారిని భారత ప్రామీణ పత్రాల అనుసరించాలని మీర్ టి. విజయ రాఘవాచారి చెప్పారు.

ఈ వైట్‌కో ఫైళ్ళలో ఉర్దూకు సంబంధించిన పత్రాలు కూడా ఉన్నాయి.

విశాఖ కార్పొరేషన్ ఉపఎన్నిక: తెలుగుదేశం గెలుపు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విశాఖపట్నం, జూన్ 15: మునిసిపల్ కార్పొరేషన్ 37వ వార్డులో జరిగిన ఉపఎన్నికలో తెలుగుదేశం అభ్యర్థి శ్రీ యాదగిరి రామమోహనరావు ఎన్నికలయినట్లు ఈరోజు ప్రకటించారు.

శ్రీ యాదగిరి రామమోహనరావుకు 732 వోట్లు రాగా కాంగ్రెసు అభ్యర్థి శ్రీ అప్పారయ్యకి 676 వోట్లు, బి. జె. పి. అభ్యర్థి శ్రీ కె. బాబురెడ్డికి 566 వోట్లు, జనతా అభ్యర్థి శ్రీ కె. నామాల సత్యనారాయణకి 281 వోటు వచ్చాయి. పోటీ చేసిన మంగళగురు ఇండిపెండెంటు అభ్యర్థులు వోడిపోయారు.

ఈ వార్డులో ఇదివరకు ఎన్నికయిన శ్రీ నామాల సత్యనారాయణ తగవులు పడి తన పదవికి రాజీనామా చేయడం వలన ఈ ఎన్నిక జరిగింది. మొత్తం 8 మంది ఎన్నికలో పోటీ చేశారు.

కోవెలకుంట్ల శ్రీ పాండురంగస్వామి తిరుణాల సందర్భంగా రాతి దూలాన్ని 480 అడుగుల దూరం లాగే పందెంలో గెలుపొందిన తన ఎడ్ల జతతో తాడిపత్రి తాలూకా, సి లక్ష్మింపల్లె గ్రామస్తుడు శ్రీ ఒ. నారాయణరెడ్డి, ఆయనకు బంగారు పతకం బహూకరించిన కోవెలకుంట్ల సమితి ఉపాధ్యక్షులు శ్రీ జి. నాగేశ్వర రెడ్డి.

"పైసలిచ్చి పీన్గల్ని తీస్కపొండి"

పాస్‌పోర్టుదరఖాస్తుల జారీ సులభతరం

హైదరాబాద్, జూన్ 15:

పాస్‌పోర్టు కార్యాలయం ఆవరణలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కౌంటర్‌లో నిర్ణీత దుసుమును చెల్లించి ఆ చలానాను పాస్‌పోర్ట్ కార్యాలయం కౌంటర్‌లో అందజేస్తే ఇంగ్లీషు, తెలుగు, ఉర్దూలలో ముద్రించిన పాస్‌పోర్టు దరఖాస్తులను జారీ చేస్తారు. ఉర్దూ-ఇంగ్లీషు, తెలుగు-ఇంగ్లీషు రెండేసి భాషల్లోఉన్న దరఖాస్తులు అవసరమైన వారికికూడా ఈ సౌకర్యం త్వరలో కల్పిస్తారు. పాస్‌పోర్టు ఫీజు స్టాంపుల కొనుగోలు ద్వారా ముఖ్యమైన పోస్టాఫీసుల్లో కూడా ఈ పారాలను పొందవచ్చు. ఈ ఫీజును మనియార్డరు ద్వారా కూడా పంపవచ్చు.

ప్రజల సౌకర్యార్థం పాస్‌పోర్టు కార్యాలయంలో ఒక విచారణ కౌంటర్‌ను కూడా ప్రారంభించారు. ఇది బుధవారాల్లో తప్ప మిగిలిన అన్నివనిదినాల్లో ఉదయం వది గంటలనుంచి పన్నెండున్నరవరకు పనిచేస్తుంది. నిర్ణీత అయిదువారాల వ్యవధిలోగా పాస్‌పోర్టులు లభించని పక్షంలో తమ దరఖాస్తుల పరిస్థితిగురించి ఈ కౌంటర్‌ద్వారా తెలుసుకోవచ్చు. మినహాయిస్తే వర్తీను విషయమై దరఖాస్తు అందించిన వదినాలలోపల్లో పాస్‌పోర్టు మంచి విచారణ చేయవచ్చు. ఈ కౌంటరులో సంతృప్తికరమైన సమాధానాలు లభించనిపక్షంలో పాస్‌పోర్టు ఆఫీసర్, అసిస్టెంట్ పాస్‌పోర్టు ఆఫీసర్, పబ్లిక్ రిలేషన్స్‌ఆఫీసర్‌లను పనిదినాల్లో ఉదయం వదినుంచి పన్నెండున్నరవరకు కల్సుకోవచ్చు. హైదరాబాదులోని పాస్‌పోర్టు కార్యాలయం 1979లో ఏర్పాటయింది. హైదరాబాదు ప్రాంతీయ పాస్‌పోర్టు కార్యాలయం విభజన పరిణామంగా ఏర్పడింది.

ఫుట్ బోర్డు ప్రయాణీకులపై కఠిన చర్యలు

హైదరాబాద్, జూన్ 15:

ఏటీ బస్సులలో ఫుట్ బోర్డులపై విలువడి ప్రయాణాలు చేయకుండా నివారించేందుకు ట్రాఫిక్ పోలీసులతో కలసి పని చేయవలసిందిగా ఫ్యాయింగ్‌స్క్వాడ్‌లను ఆర్. టి. సి. మేనేజింగ్ డైరెక్టరు శ్రీ ఎం. తుంద్రమోహిరెడ్డి ఆదేశించారు.

ఫుట్‌బోర్డుమీద ప్రయాణం చేయడం ప్రాణాపాయకరమని, ప్రమాదాలు తరితీయడమే గాక జేబుదొంగతనాలకు వీలుకలిగిస్తుందని, ఆర్. టి. సి. కి అపాయం తప్పకపోవచ్చునని అయన ఒక ప్రకటనలో తెలిపారు. బస్సులను సరైన చోట్ల ఆపకుండా వేగంగా నడపడాన్ని కూడా ఈ స్క్వాడ్స్ నివారించాలని కోరారు.

మీసాల రికార్డు

గోల్కొండ (పాక్), జూన్ 15

మీసాలను పొడవుగా పెంచి గోల్కొండలో అబ్బాస్ అనేవ్యక్తి రికార్డు నెలకొల్పారు. ఆయన మీసాలపొడవు నాలుగడుగుల మూడంగుళాలు. మీసాలను పెంచి బాంబియాన్ షిప్ గెలుచుకున్న ఈయనకు అబుదుపందల రూపాయల వగడు బహుమతిని అందజేశారు. భారతదేశంలోని బికనీర్ నివాసికి, అబ్బాస్‌కుమధ్య ఈ పోటీ జరిగింది. అబ్బాస్ తన మీసాలపై 12 కిలోగ్రాముల బరువును నిలవడం గమనార్హం. (హెచ్.)

అగ్నిప్రమాదం: విద్యుత్‌శాఖ నిర్లక్ష్యం

కడిరి, జూన్ 15:

కడిరి తాలూకా వెళ్ళపల్లి గ్రామంలో సంభవించిన అగ్ని ప్రమాదములో 16 గుడిసెలు కాలిపోయాయి. 11. కె. వి. లైన్లు ఎల్. టి. లైను ఒక దాని మీద ఒకటి తగలకొని ఈ ప్రమాదము సంభవించినట్లు గ్రామస్థులు తెలిపారు. విద్యుత్ శాఖ నిర్లక్ష్యము వల్లే మా గ్రామములో అగ్ని ప్రమాదము జరిగినదని గ్రామ ప్రజలు తెలిపారు.

ఈ అగ్ని ప్రమాదములో సర్వీసు లైన్లు, మోటారు పంపులు, మీటర్లు, అన్ని పాడయ్యాయి, వీటి నష్టము దాదాపు రు. 50 వేలు అని అంచనా.

అగ్ని ప్రమాదము సభవించిన వార్త విని కడిరి ఇన్‌చార్జి తాహసిల్దారు శ్రీ యస్. ఇంతియాజ్ అహమ్మద్. నల్లమాడ రెవిన్యూ ఇన్స్పెక్టరు శ్రీ జి. నరసింహులు ప్రమాద స్థలమును దర్శించి ఇండ్లు కోల్పోయిన వారికి ఒక్కొక్కరికి రు. 150 లు అందజేశారు.

కటారుపల్లె సర్పంచ్‌పై ఆరోపణ

కడిరి తాలూకా కటారుపల్లెలో రక్షిత నీటి సరఫరా పథకం క్రింద త్రవ్విన బావిలో పూడుపడి నీటినట్టల తగ్గింది. గ్రామ ప్రజలు పూడు తీయించి మాకు నీటి సమస్య తీర్చమని సర్పంచ్‌ను అడిగితే వందాయితీలో డబ్బులు లేవు అని తెలిపారు. గ్రామస్థులు ఈ విషయాన్ని బి. డి. వో., కు, కలెక్టరుకు విన్నవించుకొన్నారు, కాని ప్రయోజనము శూన్యము.

దిక్కుతోచని గ్రామస్థులు చందాలు వేసుకొని బావిలో పూడు తీసుకొని నీటిని తాగుచున్నారు. ఈ విషయాన్ని సమితి అధ్యక్షుని దృష్టికి లేగా, బావిని ఇంకా శీఘ్రత త్రవ్వి నీటి సమస్యను అరికట్టాలని, సూపర్‌వైజరును ఎస్టిమేటు కోరగా రు. 2110 లు అగునని తెల్పారు. కాని ఎలాంటి పని జరుపకుండానే సర్పంచ్ రు. 1710 లు అయినపని కిట్లు పెట్టి డబ్బు స్వాహా చేసినట్లు గ్రామస్థులు ఆరోపించుచున్నారు.

సంబంధిత కార్యాలయములోనే చావు శబ్దము పెట్టి, తన స్వంత అవసరాలకి కూడా పంచాయితీలో బిల్లు పెట్టుచున్నారు. ప్రజల సొమ్మును దుర్వినియోగ పరచుచున్న కటారుపల్లె సర్పంచ్ పై తగిన చర్య తీసుకోవాలని గ్రామస్థుల ఒక ప్రకటనలో తెలిపారు.

దళారి బెడద తప్పిన రైతులు

కడిరి పట్టణములో పట్టుకొయిలు హార్కెటును ప్రభుత్వం స్థాపించటంతో ప్రయివేటు వ్యాపారులు తమ వ్యాపారిని అరికట్టారు. ఇటీవల ప్రయివేటు వ్యాపారస్థులు రైతులమంది నూటికి రెండు మూడు రూపాయలు చెల్లించేవారు. కొత్త మంత్రి రఫీక్ హుస్సేన్‌ఖాన్‌కు ఇంతవరకు ముఖ్యమంత్రి త్రయంగా నిర్వహించిన పరిశ్రమలు అని పేలు జరుగుచున్నదని, నిరిక్షిన రేటు వాణిజ్యం కర్మాగారాలు అప్పగించారు.

వరంగల్, జూన్ 15:

స్థానిక ఎం.జి.ఎం. ఆసుపత్రిలో మార్చ్యురీ విభాగాన్ని నిర్వహిస్తున్న కాకతీయ మెడికల్ కాలేజ్ సిబ్బంది అలక్ష్యం గావ్యవహరిస్తూ అవినీతికి పాల్పడటంవల్ల మృతుల కుటుంబ సభ్యులు, బంధువులు చాలా ఇబ్బందికిలోనవుతున్నారు. శవాన్ని చూపేందుకు, కుటుంబపరిగా వేసేందుకు శవాన్ని అప్పగించేందుకు ప్రతివిషయంలోను ఈ సిబ్బంది లంచమిమ్మని వారిని తీవ్రంగా వేధించటం జరుగుతోంది. తమకగ్గడున్నంత మేరకు డబ్బివ్వబోగా పెద్దమొత్తం చెల్లించమని సిబ్బంది పీడిస్తున్నట్లు తెలిసింది.

ఈ నెల 4వ తారీఖున శవపరీక్ష చేసినరెండు శవాల్ని అప్పగించేందుకు కాకతీయ మెడికల్ కాలేజ్ మండి వచ్చిన స్వీపర్ వొక్కొక్కశవానికి రు. 50 డిమాండ్ చేశాడని. దానికి మృతుల బంధువులు నిరాకరించటం వల్ల పెద్ద మర్మణ జరిగిందని తెలిసింది. "ఏదోకొంతఇస్తామ్, మీరడిగినంత ఎలా ఇస్తాం" అనిబంధువులంటే "లేదు లేదు పైసలిచ్చి పీన్గల్ని తీసికపోవాల" అనిచెప్పటంజరిగిందట. ఈ విషయం అధికారులకు తెలిసినా పరిశీలనలేకపోయిందని తెలిసింది.

మార్చ్యురీ విభాగంలో ముగ్గురుస్వీపర్లు అవసరతవుంటే ప్రస్తుతం ఇద్దరుమాత్రమే పని చేస్తున్నారు. ఈ విభాగానికి బాడీ మేన్‌లేదు శవపరీక్ష జరిగినప్పుడుమాత్రం వొక స్వీపర్ మెడికల్‌కాలేజ్‌నుండివస్తాడు. విభాగానికి అసలు స్వీపర్‌గా మార్చ్యురీ పరిధిలోనే పనిచేస్తూ అక్కడే వుండాలి అయితే అతను ప్రొఫెసర్ గారింటికి పిలిచి చేసూ, శవ పరీక్షల సమయంలో ప్రొఫెసర్‌గారితో పాటు హాజరై మళ్ళీ తరచుగా వెళ్ళిపోతాడట. శవాలు లాగడం పూల వద్దనుండి పీడించి డబ్బులుగుంజుతాడట. ప్రొఫెసర్ గారికి నమ్మకమైన పనివి అయినందువల్ల ఇతనిపైబర్య తీసుకునేందుకు వైద్యాధికారులు జంకుతారట. ఏది ఏమైనాగాని ఈ అగడాలు రోజుకురోజు మితిమీరి పోతున్నాయని తొందరు అంటోంది. (ప్ర)

అలీనదేశాలకు అమెరికా మొండి చెయ్యి

బెల్‌గ్రేడ్, జూన్ 15:

బ్యూనస్ అయిర్స్‌లో జరుగుతున్న ఆరో అంక్టాడ్ సమావేశంలో అమెరికా డిప్యూటీ సెక్రటరీ కెన్నెత్ డాం చేసిన ప్రసంగం అలీన దేశాలకు నిరాశను కలిగించింది.

ఎంతో ఉత్సాహంగా ఎదురుచూస్తున్న అమెరికా విధానం ప్రయోజనకారిగా లేకపోవడంతో అలీన దేశాలలో అనిశ్చితిని ఏర్పడింది. మరింత గట్టి ప్రయత్నం చేస్తేనే కాని అంక్టాడ్ ఆశయాలు సిద్ధించవు.

శ్రీ కెన్నెత్ డాం ప్రసంగానికి ముందుగా భారత వాణిజ్య మంత్రి శ్రీ విశ్వనాథ్ ప్రతాప్ మాట్లాడుతూ ఇక్కడి సమస్యలు గంభీర భావణలవల్ల, ప్రత్యక్షంగా లాభంలేనివి, అంతర్గత సంబంధం ఉన్న సరుకులు, వాణిజ్యం, ఆర్థిక సహాయం మొదలయిన వాటిపై ప్రత్యేకమైన, అర్థవంతమైన ఒప్పందం ఉండాలని అన్నారు.

అమెరికా భాగస్వాములయిన పశ్చిమ జర్మనీ, ఫ్రాన్స్, జపాన్, కెనడా దేశాల సభ్యులు విభిన్నంగా శ్రీ కెన్నెత్ డాం ప్రసంగాలకు భిన్నంగా శ్రీ కెన్నెత్ డాం వక్రమార్గం తొక్కడమే కాకుండా క్రియాశీలకమైన ప్రకటన ఒక్కటి చెయ్యలేదు.

సరుకుల ఎగుమతివల్ల వచ్చే ఆదాయం వల్లనే పారిశ్రామిక దేశాల అభివృద్ధి కనబడుతోందని, గాట్, బి.ఎం.ఎన్ ప్రపంచ బాంకు వంటి అంతర్జాతీయ ద్రవ్య సహాయ సంస్థలు అభివృద్ధి చెందుతున్న దేశాలకు సహాయపడటంలో గణనీయమైన సేవ చేస్తున్నాయని, ఈ సంస్థల వల్లనే ఈ దేశాలు అభివృద్ధి చెందటానికి అవకాశాలు కల్గిందని శ్రీ కెన్నెత్ డాం అన్నారు.

దాచిన సొమ్ము దొరతనం చేరు

హనమకొండ, జూన్ 15:

మూడు నెలల క్రితం హనమకొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని పెద్దపల్లి గ్రామస్థులు మాదికుంట్ల పోలయ్య, లింగాల లక్ష్మయ్య మధ్యన కాలువలో చేపలు పడుతూ ఉండగా 86 బంగారు నాణాలు ఉన్నవిన్న మండవారికి దొరికింది, ఇద్దరూ సమానంగా పంచుకున్నారు.

పోలయ్యను అరెస్టుచేసినట్లు పోలీసులు చెప్పారు. బంగారు నగలు చేయించుకోగా మిగిలిన నాణాలమ్మ, నగలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నాణాల విలువ 4 లేదు ఉంటుంది. పోలయ్య భాగస్తుడు లక్ష్మయ్యకోసం పోలీసులు గాలిస్తున్నారు.

బస్సు సౌకర్యంలేని చినగానపల్లె

అనుదగూడు, జూన్ 15:

కడిరి తాలూకా చినగానపల్లెకు కడిరి నుంచి ఆర్.టి.సి. బస్సులు ఇంతకు ముందు పగలు కూడా వస్తుండేవి. కాని అన్నిబస్సులను నిలిపి వేశారు. రాత్రి వేళ నైట్ హాల్ట్ బస్సులు మాత్రం అనంతపురం డిపో నుండి ఒకటి, కడిరి డిపోనుంచి ఒకటి మొత్తం రెండు బస్సులు మాత్రమే రాత్రివేళ వస్తాయి.

ఉదయం 6 గంటలకు కడిరి డిపోబస్సు 6.30 గం. అనంతపురం డిపో బస్సు వెళ్ళిపోతే మరలా ఆరోజుమొత్తం ఒక బస్సుకూడా లేదు. మరుసటి రోజు ఉదయానికే మరలా బస్సుసౌకర్యం ఆ గ్రామ ప్రజలకు కలుగుతుంది. ఉదయం 6.30 తరువాత మరుసటిరోజు ఉదయం వరకూ ఒక్కబస్సు లేనందువల్ల ప్రయాణికులకు, రైతులకు, దినపత్రికలకు కూడా ఇబ్బంది కలుగు చున్నదని చినగానపల్లె గ్రామ సర్పంచ్ శ్రీ డి. మల్లికార్జున నాయుడు తెలియజేశారు.

ఇంతకు ముందు కడిరి వెళ్ళడానికి ఉదయం వదకొండు గంటలకు ఒకటి, సాయంత్రం 4 గంటలకు ఒకటి మొత్తం నగటి వేళల రెండు బస్సులుండేవి, కాని ఇప్పుడు ఒక్క బస్సుకూడాలేదు. కడిరి నుంచి చినగానపల్లె వరకూ కొద్దిరోజులు మాత్రమే బస్సులు నడిపి తరువాత ఆపివేశారు. తమ గ్రామమైన చినగానపల్లె వరకూ బస్సులు నడపాలని గ్రామప్రజలు కోరుతున్నారు. నగటివేళకనీసం ఒకబస్సు వేయాలని, అది అనంతపురం డిపోనుండి అయినాకానీలేక, కడిరిడిపోబస్సునైనా నాకాని వేయాలని జిల్లా అధికారులకు, ఆర్.టి.సి. డిపో మేనేజర్లకు విన్నవించుకున్నా లాభం లేకపోయిందని, ఇప్పటికైనా తమ ప్రయాణ అవసరాలను గుర్తించి చినగానపల్లె వరకూ బస్సులు నడపాలని గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

చండీ యజ్ఞం పరిసమాప్తి

కడిరి తాలూకా అనుదగూడులో గ్రామ శాంతికై తొమ్మిది రోజులుగా నిర్వహించబడిన శ్రీ చండీ యజ్ఞం ముగిసింది. శ్రీకొండేశ్వరీ దేవాలయంలో జరిగిన ఈయజ్ఞం 8 మంది బ్రాహ్మణులు అనేకమంది పండితులు వేదపారాయణులు పాల్గొన్నారు. యజ్ఞ కార్యక్రమము లన్నియూ స్థానిక పురోహితులు శ్రీ సుబ్బరామశర్మ నేతృత్వంలో జరిగాయి.

అనుదగూడు చరిత్రలోనే ఈ "చండీ యజ్ఞము" జరుపుట ఇది మొదటిసారిఅని ఆలయధర్మకర్త శ్రీ పి.ఎస్ బసవరాజప్ప తెలియజేశారు, ఇందుకు మూలకారకులైన ధర్మవరం డివిజన్ పబ్లిక్ హెల్త్ డిపార్ట్‌మెంట్ ఎస్ ఇ. శ్రీ ఎస్. రామయ్య ఈ యజ్ఞానికి రూ. 216లు విరాళమిచ్చారు. ధనధాన్య రూపేణా అనేకమంది ప్రజలు విరాళాలు ఇచ్చారు. దూర ప్రాంతాలనుండి కూడా భక్తులు ఉదారంగా విరాళాలు పంపించారు.

శ్రీ సుబ్బారావు శర్మ గ్రామశాంతికై జరుపుతున్న ఈ యాగానికి తన సంతానమను విరాళ మిచ్చాడు.

తీతిరెడ్డి పల్లె శ్రీఎస్. రామిరెడ్డి, రెడ్డి వాతివారి శ్రీ పి.ఆదినారాయణరెడ్డి, ఇతర గ్రామ పెద్దలు ఈ కార్యక్రమాలు జయప్రదంగా జరగడానికి ఎంతో శ్రమపడ్డారు.

గ్రామ కరణం శ్రీ వెంకట్రావు, శ్రీమతి పరమ్వతమ్మ పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

జమాబందికి గ్రామోద్యోగుల గైరు హాజరు

ఆలూరు, జూన్ 15:

తాలూకా గ్రామాధికారుల గ్రామ సేవకుల సంఘం ఇటీవల సమావేశమై ఈ నెల 16 నుంచి జరిగే జమా బందిని బహిష్కరించాలని తీర్మానించారు.

సంధ్యాల తాలూకా గ్రామోద్యోగులు ఈ నెల 6 నుంచి 10 వరకు జరిగిన జమాబందికి గైడుహాజరయ్యారు. పాణ్యంఫిర్కా గ్రామోద్యోగులుతాలూకా కచేరీవరాండాలో సమావేశమయారు. వారు జమాబంది విధానము నిర్వహించలేదని తాలూకా సంఘం అధ్యక్షులు శ్రీ వెంకటరెడ్డి కార్యదర్శి శ్రీ టి. నారాయణరావు తెలిపారు.

రెవెన్యూ వ్యవస్థలో ముఖ్యమంత్రి తీసుకువస్తున్న మార్పుల వలన రెవెన్యూ శాఖ చిక్కులలో పడుతోందని పినియరు గ్రామోద్యోగులు తెలిపారు.

హరిజన మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ కాని స్థితి

ఆలూరు, జూన్ 15:

రెండేండ్ల క్రితం కుట్టుమిషన్ శిక్షణ పూర్తి చేసుకున్న 80 మంది హరిజన మహిళలలో 8 మంది బాంకులో రు. 800 డిపాజిట్ చేశారని, కాని ఇంతవరకు మిగిలిన రు. 410 ఋణ సహాయం వారికి అందలేదని శ్రీమాసాల ఈరన్న (ఇంకాం) ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టరుకు విన్నవించినా ప్రయోజనం లేకపోయిందన్నారు. వెంటనే వారికి కుట్టుమిషన్లు ఇప్పించాలని కోరారు.

గ్రామోద్యోగ వ్యవస్థ రద్దు చేసి వంచాయతీలకు అధికారాలిస్తే అరాచకం ప్రబలుతుందని హెచ్చరించారు.

బ్రిటన్‌లో తిరిగి ఉరిశిక్ష అమలు?

లండన్, జూన్ 15:

ఉరిశిక్ష రద్దయిందని సంతోషించిన ఈ శిక్ష వ్యతిరేకులు మళ్లీ పోరాటం ప్రారంభించడానికి సన్నాహాలు సాగిస్తున్నారు. శ్రీమతి థాచర్ ఘన విజయం సాధించడంతో ఆమెతో పాటు ఉత్సాహవంతులయిన యువకులు కూడా చాలామంది ఎన్నికయారు. వారంతా మితవాద వర్గానికి చెందినవారు.

"సండే టైమ్స్" ఒక సర్వే నిర్వహించింది. అందులో ఈ యువతరం తమ వోట్ల బలంతో తిరిగి ఉరిశిక్షను ప్రవేశపెట్టడానికి తోడ్పడవచ్చని తెలుపబడింది. బ్రిటన్‌లో 18 ఏండ్ల క్రితమే ఈ శిక్ష రద్దయింది.

వ్యక్తిగతంగా అయితే శ్రీమతి థాచర్ ఉరిశిక్ష ప్రవేశపెట్టాలని కోరుకున్నారు, కాని ఆమె మంత్రివర్గ సభ్యుడు శ్రీ విక్టోర్ బ్రిటన్ మాత్రం దీనికి వ్యతిరేకులు, ఇదివరకు వలెనే కామన్సుసభ స్వేచ్ఛ వోటులో నిర్ణయం చేస్తుంది. పార్టీ ఆదేశం, క్రమశిక్షణ అంటూ ఏవీ ఇందుకు అడ్డురావు.

ఉపాధ్యాయుల నియామకంలో అవకతవకలు

అనంతపురం, జూన్ 16

జిల్లాలో జరిగిన ఉపాధ్యాయ నియామకాలలో సెలెక్షన్ కమిటి ఇంటర్వ్యూలు జరిపింది. అందులో చాలా అవకతవకలు జరిగినట్లు ఆరోపిస్తూ తగు సాక్ష్యాధారాలతో ఒక లేఖను జిల్లా కలెక్టరుకు శ్రీ ఎ. రామచంద్రయ్య వ్రాశాడు. ముఖ్యంగా హిందీ పండితుల ఎంపికలో అన్యాయం జరిగిందనికి తెలిపారు. కాదుటు లేకుండా ముగ్గురికి ఇంటర్వ్యూయిచ్చడం, వారు అర్హులైనవారని వారి దెండ్లు హైదరాబాదు నుంచి వచ్చినవని చెప్పడం జరిగిందని పేర్కొన్నాడు. (కం)

కాశ్మీర్‌లోమరోమంత్రి

శ్రీనగర్, జూన్ 15:

జమ్మూకాశ్మీర్ ముఖ్యమంత్రి డా. ఫరూక్ అబ్దుల్లా తమ మంత్రి వర్గాన్ని విస్తరించారు. మరో కాబినెట్ మంత్రిని చేర్చుకున్నారు. కొత్త మంత్రి రఫీక్ హుస్సేన్‌ఖాన్‌కు ఇంతవరకు ముఖ్యమంత్రి త్రయంగా నిర్వహించిన పరిశ్రమలు అను పేలు జరుగుచున్నదని, నిరిక్షిన రేటు వాణిజ్యం కర్మాగారాలు అప్పగించారు.

ఆంధ్రప్రదేశ్‌పట్ల కేంద్రం సవతితల్లి ప్రేమ: ఎన్. టి. ఆర్. నిశిత విమర్శ

తాడేపల్లిగూడెం, జూన్ 15: 35 సంవత్సరాల కాంగ్రెసు పాలనలో ఏమి సాధించారో ప్రజలకు తెలుసునని, కాని గతకొద్ది మాసాలలో ప్రజల సంపూర్ణ సహకారం అండదండలతో ఏర్పాటు అయిన 'తెలుగుదేశం' ప్రభుత్వం బీద ప్రజానీకానికి కిలోరు. 2కి బియ్యం సరఫరా విషయంలో విజయం సాధించిందని, కట్టుకోవడానికి గుడ్డ, తినడానికి తిండి ప్రధానమని ఒక గృహనిర్మాణ పథకం కూడా బీద ప్రజానీకానికి ఏర్పాటు చేయడమైనదని పేదల అవసరాలను విస్మరించి సత్వర చర్యలు గైకొంటున్నామని ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు నేడు వోటర్లను ఉద్దేశించి మాట్లాడుతూ అన్నారు. ఈ ఉపఎన్నిక ఎన్నికల సంగ్రామములో "తెలుగుదేశం" అభ్యర్థిని శ్రీమతి ఈలి వరలక్ష్మికి వోటు వేసి గెలిపించాలని వోటర్లను కోరారు.

కేంద్ర ప్రభుత్వం సవతితల్లి ప్రేమను చూపిస్తుందని, మనం సాధించినవన్నీ నష్టపోతున్నాయని, అవసరమైతే 'యువశక్తి' తమశక్తి వంచనలేకుండా కృషిచేసి మనసమస్యలను మనమే పరిష్కరించుకోవలసిన సమయం అన్న వెచ్చాయని "యువశక్తి" ని పెంచుతున్నానని, "తెలుగు యువత" నుండుండి తెలుగుదేశం ప్రభుత్వాన్ని నడిపించాలని, శ్రీరామారావునేడు తాడేపల్లిగూడెంలోనిర్వహించిన సందర్భములో ఎన్నికల ప్రచార సభలో మాట్లాడుతూ అన్నారు.

శ్రీ ఎన్. టి. రామారావు తొలుత శివానయానికి వెళ్ళి దేవుని దర్శించి అక్కడ నుండి ప్రచారంలోపాల్గొన్నారు. ఉదయం 6.45 విద్యుత్సాలకు అయిన ప్రచార కార్యక్రమములో పాల్గొన్నారు. అభ్యర్థిని శ్రీమతి ఈలి వరలక్ష్మి శ్రీ ఎన్. టి. రామారావు ప్రత్యేకంగా అలంకరించినలారీపై కూర్చుని వోటర్లదగ్గరకు వెళ్లారు.

తాడేపల్లిగూడెం పట్టణములోని "తెలుగుదేశం" పరిషత్ కర్త రామారావుపేటలో తిలకం దిద్ది హారతి ఇచ్చారు. తరువాత పెంటపాడు పైకి వెళ్ళారు. పెంటపాడు కూడలి ప్రవేశమునందు, పప్పులపెంటపాడు, మామిడిపల్లి, పెంటపాడు, ప్రజా రామారావు వోటర్లను ఉద్దేశించి ప్రసంగించారు.

పేరంపెన్నాది అన్నారావుగారు స్వాగతం అన్న అట్టలతో పడుమరలిచ్చారు గ్రామ ప్రజలు ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావుకి ఎదురేగి ఘనస్వాగతం ఇచ్చారు. పేరాలలో పని చేసుకుంటున్న కూలీలు పనులుపదలి "అన్న" దర్శనం చేసుకోవడంలో నిమగ్నులైనారు. అక్కలాది మంది ఆడపడుచులు, కార్మికులు ఆనాడు ఎంతో ఉత్సాహంతో వోట్లు ఇచ్చి నేరవేసే భాగ్యం కలుగజేసినందుకు వోటర్లకు శ్రీ రామారావు కృతజ్ఞతలు తెలియజేశారు.

తాడేపల్లిగూడెం పబ్లిక్ మీటింగ్ జరుగుతున్న సమయంలో వర్షం పడుతున్న శ్రీ ఎన్. టి. రామారావు కూడ లెక్కచేయకుండి ప్రసంగాలు, కార్యకర్తలు, అనుసరించారు.

తెలుగుదేశం పార్టీ వోటులు చూస్తున్న కాంగ్రెస్(ఐ) నాయకులు మాత్రం కలవరపడుతున్నారు. గతంలో ఈ స్థానంలో పోటీచేసి గెలుపొందిన కీ.శే. శ్రీ ఈలి అంజయ్యకు సుమారు 43 వేల వోట్లు వెయ్యాలి వచ్చినవి. ఈసారి ఉపఎన్నికలలోపోటీ ప్రతి గ్రామం ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు పర్యటిస్తున్నారు కాబట్టి గతం కంటె కొన్నివేలు అధికంగా "తెలుగుదేశం" కెలుపు కాయం అని తెలుగుదేశం కార్యకర్తలు, కార్యకర్తలు అంటున్నారు. (కం)



నల్లగొండ జిల్లా ఖరీఫ్ సమావేశాన్ని కలెక్టర్ శ్రీ ఎ. పి. పి. యన్. శర్మ ప్రారంభించిన దృశ్యం. వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రజ్ఞులనుకూడా చిత్రంలో చూడవచ్చు.

ఓపెన్ యూనివర్సిటీ స్కీము, మైసూర్
డైరెక్టుగా M. A. / B. A. ర

ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు : 1938 - 1972

గంటల పంచాంగం

శ్రీ రుధిరోద్గారి నామ సం. జ్యేష్ఠ శు. షష్ఠి గురు వారం

1983 సం. జూన్ 16 గురువారం. శు. షష్ఠి : సా. 4.24, పుష్యమి సా. 4.46, వర్జ్యం: ఉ. 5.39 మొదలు 7.08 వరకు. రా. 12 18 మొదలు 1.48 వరకు.

1983వ సం. జూన్ 17 శుక్రవారం శు. సప్తమి : ప 2.12, పూర్వ. ప. 3.22, వర్జ్యం : రా. 10.17 మొదలు 11.49 వరకు.

ఒరులేయవి యొనరించిన నరపర యప్రియము తనమనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథములెల్లన్.
[మహాభారతము]

శ్రీ రుధిరోద్గారి నామ సం. జ్యేష్ఠ శు. షష్ఠి గురువారం

తమిళనాడు పత్రికల చట్టం

తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ రామచంద్రన్ ఒక పత్రికా విలేఖరుల సమావేశంలో ఒక సూచన చేశారు. పత్రికలవారుగనుక దూషణ పూరితమయిన రచనలని ఎలాగ ఆపాలో చెప్పగలిగితే తాము వివాదాస్పదమయిన పత్రికలచట్టాన్ని ఉపసంహరించుకొనగలమని అన్నారు. నూటికి ఒకటి రెండు పత్రికలు మాత్రమే దూషణతో నిండిన రచనలు చేస్తూ ఉంటాయని ఆయన అంగీకరించారు. అయితే, ఇటువంటి పత్రికలలో పడే రచలు చాలా హానికరమయినవి కాబట్టి ఈ విషయంలో ఏదయినా దర్యలుతీసుకొనక తప్పదని ఆయన చెప్పిన మాటలు సూచిస్తున్నాయి. తమిళనాడు ప్రభుత్వంవారు నాలుగయిదు సందర్భాలలో ప్రెస్ కమిషన్‌కి ఫిర్యాదుచేశారుట. కాని వారికి సమాధానం ఏమీ రాలేదుట. శ్రీ రామచంద్రన్ కొంతకాలం కిందట కొందరు పత్రికా రచయితల బలహీ సంఘాన్ని ఏర్పాటుచేసి వారిని తమకు సూచనలు పంపమన్నారు. సలహా సంఘంలో ఒకరుతప్ప మిగిలినవారంతా తమిళనాడు ప్రభుత్వంవారి చట్టంపట్ల తమ వ్యతిరేకతని తెలిపారుట. శ్రీ రామచంద్రన్ వారి వ్యతిరేకత సరికాదని, వ్యతిరేకతను వ్యతిరేకించిన వ్యక్తిని తమిళనాడు శాసనమండలి సభ్యునిగా నియమించారుట. ఇదంతా జరిగిన తరువాత పత్రికా రచయితలు, ఇంకా ఏమి సూచనలు ఇవ్వగలరో అర్థంకాదు. ఇటీవల కొంతకాలంగా తమిళనాడులో పోలీసు జులుమ్ ఎక్కువగా ఉందన్న ఆరోపణలు వినపడుతున్నాయి. జస్టిస్ తార్కుండే అంతటివారిని తమిళనాడు పోలీసులు కొట్టారని వార్తలు తెలిపాయి. ఇంతకీ ఆయన చేసిన "నేరం" ఏమిటంటే పోలీసులూ, నక్సలయిట్‌లూ ఘర్షణలు పడ్డారన్న వార్తలని గురించి విచారణ జరపటమే. శ్రీ రామచంద్రన్ తయారు చేయించిన చట్టం సహాయంతో తమిళనాడు ప్రభుత్వంవారు పోలీసులని విమర్శించే రచనలు ప్రచురిందబడకుండా ఆపటానికి వీలు వుంటుంది. బీహారులో డాక్టర్ జగన్నాథ్ నెలకొల్పిన ప్రెస్ బిల్లు మీద చాలా వాగ్వివాదాలు జరిగాయి. శ్రీ రామచంద్రన్ తయారు చేయించినదానిమీద చాలా తక్కువవ్యాఖ్యలే వెలువడుతున్నాయి. అశ్లీలమైన రచనలు తమిళనాడు పత్రికలలోనేకాదు మిగతారాష్ట్రాల పత్రికలలో కూడా పడుతూనేఉంటాయి. ఇది శోచనీయమయిన యదార్థం అని అంగీకరించితిరాలి. కాని అసభ్యంగా దూషిస్తూ ఎవరయినా ఏదయినా రాస్తే వారిమీద చట్టం కింద చర్యలు తీసుకునేందుకు వీళ్లు ఉంటాయి. శ్రీ మొరార్జి దేశాయి అమెరికా గూఢచారి సంస్థ అని ఒక అమెరికా పాత్రికేయుడు ఇటీవలే రాశాడు; భారతదేశంలోనే కొన్ని పత్రికలలో వివిధ ప్రముఖులని గురించి బాధ్యతా రహితంగా తోచే రచనలు పడుతూనే ఉంటాయి; రాజకీయవాదులే ఒకరిమీద ఒకరు నిందలు వేసుకుంటూ ఉంటారు. ఏ పత్రిక స్థాయిలో ఆ పత్రిక తన చుట్టూ ఉన్న ప్రపంచానికి ప్రతిబింబం అనుకోవాలి. కొన్ని సంవత్సరాల కింద ద్రా. ము. క. నాయకుడు శ్రీ కరుణానిధి ఒక సూచన చేశారు. ఎవరయినా మరొకరిమీద ఆరోపణలుచేస్తే, ఆ ఆరోపణలు నిజమయినవికావని తెలిస్తే, ఆరోపణలు చేసినవారు శిక్షకి గురికావాలన్నారు. ఇది ఒక వింత పద్ధతిగా కనిపించవచ్చు కాని దీనిని పరిశీలించి చూడవచ్చుననిపిస్తుంది. ఇక పత్రికల విషయం తీసుకుంటే సంయమనం అనతగినది తగ్గుతోందనే అనుమానం ఎందరికో కలుగుతూనే ఉంటుంది. ఇది కాలానుగుణంగా వస్తున్న పరిణామాలలో ఒకటి అని సరిచెప్పుకోవాలని కొందరి అభిప్రాయం. ఏది ఏమయినప్పటికీ ఈ సందర్భంలో 1975 జూన్‌లో జరిగినదంతా గుర్తు చేసుకోవచ్చు. తమ ఎన్నికల కేసు పోయినందుకు శ్రీమతి గాంధీ హటాత్తుగా అత్యవసరపరిస్థితి విధించారు. ఆమె అంతపనినీ చాలా సునాయాసంగా చెయ్యగలిగారు. అత్యవసరపరిస్థితి లేదా ఎమర్జెన్సీ కాలంలో పత్రికలకి స్వాతంత్ర్యం లేకుండా పోయింది. చివరికి ఎమర్జెన్సీని శ్రీమతి గాంధీయే సడలించారు. తాత్కాలికంగా ఓడిపోయినప్పటికి శ్రీమతి గాంధీయే మళ్లీ ప్రధానమంత్రి అయ్యారు. తమిళనాడులో శ్రీ రామచంద్రన్‌కి తిరుగులేదంటే కూడా అతిశయోక్తి కాదు.

మనదేశంలో ఆశాజనకంగా వున్న ఉక్కు పరిశ్రమ

మనదేశం పారిశ్రామికంగా ప్రపంచంలో పదవస్థానం ఆక్రమించటంలో ఉక్కు పరిశ్రమ పాత్ర గణనీయమైనది. పెరుగుతున్న గిరాకీకి అనుగుణంగా ఉక్కు ఉత్పత్తిని వృద్ధి పరచేకార్యక్రమాన్ని రూపొందించి సకాలంలో అమలు చేస్తోంది మన ప్రభుత్వం. మన దేశంలో 1984—85 లో 12.9 మిలియను టన్నులు, 1989—90లో 18.4 మిలియను టన్నుల ఉక్కు సేలబుల్ స్టీలు ఆవశ్యకమవుతుందని అంచనా.

ప్రస్తుతం ఇండియాలో సమగ్ర ఉక్కు కర్మాగారాలు లేవు. ఉన్నాయి వాటిలో టాటా మైన్ అండ్ స్టీలు కంపెనీ ప్రైవేటు రంగంలో మిగిలిన అంతా అంటే — భిలాయ్, దుర్గాపూరు, ఇండియన్ మైన్ అండ్ స్టీలు కంపెనీ, బోకారో, రూర్కెలా కర్మాగారాలు — ప్రభుత్వ రంగంలో పని చేస్తూ వున్నాయి. వీటి నెలకొల్పిన ఉత్పాదక శక్తి 11.4 మిలియను టన్నులు. ఇవి కాక 4.1 మిలియను టన్నుల ఉత్పాదక శక్తిగల 165 చిన్న ఉక్కు కర్మాగారాలకు లైసెన్సు ఇచ్చారు. వీటిలో 144 కర్మాగారాలు పని చేస్తున్నాయి. ఈ మినీ స్టీలు ప్లాంట్లలో 1981—82లో 2.03 మిలియను టన్నులు, 1982—83లో దాదాపు 2.11 మిలియను టన్నుల ఉక్కు ఉత్పత్తి అయింది. ఉక్కు కర్మాగారాల పనితనాన్ని పెంచి ఉత్పత్తిని పెంచేందుకు అనేక చర్యలను తీసుకుంటున్నారు. ఆరవ పంచవర్ష ప్రణాళికలో భిలాయ్, బోకారో ఉక్కు కర్మాగారాల ఉత్పాదక శక్తిని ఒక్కొక్కదానికి 4 మిలియను టన్నులచొప్పున టిస్కో శక్తిని 2.10 మిలియను టన్నులకు పెంచటానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. అప్పుడు సమగ్ర ఉక్కు కర్మాగారాల మొత్తం ఉత్పాదక శక్తి 14.5 మిలియను టన్నులకు పెరుగుతుంది.

పని చేస్తున్న ఉక్కు కర్మాగారాలు ఆధునికీకరణం చేయటం, రిపేర్సు, డెంబాటిల్నెంటు, సాంకేతిక అభివృద్ధి చర్యలను అమలు పరచటం, ఉక్కు ఉత్పత్తికి కావలసిన మూల పదార్థాలు అంటే బొగ్గు (కోకింగ్ కోల్) రవాణా సౌకర్యాలు విస్తృత పరచటం ప్రత్యేక విద్యుచ్ఛక్తి కర్మాగారాలను నెలకొల్పి నిర్విరామంగా విద్యుత్తును సరఫరా చేయటం వంటి అనేక దీర్ఘకాలిక కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు పరుస్తోంది.

ఉక్కు ఉత్పత్తికి ముఖ్యంగా అవసరమైనవి— బొగ్గు, ఇనుపఖనిజం, విద్యుచ్ఛక్తి, రవాణా సౌకర్యాలు. ఒక టన్ను ఉక్కు దిమ్మను చేయటానికి 1.50 టన్నుల బొగ్గు, 1.96టన్నుల ఇనుప ఖనిజం కావాలి. ఈ రెండు ముడి పదార్థాలు పుష్కలంగా మన దేశంలో లభిస్తాయి అంతే కాదు, మేంగనీసు క్రోము ఖనిజాలు కూడా తగినంత ఉన్నందు వలన ఉక్కు తయారీ ఇంకా సుకరమవుతుంది.

దేశ ఆర్థికాభివృద్ధిలో కీలకస్థానం ఆక్రమించే ఉక్కు పరిశ్రమ 1960వ దశాబ్దంలో 1.3 మిలియను టన్నుల ఉక్కు దిమ్మలను మాత్రమే ఉత్పత్తి చేసే శక్తి కలిగి ఉండేది. 1947లో సమగ్ర ఉక్కు కర్మాగారాలు రెండే ఉండేవి. వాటి ఉత్పాదక శక్తి 1.3 మిలియను టన్నులు.

ప్రస్తుతం మన ఫాక్టరీలలో తయారయే ఉక్కును రైలు పట్టాలుగా, స్లీపర్లుగా, చక్రాలుగా, ఇరుసులుగా, స్టీట్లుగా, హాట్ అండ్ కోల్డ్ షీట్లుగా బద్దీలుగా వినియోగిస్తున్నారు. దేశములో తయారయే ఉక్కులో 40 శాతం ఉక్కు గృహ నిర్మాణాలకు, 50 శాతం ఇంజనీరింగు పరిశ్రమలో, 10 శాతం డిఫెన్సు, ఇతర రంగాలలో వినియోగపడుతోంది.

అంతే కాదు ఉక్కు పరిశ్రమలో ఉద్యోగావకాశాలు హెచ్చు. ఒక టన్ను ఉక్కు వినియోగమయితే తత్సంబంధమైన రంగాలలో నాలుగు నుండి పది మంది వరకూ ఉపాధి లభిస్తుందిట. సమగ్ర ఉక్కు పరిశ్రమలో ప్రస్తుతం 2,91,000మందిపనిచేస్తున్నారు

ఈ విధంగా సత్వరచర్యలు— దీర్ఘకాలిక, తాత్కాలిక ప్రాతిపదికలపై— తీసుకోటం వలన మనదేశంలో ఉక్కు పరిస్థితి చాలా ఆశాజనకంగా వున్నదని చెప్పక తప్పదు.

— ఆర్. ఆర్. రావు.

రాష్ట్రంలోని ఆశ్రమ పాఠశాలల తీరుతెన్నులు

(గత సంచిక తరువాయి)

గిరిజన బాలుర ఆశ్రమ పాటశాల, కిన్నెరసాని:— శ్రీ జలగం వెంగళరావు గారు ముఖ్యమంత్రిగా ఉండగా 1975 ఖమ్మం జిల్లాలోని కిన్నెరసాని వద్ద కేవలం గిరిజన బాలుర కోసం ఒక ఆశ్రమ పాటశాల స్థాపించబడింది. ఇక్కడ ప్రవేశం రాష్ట్రంలోని అన్ని జిల్లాలలోని గిరిజన బాలురకు ఉంటుంది. ప్రవేశ పరీక్షలోని ప్రతిభ ప్రాతిపదిక పై ఈ పాటశాలలోని ఒక్కొక్క క్లాసులో గల 30 సీట్లలో 80 శాతం గిరిజనులకు, 10 శాతం షెడ్యూలు తెగలకు, 5 శాతం సీట్లను వెనుకబడిన తరగతుల వారికి, మిగిలిన 5 శాతం సీట్లను ఇతరులకు కేటాయిస్తారు. ఈ పాటశాలలో చదివే విద్యార్థులకయ్యే మొత్తం ఖర్చులను గుడ్డలు, పుస్తకములు, పెన్సిలులతో సహా ప్రభుత్వమే భరిస్తుంది. ఈ ఒక్క పాటశాల పైనే ప్రభుత్వానికి వార్షికంగా 7 లక్షల రూపాయల ఖర్చుంటుందని అంచనా. కేవలం గిరిజనులకు దేశించిన ఈ పాటశాలలో మారుమూల ప్రాంతాల నుంచి, కొండ ప్రాంతాల నించి వచ్చిన చక్కని ప్రతిభావంతులైన గిరిజన బాలురలో ఈ పాటశాల నిర్వాహకులు తీసుకువస్తున్న చక్కటి క్రమశిక్షణ చూస్తే ఎంతటి వారికైనా కన్నుల వండుగగా అనిపించడం సహజం. గత సంవత్సరం నుండి ఈ పాటశాలలో 10 వ తరగతి కూడా ప్రారంభింపబడింది. దీనిలో నూటికి నూరు శాతం ఉత్తీర్ణులవ్వడమే కాక, సగం పైగా మంది ప్రథమ శ్రేణిలో కృతార్థులవటం చూస్తే ప్రభుత్వం చేసే ఖర్చు అక్షరాల సద్వినియోగమవుతున్నదని ఎవ్వరైనా ఒప్పుకొనక తప్పదు.

ఈ పాటశాలల్లో చదివే విద్యార్థులందరూ నివసించడానికి తగిన వసతి సౌకర్యాలు ఈ పాటశాలల్లో ఉంటాయి. భోజన సౌకర్యాలను సామాన్య రేట్లలో కల్పిస్తారు. విద్యార్థులకు దూరిమటరేలు నిర్మించబడి ఉంటాయి. పాటశాలల్లో ఉన్నంత సేపు వీరు యూనిఫారం గుడ్డలను కూడా ధరించవలసి ఉంటుంది. వీరిని పర్యవేక్షించటానికి గాను రాత్రి పూట కూడా హౌస్ మాస్టర్లను కేటాయిస్తారు. ప్రతి రోజు ఉదయం 5.30 గంటలకు ప్రార్థనతో ప్రారంభమైన కార్యక్రమాలు రాత్రి 9.30 గంటలకు స్టడీ అవర్‌తో పూర్తవుతాయి. ఈ మధ్య కాలంలో తరగతిలో మామూలుగా జరిగే విద్యా బోధనతో పాటుగా విద్యార్థి మానసిక, శారీరక వికాసానికి తోడ్పడే అనేక కార్యక్రమాలు రూపొందించబడిఉంటాయి. డ్రాయింగ్, పెయింటింగు వంటి పాట్య ప్రణాళికేతర విషయాలలో నైపుణ్య వంతులయిన వారి కోసం కొన్ని పీరియడ్లు అతి చిరుకైన విద్యార్థుల సామర్థ్యానికి సానపట్టే క్లబ్ కార్యక్రమాలు, తరగతిలో వెనుకబడిన విద్యార్థులకు (స్లో లెర్నర్స్) మరి కొన్ని పీరియడ్లు ప్రత్యేకంగా కేటాయింపబడి ఉంటాయి. పని అనుభవాన్ని నేర్పడం ఈ పాటశాల ప్రత్యేకత. విద్యార్థులందరూ ఒకే చోట నివసించుట వలన పరస్పర అవగాహన, సామరస్యం ఏర్పడుతాయి. అన్నిటిని మించి ఈ పాటశాలలలో తెలుగు బోధన భాషగా ఉండటం ఒక విశిష్టత. ఇన్ని కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహిస్తూ ఇక్కడి విద్యార్థులను జాతికి రత్నాలుగా తీర్చి దిద్దితున్న ఘనత ఈ పాటశాలలో పని చేస్తూ ఉన్న ఉపాధ్యాయ లోకానికి దక్కుతుంది. వీరందరు అత్యధిక నిష్ఠాగరిష్ఠులు కలిగిన సుశిక్షితులైన వారు.

ఆరోగ్యము:— ఇక్కడ శిక్షణ పొందుతున్న విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు తీసుకొనవలసిన అనేక జాగ్రత్తలను ఈ నిర్వాహకులు తీసుకుంటారు. ప్రతి పాటశాలలోను చిన్న చిన్న ఆరోగ్య సమస్యలను తీర్చడానికి ఒక నర్సు ఉంటుంది. ఆ పాటశాలకు దగ్గరలో ఉన్న ప్రభుత్వ మెడికల్ ఆఫీసరు వారానికి రెండు లేదా మూడు సార్లు విద్యార్థులందరిని పరీక్షించి వెళ్లటానికి ఏర్పాట్లు చేయబడతాయి. ఇంతే కాక సంవత్సరానికి గాని రెండు సంవత్సరాలకు గాని ప్రభుత్వంచే విధుల్లోనుండబడిన స్త్రీ వైద్యాధికార్ల బృందాలు ఈ పాటశాలల్నిటిని పరీక్షించి వెళతారు.

ఆశ్రమ జూనియర్ కళాశాల, నాగార్జున సాగరము:— ఆశ్రమ పాటశాలలోని చక్కటి ఫలితాల దృష్ట్యా ప్రభుత్వం నాగార్జున సాగర్‌లో 1975—76 లో ఒక ఆశ్రమ జూనియర్ కళాశాలను నెలకొల్పింది. రాష్ట్రంలోని మూడు ప్రాంతాల విద్యార్థులను మెరిట్ ప్రాతిపదికపై ఈ కళాశాలలో చేర్చుకుంటారు.

ఎంత ప్రభుత్వ ధనాన్ని వినియోగపరుస్తున్న ఈ పాటశాలలో ఉత్తమ ఫలితాలు సాధించటం ఎంతో విశేషం. దాదాపు జిల్లా స్థాయిలోను, రాష్ట్ర స్థాయిలోను జరిగే అనేక పోటీలలో ఈ పాటశాలల విద్యార్థులు ప్రథమ ద్వితీయ స్థానాలలో ఉంటారు. అంతే గాక ప్రతి సంవత్సరం జరిగే 10వ తరగతి పబ్లిక్ పరీక్షలలో కూడా మొదటి 10 స్థానాలను ఈ విద్యార్థులే కైవసం చేసుకోవడం గమనార్హం. ఇంత అభివృద్ధిని సాధిస్తున్న దృష్ట్యా గత ప్రభుత్వం ఈ పాటశాలల సంఖ్యను 10 వరకు పెంచింది. అంతే గాక ప్రతి జిల్లాకు ఒక పాటశాలను నెలకొల్పాలనే నిర్ణయం చేయడం కూడా జరిగింది. ఇటీవల వచ్చిన మన నూతన ప్రభుత్వం ఇంకొక అడుగు ముందుకేసి ప్రతి జిల్లాలోను ఒక బాలుర బాలికల ఆశ్రమ పాటశాలను స్థాపించటానికి నిర్ణయించడం ఎంతైనా హర్షించదగిన విషయం. ఈ పాటశాలల స్థాపన ఎప్పుడో గాక, ఈ విద్యా సంవత్సరం నించే ప్రారంభించబోవడం మన ప్రభుత్వ సత్వర చర్యకు, ప్రభుత్వ విద్యా విధానాలకు చక్కటి తార్కాణం. ఈ విధంగా పెంచుకుంటూ పోతే ఏదో ఒక రోజున రాష్ట్రం అంతటా ఆశ్రమ పాటశాల లేర్పడటమే గాక ప్రుగిలిన పాటశాలలన్ని ఆశ్రమ పాటశాల స్థాయికి ఎదుగుతాయని మనం ఆశించవచ్చు. ఈ విద్యాసంవత్సరంలో ప్రతి జిల్లాలో ప్రారంభమవుతూవున్న రెండు ఆశ్రమ పాటశాలల్లో ప్రవేశానికి ప్రవేశ పరీక్షలు ఈ నెల 30 వ తేదీన అన్ని జిల్లా ముఖ్య పట్టణాలలో నిర్వహించబోతున్నట్లు సోషల్ వెల్ఫేర్ ఒక ప్రకటనలో తెలియజేసింది. మన ప్రభుత్వం కల్పిస్తున్న ఇట్టి మహదవకాశాన్ని రాష్ట్రంలోని మారుమూల గ్రామాలలో చదువుతూ ఉన్న విద్యార్థులందరూ వినియోగించుకోవలసిన అవసరం ఎంతైనా ఉన్నది.

[అయిపోయింది]

— ఎం. సూర్యనారాయణ

అన్యాయము

అర్యా, అనంతపురం జిల్లా విద్యాశాఖాధికారి ప్రకటననుసరించి 15-5-83 తేదీ జరిగిన వ్రాత పరీక్షకు గాను 10 వ తేదీ లోగా పరీక్ష రుసుము కట్టి అప్లికేషను ఇచ్చుటకై అనంతపురం డి. ఇ. ఓ ఆఫీసుకు వెళ్ళిన చాలా మంది తెలుగు విద్వాన్ అభ్యర్థులకు రిజర్వేషను ఉద్యోగాలు మినహా ఇతరులకు తెలుగు పండితుల ఉద్యోగాలు లేవని, కనుక ఇతరుల అప్లికేషన్లు ఇచ్చినను స్వీకరింపబడవని డి. ఇ. ఓ. ఆఫీసులో తెలిపినారు.

11, 12 తేదీల వరకు వచ్చిన అభ్యర్థులు నిరాశా నిస్పృహలతో రూడిసి ఆశా భంగములో, దిక్కుతోచని స్థితిలో వెనుకకు వెళ్ళిపోయినారు. కాని 12 వ తేదీ అనంతపురం శాసన సభ్యులు శ్రీ డి. నారాయణ స్వామి గారి నాయకత్వంలో కొందరు విద్వాన్ అభ్యర్థులు హైదరాబాద్ వెళ్ళి ముఖ్య మంత్రి గారిని విద్యా శాఖ డైరక్టరు, జాయింటు డైరెక్టరుగార్లను కలిసికొన్న ఫలితంగా అందరిని వ్రాత పరీక్షకు కూర్చొనుటకు అనుమతించవలసినదిగా కలెక్టరు గారికి, డి. ఇ.ఓ. గారికి ఫోనులో చెప్పినారట.

అప్పటి కప్పుడు అక్కడే కాచుకొని వున్న అభ్యర్థులకు సుమారు 80 మందికి పరీక్షకు అనుమతించడం జరిగింది. కాని మిగిలిన వారికి, ఈ పరీక్షకు అనుమతించిన విషయమే తెలియక వారు పరీక్షకు హాజరు కాలేకపోయినారు. ఎంప్లాయిమెంటులో రిజిష్టరు చేసుకొన్న 210 మంది విద్వాన్ అభ్యర్థుల పైకి 80 మందికి మాత్రం పరీక్ష వ్రాయ అవకాశం లభించింది.

1970 వ సంవత్సరము నుండి 75 వరకు రిజిష్టరు చేసుకొన్న అభ్యర్థులలో చాలా మందికి తప్పకుండా సమాచారము వలన పరీక్ష వ్రాయ అవకాశము కలుగలేదు. ఈ నిర్భాగ్యుల గతి ఏమి ? ఎవరికి చెప్పుకోవాలి ? ఎన్నో సంవత్సరముల నుండి నీటి చుక్కకై ఎదురు చూస్తున్న చాతక పక్షుల వలె, ఉద్యోగావకాశముకొరకు ఎదురు చూస్తున్న తెలుగు విద్వాన్ అభ్యర్థులకు ముఖ్యముగా అనంతపురం జిల్లా లోని సీనియారిటీ గల అభ్యర్థులకు మరొక అన్యాయపు అశనిపాతం తగిలింది.

కనుక వీరి దురవస్థను గుర్తించి వ్రాత పరీక్ష వ్రాయని అభ్యర్థులకు కూడా సమాన ఉద్యోగావకాశములు కల్పించవలయునని ముఖ్య మంత్రి గారిని, డి. పి. ఐ. విద్యాశాఖాధికారిని, విద్యా మంత్రి గారిని సవినయముగా కోరుతున్నాము.

—నాగిరెడ్డి, పులకుంటపల్లి; రామశేషయ్య, ఉరవకొండ; ప్రకాష్, ముత్యాల చెరువు; రామమోహనరావు, ఇనగలూరు; చంద్రాయుడు, నల్లమాడ; సాయినాథ రాజు, బత్తలపల్లి; విజయదేవరావు కదిరి.

బాపట్ల లో అగ్ని ప్రమాదం

అర్యా, గుంటూరుజిల్లా బాపట్లలో 30-5-1983 న ఉదయం గం॥11నుండి మధ్యాహ్నం 3 గం॥ వరకు జరిగిన ఘోర అగ్ని ప్రమాదములో కనీసం 3 చేల ఇళ్ళు బిస్మీపటలము అయినవి. కావున ప్రభుత్వము వారు స్వచ్ఛంద సేవా సంస్థలు ఈ క్రింది విధముగా ఆదుకోవలసినదిగా కోరుచున్నాను.

ప్రభుత్వము వారు 1) నిత్యావసర వస్తువులు బియ్యము, పంచదార పామోలిన్ ఆయిల్, కిరోసిన్ ఆయిల్, పప్పులు భారీ ఎత్తున ఈ వార్డుల లోని వారికి సరఫరా చేయవలెను.

2) ప్రభుత్వ ఉద్యోగులందరికీ కనీసము మూడు నెలల జీతము అడ్వాన్సుగా ఇవ్వవలెను.

3) పూరిళ్ళు నిర్మించుకొనేందుకు ఇతర గ్రామాల నుండి జిల్లాల నుండి తాటి యాకులు, బొంగులు మొ॥నవి విరివిగా అందజేయాలి.

4) పక్కగ్రామము ఇతర గ్రామముల నుండి సరఫరా చేయవలెను.

5) ప్రతి ఇంటికి కనీసం రూ. 500/- చొ॥న ఇంటి యజమానికి 250 చొ॥న అద్దెకున్న వారికి, ఇళ్ళు కాలిపోయిన వారికి గాకుండా ఇతర విధములుగా నష్టపడిన వారికి గూడా ఇవ్వవలెను.

ఆంధ్ర రాష్ట్రము లోని స్వచ్ఛంద సేవా సంస్థలే గాకుండా ఇతరజాతీయ బ్యాంకుల వారు కూడా ఆర్థికముగా ఆదుకొనాలి.

కొమరవోలు అచ్యుత రామయ్య, విజయలక్ష్మి పురం, 1 వ లైను, బాపట్ల.

అదాయ నిర్ణయము

అర్యా, గౌరవనీయులయిన టి. అంజయ్య గారు మన రాష్ట్రమునకు ముఖ్య మంత్రిగాఉన్నప్పుడు షెడ్యూల్డ్ కులాల వారు స్కూలు ఫీజులు కట్టుట లోను, స్కూలర్ షిప్ లు మంజూరు చేయుట లోను వారి సంవత్సరపు అదాయమును 6,000 రూ॥లుగా ఉన్నప్పుడు తిరిగి ఉద్యోగస్థులకు కడుపు భత్యము పెంచుట వలన ఈ రాయితీలను మంజూరు చేయుటలో పెరిగిన అదాయమును గమనించి అదాయమును 12,000 రూ॥లకు పెంచి దానికి జి.వో విడుదల చేసి ఈ కులాల వారికి ఎంతో మేలును కలుగ చేశారు.

ఈ మధ్య తెలుగు దేశం ప్రభుత్వము వారు మంజూరు చేసిన రెండు విడతల కరువు భత్యము వలన చాలా మంది అదాయము నెలకు1000రూ॥లకు పెరుగుట వలన ఇంత వరకుస్కూల్ ఫీజులు కట్టకుండా స్కాలర్ షిప్ లు పొందుతున్న అనేక మంది ఈ రాయితీలు కోల్పోవు ప్రమాదము కనిపించుచున్నది. అందు చేత దళిత జాతుల ఉద్యోగులకు ఈ సదుపాయములు పోకుండా వుండాలంటే ఇప్పుడు ఉన్న 12,000 రూ॥లు పరిధిని 18,000 రూ॥ పెంచిన ఇప్పుడు వున్న మంచి పరిస్థితి సజావుగా కొనసాగ గలదు.

కాబట్టి ఈ నూతన ప్రభుత్వము వారు ఈ పరిస్థితిని గమనించి ఇప్పుడు వున్న 12,000 రూ॥ల అదాయమును 18,000 రూ॥ లకు పెంచి ఈ దళిత జాతుల వారికి న్యాయము చేకూర్చ గలరని ఆశిస్తూ, విద్యా సంవత్సరము ప్రారంభము కాక మునుపే దీనికి సంబంధించిన జి. వో. ను విడుదల చేయవలసినదిగా మనవి చేయుచున్నాను.

జె. జయ కొంతారావు, ప్రధాన కార్యదర్శి, చింతలపూడి తాలూకా హరిజన క్రియాస్రవ ఉద్యోగ సంక్షేమ సంఘం.



యుద్ధకాండ

యామిజాల పద్మనాభస్వామి

47 వ సర్గ

— అంపశయ్యపై :—

తతస్తీతా దరర్యోశ్చ
శయానే శరతల్పయోః
లక్ష్మణం చాపి రామం చ
వినంజ్జే శరపీడితే 18

తరువాత రామలక్ష్మణులు అంపశయ్యలపై నిశ్చేష్టులై పడిఉన్నారు. బాణాఘాతానికి గురిఅయి శరపాశబద్ధులై ఉన్న, ఆ అన్ననూ, తమ్ముణ్ణీ చూసింది.

విధ్వస్త కవచే వీరే
విప్రవిద్ధ శరాసనే
పాయుత్రైశ్చిన్న సర్వాంగే
శర స్తంబమయా షిదే 19

కవచాలు చిరిగి, విల్లులు విరిగి, అవయవాలునొచ్చి, అమ్ములు అల్లుకొని నేలమీద పడిఉన్నారా వీరులు.

తే దృష్ట్వా భ్రాతరే తత్ర
వీరే సాపురుషర్షభే
శయానే పుండరీకాక్షే
కుమారా వివ పావకీ 20

పురుషోత్తములు, తెలితామర కన్నులవారు, వీర శిరోమణులు. అన్ని గుణాలకూ అనుకోదగిన అన్నదమ్ములు ఇద్దరూ వేరై ఉన్న స్కందుడా అనదగిన వారున్ను రామలక్ష్మణులు. అలాటి వీరసోదరులను చూసింది.

[సశేషం]

దినఫలం

16-6-1983 గురువారం

శక సం. 1905 జ్యేష్ఠం - 28

★ మేషం : శక్తివంచన లేకుండా పాటు పడటం అలవాటు గల మీకు ఎలాంటి యిబ్బంది రాదు. నాలుగు విధాలా అవకాశాలు లభిస్తాయి.

★ వృషభం : అదాయమున్నది. కుటుంబ వ్యవహారాలు ఒక రేవునకు రాగలవు. నూతనాంశాలు తెలిసికొనే అవకాశమున్నది.

★ మిథునం : ఉత్తమ ఫలదాయక దినం. నూతన మిత్రులు చేరనున్నారు. వారి మూలంగా మేలు సంక్రమించే అవకాశమున్నది. ప్రయాణ మూలక లాభం గల దినం.

★ కర్కాటకం ప్రయాణాలుంటాయి. ఎంతో జాగ్రత్తగా సంచరించటం ఎంతైనా అవసరం. జ్ఞాతులతోనో, స్త్రీలతోనో అనవసరమర్యాదలుంటాయి.

★ సింహం : భూమి సంపాదించే ప్రయత్నంసాగుతుంది. గృహానందం చేకూరుతుంది. విలువ గల వస్తువులు పేరకించుటకు అవకాశం గల దినం

★ కన్య : ధన లబ్ధి, వ్యాపారాభివృద్ధికి, సంఘకార్యాసక్తికి గృహాన్ని పెంపొందించే కార్యక్రమానికి అడ్డంకులు లేకుండా దినంసహాయంచేస్తుంది.

★ తుల : శ్రమకు తగిన ఫలితం అందుతుంది. కావలసిన వారి వలన స్వల్ప చిక్కులు ప్రాప్తించే అవకాశమున్నది. జాగ్రత్తగా ఉండటం అవసరం.

★ వృశ్చికం : గృహాన్ని అభివృద్ధి చేయుట కొందరకు, విలువ గల వస్తువులు పేకరించుకొనుటకు అవకాశం గల దినం. ఆరోగ్య లోపంకొందరకు చెప్పతగిన దినం.

★ ధనుస్సు : నూతనాంశాలు తెలిసికొంటారు. నూతన మిత్రులుచేరుతారు. శుభ కార్య ప్రస్తావనలుండగలవు.

★ మకరం, అభివృద్ధి కార్యక్రమములందు నిమగ్నులు కాగలరు. మితోత్సర్గ దుకు దిగాలని యత్నిస్తారు వారిని కవిపెట్టి మరీ మెలగండి.

★ కుంభం : పూర్తిగా వివరాలుతెలిసికోకుండా జాయింటు వ్యాపారంలో చేరుట గాని నూతన మిత్రుల సంబంధం పెట్టుకోవటం గాని తగదు. ప్రయాణాలు లాభదాయకాలే.

★ మీనం : నటనా సామర్థ్యం గల వారికి, కళారంగానుభవం గల వారికి, గాయకులకు, కార్మిక వర్గానికి మేలు చేకూర గల దినంగా భావించి శ్రమించండి.

విద్వానే కోటనత్యరంగయ్యశాస్త్రి

మాచర్లలో బ్రహ్మనాయుని కాలం నాణాలు లభ్యం

మాచర్ల, జూన్ 15 : ఇక్కడికి 12 కి.మీ. దూరములోగల ముటుకూరు శివారు కంచరగుంట్ల గ్రామములో ఈ నెల 7వ తేదీన శ్రీ గుండాల వెంకయ్య ఇంటి పూత కొరకు తన సొంత స్థలములో మట్టి త్రవ్వుచుండగా 8 అంగుళముల లోతులో 3 తులముల మేలిమిబంగారు నాగాభరణము, అంగుళము కైవారము కలిగిన అంబుదువర్ణ తులముల కాలిచెండి మెట్టెలు, ఇవట్టి పావలా పైజలో ఉన్న 7 తెల్లనిలోహపు నాణములు ఒక వైపు సంస్కృత లిపి ముద్రగలవి లభించాయి. ఈ నాణములు బ్రహ్మనాయుని కాలంలోనివిగా భావించబడుచున్నవి. ఇక్కడి ఉపఖజానాలో భద్రపరచి కలెక్టరుకు తెలియ జేయడమైనది.

ఈ నిధి వాటాల విషయంలో ఇద్దరన్న దమ్ముల మధ్య సమన్వయము కుదురనందున శ్రీ గుండాల గురవయ్య ఈ విషయాన్ని తహసీల్దారు శ్రీ ఫరీదాబ్‌ఖాన్‌కు తెలియజేయగా 9వ తేదీ తన సిబ్బందితో వెళ్లి గ్రామాధికారి శ్రీ లింగా బ్రహ్మయ్య సమక్షంలో ఈ నిధిని స్వాధీనము పరచుకొను

గుత్తితాలూకాలో నిత్యావసర వస్తువుల పంపిణీ తీరు

గుంటూరు జిల్లా గుత్తి తాలూకాలో 50447మంది వినియోగదారులున్నట్లు అధికారుల అంచనాలవల్ల తెలుస్తున్నది. అందులో ప్రస్తుతం 50147 మందికి కొత్త రేషన్‌కార్డుల పంపిణీ జరిగింది. అందులో అత్యల్ప ఆదాయం అరువేలకన్నా తక్కువ ఉన్నవారు 38485 మందికి అరువచ్చుకార్డులు, అరువేలకుపై బడినఆదాయంవున్న 11682 మందికి పసుపుపచ్చ రేషన్‌కార్డులు ఇవ్వబడినవి. ఇంకా కొంతమంది వినియోగదారులు రేషన్‌కార్డుల కోసం తాలూకా ఆఫీసుచుట్టూ తిరుగుతూనే ఉన్నారు.

పేదలను ధనికులనును, ధనికులను పేదలుగను చూచుటం ఈ కొత్త రేషన్‌కార్డుల పంపిణీలో జరిగిన గొప్పనిజం. ఎన్యూమరేటర్లు వారిని భ్రమపెట్టి తాలూకా ఆఫీసులో వారిఇష్టప్రకారపన్న రీతిలో రూపకల్పన చేయడం జరిగిందని అంటున్నారు.

తాలూకాలో మొత్తం 160 కాలనీపేరులు వున్నవి. అందులో 51 గుంటకట్లు పట్టణంలోను, 16 గుత్తిలోను, 5పెనుమడిలోను మిగతా 88 కట్లు గ్రామాలలోనూవున్నవి. అందులో 34 షెడ్యూలు కులాల కిందకు కేటాయించారు. షెడ్యూలుయేతర కిందకు 27 మంది నిత్యావసర వస్తువుల కొరకు గోలు నివిత్తం బ్యాంకులు ఋణాలు ఇచ్చినట్లు తెలుస్తున్నది.

మే నెల కోటా క్రింద నాలుగు వందల మెట్రిక్ టన్నుల బియ్యం,1301క్వింటాళ్ల చక్కెర, 10 టన్నుల పామోలిన్ ఆయిల్, 700 క్వింటాళ్ల జొన్నలు సరఫరా చేయబడినట్లు గుత్తి తహశీల్‌దారు రాఘవేంద్ర తెలియజేశారు.

మే నెలలో పట్టణ ప్రాంతాలలోకార్డుకు 12 కేజీల చొప్పున గ్రామీణ ప్రాంతాలలో కార్డుకు 5 కేజీల చొప్పునబియ్యం ఇచ్చినట్లు తెలుస్తున్నది. పామోలిన్ ఆయిల్, కిరసనాయిల్ గ్రామీణ ప్రాంతాలకు సరఫరా కావడంలేదని తెలుస్తున్నది. జొన్నలు కూడా అన్నిగ్రామాలకుఅందడంలేదు. కొన్నిగ్రామాలకే అవి పరిమితమైనవి. గోధుమలు చెడిపోయి ఉన్నందున వాటిని తీసుకోవటానికి డీలర్లు నిరాకరించినట్లు తెలుస్తున్నది.

చాలా గ్రామాలలో చౌకడిపోలు మినహా పేరు మీద వడుస్తున్నట్లు తక్కువ తూకం ఇస్తున్నట్లు ఫిర్యాదులు వినవస్తున్నవి.

గ్రామీణ,పట్టణ ప్రాంతాలన్నింటిలోనూ, ఒకేదఫాలో ఒకే దినం సబ్సిడీ బియ్యం సరఫరా జరగాలని ప్రజలు వాంఛిస్తున్నారు.

మధ్యలో మధ్యతరగతి ప్రజలు తమ రేషన్ కార్డులకు బియ్యంకొరకులవస్తు పడుతున్నారు. ఇంతకు పూర్వం ప్రభుత్వం ఎ. పి. కార్డు నకు2– 30ప్రకారంబియ్యం అందజేస్తుండేదని,ప్రస్తుతంతమకుపసుపుపచ్చకార్డులుఇచ్చి బియ్యం లేకుండాచేశారనివారు వాపోతున్నారు.

– బత్తుల వెంకటరాము రెడ్డి

టి.టి.డి.లో మిరాశి హక్కు రద్దుకు పరిశీలన

తిరుపతి, జూన్ 15 :తిరుమల తిరుపతి దేవస్థానంలో వంశపారంపర్యంగా వస్తున్న మిరాశి హక్కులను రద్దుచేయాలని రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టినట్లువిస్వసనీయంగా తెలుస్తోంది. దీనికి సంబంధించిన ప్రాథమిక పరిశీలన పూర్తి అయినట్లు, రద్దు చేయడం వల్ల ఉత్పన్నమయే కార్య వ్యవహారాలను ఎలా ఎదుర్కొనాలన్న అంశాన్ని గురించి ప్రస్తుతం ఆలోచిస్తున్నట్లు అధికారికంగా తెలియవస్తోంది.

టి. టి. డి. ఆదాయంలో ఈమిరాశి దారులకు సాలుకు ఆరు శాతం వస్తోందని తిరుమల తిరుపతి, తిరువానూరు అర్చక మిరాశిదారుల మెమొరియల్ మిరాశీలకు చెందిన 16 కుటుంబాలు ప్రస్తుతం హక్కులను అనుభవిస్తున్నాయి. (క)

దంతక్షయ నిరోధటీకాలా ?

అమెరికా ప్రభుత్వ ప్రజారోగ్యం మానవ సేవల శాఖ తాలూకు శాస్త్రజ్ఞులు గత పదేళ్ళుగా దంతక్షయం నివారణకు తీవ్ర కృషిసలుపుతున్నారు. దంతక్షయం అమెరికా లోనే కాకుండా ప్రపంచమంతటా ఒక పెద్ద ప్రజారోగ్య సమస్యగా పరిణమించింది. ఈవ్యాధి నివారణోపాయాల అన్వేషణ నిమిత్తం 1972 లో ఈ ప్రభుత్వ శాఖ, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డెంటల్ రీసెర్చికి 60 లక్షల డాలర్ల గ్రాంటు మంజూరు చేసింది.

సాధారణంగా నోటిలో నుండే ఒకానొక రకం బాక్టీరియా కారణంగా దంతక్షయం సంభవిస్తుంది. ఈ బాక్టీరియా చక్కెర తదితర కార్బోహైడ్రేట్ ఆహార పదార్థాలను యాసిడ్లుగా మార్చగలదు. ఈ యాసిడ్లు పళ్ళమీద దెబ్బ తీస్తాయి. ఆ విధంగా పంటి తాలూకు టిష్యూలు పాడైపోతాయి.

నోటిలోని బాక్టీరియాలో ముఖ్యమైనది స్ట్రెప్టోకోకస్‌మ్యూటాన్స్‌అనేది. దీన్ని గుర్తించటానికే ఈ గ్రాంటులో అధిక భాగాన్ని వినియోగించారు ఈ రకం బాక్టీరియాసుంచి దంతాలరక్షణకు గానులేబరేటరీ జంతువులపై నిస్తృత పరిశోధనలు జరిగాయి. ఈ పరిశోధనల ఫలితంగా ఇందుకు ఒక టీకా మందు తయారుచేయగలిగారు. మనుషులకు ఈ మందు వాడబోయేముందు మరికొన్ని పరీక్షలు జరగవలసి ఉందని పరిశోధకులు అంటున్నారు. ఏమైన అద్యతన భావిలో దంతక్షయాలకి టీకా మందు వచ్చితీరుతుందని శాస్త్రజ్ఞులు గట్టి విశ్వాసం వెల్లడిస్తున్నారు.

ఫ్లోరైడ్ ఉపయోగం

దంత రక్షణకు ఫ్లోరైడ్ అనే పదార్థాన్ని వినియోగించే విషయంలో కూడా ఈ సంస్థ విస్తృత స్థాయిలో పరిశోధనలు కొనసాగించింది. గత పదేళ్ళ కాలంలో ఫ్లోరైడ్ వాడకం వల్ల బడి పిల్లల్లోదంతక్షయం25శాతం నుంచి 12 శాతం దాకా తగ్గినట్లు అమెరికన్ ప్రభుత్వ అధికారులు చెబుతున్నారు. మంచినీటిలోనూ, టూత్ పేస్టుల్లోనూ ఫ్లోరైడ్ వాడుతున్నారు. నోటిలోనే - అరుమాసాల పాటు ఫ్లోరైడ్ విడుదల అయ్యే పద్ధతులను కనుగొంటున్నారు.

దంతక్షయం నివారించే పదార్థాలను మిఠాయిలలో, చక్కెరలో కలపటానికి కృషి జరుగుతున్నది?

ఇంకా నోటిలో ఊరే లాలాజలంలోని బాక్టీరియా వ్యతిరేక లక్షణాలను గురించి కూడా పరిశీలనలు జరుగుతున్నాయి. లాలాజలంలో ఈ లక్షణాలను కనిపెట్టగలిగినప్పుడు దంతక్షయానికి కారణమైన బాక్టీరియా సంహారానికి ఈ దొంగను అయుధంగా ఉపయోగించవచ్చు. ★

"ఇద్దరు దొంగలు" ప్రారంభానికి శోభన్‌బాబు, కృష్ణ, జయసుధ లపై క్లాప్ యిస్తున్న దాసరినారాయణరావు.

కృష్ణ, శోభన్‌లతో "ఇద్దరు దొంగలు"

సత్యనారాయణ సమర్పించు రమా ఫిలింస్ వారి "ఇద్దరు దొంగలు" వర్ణ చిత్రం షూటింగ్ కె. రాఘవేంద్రరావు దర్శకత్వంలో జూన్1నవాహినీ స్టూడియోలోని 7వఫ్లోర్‌లో ప్రారంభం అయింది. పూజ ఉదయం 9 - 9.30 గంటల మధ్య జరిగింది. ముహూర్తపు షాటు 10.20నిముషాలకు తీశారు. ప్రముఖ దర్శకుడు శ్రీ కె. యస్. ప్రకాశరావు కెమెరా స్విచాన్ చేయగా, మరోదర్శకప్రముఖుడు శ్రీ దాసరి నారాయణరావు క్లాప్ చేయగా కృష్ణ, శోభన్‌బాబులకు జయసుధ లల్లు తినిపించడం ముహూర్తం షాట్‌గా చిత్రీకరించారు రాఘవేంద్రరావు, ఈ చిత్ర ముహూర్తానికి పరిశ్రమకు చెందిన పలుపురు పెద్దలు హాజరై యువ నిర్మాత కె. నాగేశ్వరరావును ఆశీర్వదించారు.

శోభన్‌బాబు, కృష్ణల సరసన యీ చిత్రలోకం చిత్రలోకం

సత్యనారాయణ, శారద మరొక జంట. రావు గోపాలరావు, ప్రభాకరరెడ్డి, అల్లు రామలింగయ్య, గిరిబాబు,నాగేష్, మాతన ప్రసాద్, మమత తక్కిన ముఖ్య పాత్రధారులు. తొలిషెడ్యూల్ 10వ తేదీ వరకు జరుగుతుంది. ఆ తర్వాత జూలై 1 నుంచి 10, ఆగస్టు 1 నుంచి 10వ తేదీ వరకు జరిగే షెడ్యూల్స్‌లో యీ చిత్ర నిర్మాణం పూర్తి అవుతుంది. రచన : సత్యానంద్. పాటలు : వేటూరి. సంగీతం : చక్రవర్తి. కెమెరా : కె. యస్. ప్రకాష్. కళ : భాస్కరరాజు. కూర్పు : నాగేశ్వరరావు. నృత్యం : సలీం. దర్శకత్వం : కె. రాఘవేంద్రరావు. నిర్మాత : కె. నాగేశ్వరరావు. ఈ చిత్రం ఆంధ్ర నైజాంలలో లక్ష్మీ ఫిలింస్, సీడెడ్‌లో వి యం సి ద్వారాను విడుదల అవుతుంది.

–మోహన్ కుమార్.

చినకాకానిలో రైతు సదస్సు

గుంటూరు, జూన్ 15 : దేశంలో అధిక కూలోత్పత్తికి ఎరువుల ఉత్పత్తిని పెంచి, రైతులకు సరఫరా చేయడం ద్వారా తమ సంస్థ కృషి చేస్తున్నదని భారత ఎరువుల సంస్థ (ఎస్. పి. ఐ) సీనియర్ మేనేజర్ శ్రీ పి. ఎలపతిరావు చెప్పారు. జాతీయ వ్యవసాయ పరిశోధన సంస్థపట్టభద్రుల సంఘం ఆధ్వర్యంగా వ్యవసాయశాఖసహకారంతో ఇక్కడకు సమీపంలోని చినకాకానిలో ఎస్. పి. ఐ. జరిపిన రైతుల సదస్సులో ఆయన ప్రసంగించారు.

రైతులకు కీజస్‌కు ముందే తగినన్ని సాధన సంపత్తులు సమకూర్చుకోవడానికి ఈ పట్టభద్రులు నిర్విహిస్తున్నట్లు అధ్యక్షత వహించిన వ్యవసాయశాఖ జాయింట్ డైరెక్టర్ శ్రీ ఎం. అప్పలనాయుడువివరించారు మంగళగిరి సమితిఅధ్యక్షులు శ్రీ ఎన్.రామమోహనరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

జిల్లా సహకార శాఖ అధికారి శ్రీ రఘురామ్, రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయ నిపుణులు శ్రీ ఎన్. శ్రీరామచంద్రమూర్తి, డా. పాండురంగారావు, విత్తనాల అభివృద్ధి అధికారి శ్రీ కె. కె. వరదాచారి తదితరులు ప్రసంగించారు. శ్రీ పి. ఎస్. శర్మ వందన సమర్పణ చేశారు.

గుంటూరుజిల్లా ఆర్య వైశ్య సంఘం సమావేశం

చిలకలూరిపేట, జూన్ 15: గుంటూరు జిల్లాఆర్య వైశ్య సంఘ సమావేశం గుంటూరు డి. ఎస్. కళ్యాణ మండపంలో జిల్లా సంఘ అధ్యక్షులు శ్రీ బచ్చు సత్యనారాయణ అధ్యక్షతన జరగినది.

ప్రధాన కార్యదర్శి శ్రీ పి. పాండు రంగారావు విచ్చేసిన అహుతులందరకు స్వాగతం చెప్పి సంఘ అభివృద్ధికి కావలసిన కార్యక్రమాలను రూపొందించుకోవలసినదిగా కోరారు.

అధ్యక్షుడు మాట్లాడుతూ,జిల్లాఅంతటా విస్తృతంగా సేవా కార్యక్రమాలు చేబూని సమాజంలోని బీద ప్రజలకు సేవ చేయాలని సంఘటిత శక్తితో ముందుకు సాగిపోవాలని కోరారు.

వక్తలు ముఖ్య అతిథిగా పాల్గొన్న శ్రీ గుండయ్యసెట్టి ఎన్. ఎల్. పి. కర్నాటక రాష్ట్రం అధ్యక్షులు నూతన వస్త్రాలతో సత్కరించారు. శ్రీ గుండయ్యసెట్టి మాట్లాడుతూ, బీద ప్రజలకు ఉపాధి కల్పనా కార్యక్రమములు చేపట్టి కార్యకర్తలంతా దీక్షతో పని చేయాలని ఉద్బోధించారు.

సభ ఈ క్రింది తీర్మానాలను ఆమోదించింది.

(1) ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. నరసింహారావు అకాల మరణమునకు సంతాపమును తెలియజేశారు.

(2) రాష్ట్రంలోని ఆరుకోట్ల జనాభాలో 60 లక్షల వరకు ఉన్న వైశ్యులకు మంత్రి వర్గంలో స్థానం కల్పించబడలేదని రాష్ట్ర జనాభాలో 10 శాతంగా ఉన్న ఈ వర్గమునకు తగు [illegible] ముఖ్యమంత్రిని కోరడమైనది.

(3) శ్రీ ఎన్. టి. రామారావు నాయకత్వాన్ని ఆంధ్రప్రదేశ్‌లో అమలు జరుగు అన్ని అభివృద్ధి కార్యక్రమాలకు సంపీయులంతా పూర్తి సహకారం అందించవలెనని కోరారు.

(4) త్వరలో ప్రభుత్వంవారు ఏర్పాటు చేయబడిన అగ్రికల్చరల్ మార్కెట్ కమిటీలలో వైశ్యులకు తగు ప్రాతినిధ్యం కల్పించవలసిందిగా కోరడమైనది. (క)

గోసవీడులో స్టేటుబ్యాంకు

తిరువూరు, జూన్ 15 : తిరువూరు తాలూకా గోసవీడు గ్రామములో స్టేటు బ్యాంకు 58వ శాఖను సమితి అధ్యక్షులు శ్రీ కొల్లిపావన వీరరాఘవరావు ప్రారంభించారు. సభలో ఆయన ప్రసంగిస్తూ ఈ ప్రాంతాలలో కూడా స్టేట్ బ్యాంకు వారు ఆర్థికాభివృద్ధి పథకాలతో పాటు కుటుంబ నియంత్రణ ప్రోత్సాహక పథకాలను అమలు జరిపి జనాభా పెరుగుదల అరికట్టుట ద్వారా సమాజ ఆర్థికాభివృద్ధితో పాటు దేశ ఆర్థిక అభివృద్ధికి తోడ్పడవలసినదిగా, విద్యావంతులైన నిరుద్యోగ యువకులకు. అంగవికలులకు. చేతి పని, శక్తులకు రుణాలు మంజూరు చేయుటతోపాటు. ప్రభుత్వ పరంగానే కాకుండా బ్యాంకులద్వారా మధ్యతరగతి ప్రజల గృహ నిర్మాణమునకు. రైతులకు పశుగణాభివృద్ధికి ధాన్యంగిడ్డంగులకు రుణాలుమంజూరు చేయుంచ వలసినదిగాను. తాలూకా కేంద్రమైన తిరువూరులో ప్రజా వ్యవహారాలకు అనుకూలంగా ఉదయం, సాయంత్రం, బ్యాంకులు పనిచేయు విధానమును అమలు పరచవలసినదిగా ఆయన కోరారు.

రీజినల్ మేనేజరు శ్రీ కె. వి. సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ సమితి అధ్యక్షులు చేసిన సూచనలను మై అధికారుల అనుమతి పొంది అమలు పరచగలమని హామీ యిచ్చారు.

చీఫ్ రీజినల్ మేనేజరు శ్రీ పి. ఎం. పట్టాభిరామన్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. సమితి మండలాభివృద్ధి అధికారి శ్రీ పి. ఎం. రాంఘాట్లు, గ్రామ సర్పంచ్ శ్రీ కె. రాజారావు ప్రసంగించారు. బ్యాంకు మేనేజరు శ్రీ శర్మ వందన సమర్పణలో సభ ముగిసింది.

— —o:o— —

అధికోత్పత్తికి విస్తరణాధికారుల కృషి

గుంటూరు, జూన్ 15 : వ్యవసాయ ఉత్పత్తిలో రైతులకు గ్రామ విస్తరణాధికారులు తోడ్పడుతున్నందుననే అధికోత్పత్తి సాధ్యమయిందని రాష్ట్ర వ్యవసాయ సహకార సంఘ అదనపు అధ్యక్షులు శ్రీ ఎల్. పట్టాభిరామారావు ఒక ప్రకటనలోపేర్కొన్నారు. విస్తరణాధికారి రైతులకు ఏవిధంగా సహకరించడం లేదనే వాదనను ఆయన ఖండించారు

ప్రొ॥ కర్ణ రాజ శేష గిరిరావు రచనకి జాతీయ బహుమతి

ఆంధ్ర విశ్వవిద్యాలయంలో సీనియర్ హిందీ ప్రొఫెసర్‌గా పని చేస్తున్న ప్రొ॥ కర్ణ. రాజశేషగిరిరావు హిందీలో రచించిన "దిశ బోర్ దృష్టి" (దిశ మరియూ దృష్టి) అనే గ్రంథాన్ని ఉత్తమ రచనగా ఎన్నిక చేసి కేంద్ర ప్రభుత్వం (విద్య, సాంస్కృతిక శాఖ), వారికి రూ.2500 నగదు బహుమతి, మరియు ఒక యోగ్యతా పత్రం ఇచ్చి గౌరవించింది. హిందీ మాతృభాష కాని వారు హిందీలో చేసిన రచనలకి బహుమతులు ఇచ్చే పథకం క్రింద ప్రొ॥ రావుకి ఈబహుమతి ఈయబడింది. ఇదేపథకం క్రింద వీరు హిందీలో రచించిన రచనలకి 1956లో ఒకసారి,1968లో మరొకసారి జాతీయబహుమతులను అందుకున్నారు. ప్రొ॥ రాజశేషగిరిరావు వ్రాసిన మరొక హిందీ గ్రంథానికి 1982 బీహార్ రాష్ట్ర ప్రభుత్వం వారిని గౌరవించింది. ప్రొ॥ రావు హిందీ, తెలుగు, సంస్కృత భాషలలో పండితులు.

(ఆం. ప్ర.)

"సవాళ్ళు విరమించి, న్యాయవిచారణ"

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విశాఖపట్నం, జూన్ 15 : ఇంజనీరింగ కళాశాలల వద్ద రూ .80 లక్షలు పార్టీఫండ్ వసూలు చేసినట్లు శ్రీ రాజశేఖరరెడ్డి చేసిన ఫిర్యాదుని ముఖ్యమంత్రి తిరస్కరించారు. దానిపై న్యాయ విచారణ జరిపిస్తే తన ఫిర్యాదులబుజువు చేస్తానని శ్రీ రాజశేఖరరెడ్డి తిరిగి సవాల్ చేశారు. ఈ విధంగా సవాళ్ళు, ప్రతిసవాళ్లు ఇద్దరూ చేసుకొని కొనసాగే న్యాయ విచారణ జరిపించే విషయంలో ఉభయులూ ఒక అంగీకారానికి వచ్చారు. కనుక ఇక సవాళ్ల కార్యక్రమాన్ని విరమించి, వెంటనే న్యాయ విచారణకి ఒకర్ని నియమించాలని ముఖ్యమంత్రిని కోరుతున్నాను అని రాష్ట్ర శాసనసభలో బి. జె. పి. ప్రతిపక్ష నాయకుడు శ్రీ ఎం. వెంకయ్యనాయుడు సూచించారు.

ఇక్కడ పత్రికా విలేఖరుల సమావేశంలో ప్రసంగిస్తూ "ఈ ఫిర్యాదులపై ఇంత తర్జన భర్జన జరిగాక, విచారణ జరుపకుండా వక్రమార్గం పట్టిస్తే, ఈ ఫిర్యాదులపై ప్రజలకి నమ్మకం పోతుంది" అని కూడా శ్రీ వెంకయ్యనాయుడు అన్నారు.

ఎన్నికలు జరిగి తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పరిపాలనలో అన్ని రంగాలలకి స్వాగతం [illegible] ఏర్పడిందని తెలియ అన్నారు. "ఉద్యోగులవద్దనోవారిని మితికుదించి 30 వేల మందిని రిటైర్ చేశారు. కాని ఆ విధంగా ఖాళీఅయిన ఒక్క స్థానం కూడా కొత్తవారితో నింపలేదు. విద్యాధికులయిన నిరుద్యోగులకి ఈవిధానంఎంత నిరాశ, నిరుత్సాహం కలిగించింది అన్నారు. ఆయన ఇంకా ఇలా అన్నారు. ప్రతి మంత్రి వర్గానికి ఒక సలహా సంఘం వుంటుంది. కాని పార్లమెంట్లో ఎన్నికలు అయి కొన్ని నెలలు గడచినా ఒక్క మంత్రి వర్గానికీ కమిటీ ఏర్పాటు చేయలేదు. ఎన్.ఆర్. ఇ. పి. కార్యక్రమాల పర్యవేక్షణకిరాష్ట్రస్థాయికమిటీ ఒకటి చాలా కాలంనుంచి వుంటోంది.ఎన్నికలలయిఇంత కాలం గడచినా ఇంకా ఈ కమిటీని ఏర్పాటు చేయలేదు అన్నారు శ్రీ వెంకయ్యనాయుడు

ఆస్తిలో స్త్రీలకి సమాన హక్కు

ఆస్తిలో స్త్రీలకి సమాన హక్కు ఇచ్చేందుకు "హిందూ సక్సెషన్ ఆక్టు"లో తలపెట్టిన సవరణలవిషయంలో ప్రజాభిప్రాయ సేకరణకిగాను ప్రభుత్వం నియమించిన సెలక్టుకమిటీ విశాఖపట్నంలో రెండురోజుల కార్యక్రమాన్ని ముగించుకొని 11వ తేదీ సాయంత్రం పత్రికా విలేఖరులతో గోష్ఠి జరిపారు. న్యాయశాఖ, పురపాలక శాఖల మంత్రి, సెలక్టు కమిటీ చైర్మన్ అయిన శ్రీ వై. రామకృష్ణుడు, ఇతర కమిటీసభ్యులు విలేఖరులతో ప్రసంగిస్తూఆయా ప్రదేశాలలో ప్రధానంగా న్యాయవాద సంఘాల ప్రతినిధులు, మహిళా సంఘాల ప్రతినిధులు కలిసి, వారివారిఅభిప్రాయాలు సేకరిస్తున్నారు అని అవకాశం అయితే గ్రామీణ ప్రాంతాలకి కూడా వెళ్లి వారి అభిప్రాయాలు కూడా సేకరించే అభిప్రాయం ఉందని అన్నారు. ప్రభుత్వం ఆస్తిలో స్త్రీలకు అంతా అభిప్రాయాలు వెలిబుచ్చారని తెలియజేశారు. "ఇది కంక రెంట్ సబ్జెక్టు" కదా, మీరు తలపెట్టిన సవరణలకి కేంద్రం అంగీకరించకపోతే ఏం చేస్తారు ?" అని ఒక విలేఖరి ప్రశ్నించగా "ఏం చేసేదీ ప్రస్తుతం చెప్పలేం" అని శ్రీ రామకృష్ణుడు అన్నారు.

"ఆస్తిలో ఒక్క హిందూ స్త్రీలకి మాత్రమే సమాన హక్కు కల్పించడానికి పూనుకున్నారు. మారిదేశంలో ముస్లిం స్త్రీలు, క్రిస్టియన్ స్త్రీల సంగతి ఏం కాను" అని మరొక విలేఖరి ప్రశ్నించగా "ప్రస్తుతం తలపెట్టిన సవరణలు "హిందూ సక్సెషన్ ఆక్టు కి మాత్రమే" అని ఆయన అన్నారు.

"మీ వద్దకివచ్చినవారు ఇచ్చిన సలహాలూ, సూచనలూ ఏమిటి ?" అని ఒక విలేఖరి ప్రశ్నించగా, కమిటీ సభ్యులలో ఒకరయిన శ్రీ ఎం. వెంకయ్యనాయుడుకల్పించుకొని "ఈసెలక్టుకమిటీ సేకరించినసలహాలు, సూచనలు వెల్లడించడానికి వీలులేదు. అభిప్రాయ సేకరణపూర్తి అయ్యాక ఒక వివేదిక తయారుచేసి, కమిటీ సూచనలతో పాటు ఆ నివేదికను ప్రభుత్వానికి అంద చేస్తాం. ఆ నివేదిక అసెంబ్లీలో చర్చకి వస్తుంది. అంత వరకూ నివేదికలోని అంశాలు వెల్లడి అవకూడదు" అన్నారు.

బందరు హీట్ సెట్టింగ్ కర్మాగారంలో వేతనాలపై విమర్శ

మచిలీపట్నం, జూన్ 15: "కార్పొరేషను ఉద్యోగులకు యిచ్చే జీతాలు ఇతర పదుపాయాలు, ఎపి టెక్స్‌టైల్ డెవలప్‌మెంటు కార్పొరేషన్ యాజమాన్యం [illegible] వారికి కూడా వర్తించుతాయని అపాయింట్‌మెంటు [illegible] లలో స్పష్టంగా పేర్కొనటం, రిటైర్డ్‌స్కూళ్ల వర్తించు విషయంలో సిబ్బంది నుండి అంగీకార పత్రాలు తీసుకుని కూడా జీతాలు, సెలవులు, బోనస్, ఎక్స్‌గ్రేషియా చెల్లింపులు జరగటం లేదు. కొంతమంది కార్మికులకు కనీస వేతనాలు కూడా చెల్లించని సందర్భాలున్నాయి. లేబరు అధికారులు, మేనేజిమెంటుతో జరిపిన కన్సిలియేషన్ సమావేశంలో జరిగిన , యిచ్చిన కనీసవేతనాలు అదేశాలు కూడా అమలు చేయటంలో విఫలమయింది. మేనేజిమెంటు ఈ పద్ధతి మందింపు చేయిస్తే దీర్ఘకాలం పోరాటం జరపాల్సిన సమయం ఆసన్నమైందని "హాట్ సెట్టింగ్ ప్లాంట" సిబ్బంది సంఘ కార్యదర్శి శ్రీ డి. సాంబశివరావు నేడు జరిగిన వార్షిక సభలో సమర్పించిన నివేదికలో పేర్కొన్నారు

ఏపీ ఎస్ టెక్స్‌టైల్ కార్పొరేషను ఎంప్లాయిస్ యూనియన్, స్థానిక శాఖ వార్షిక సభ శ్రీ గిరి సెట్టి జయకుమార్ అధ్యక్షతన జరిగింది

యూనియన్ స్థాయిలో ఎవరూ లేని కృషి చేసిన శ్రీ బి గంగిరెడ్డి, పి కళాధర్‌బాబులను సన్మానించారు

శ్రీయుతులు పి వీరయ్య, బి గంగధాళ, పి. కళాబాబు, పి మర్రి సుబ్బారావు, వెల్లంకి సీతారావు, ప్రభృతులు ప్రసంగించారు

2 సం. రాల పైబడిన్నోజువారీ ఎనివారిని పర్మినెంటు చేయ పోవటాన్ని విమర్శించారు.

(క)

రిటైర్డ్ స్కూళ్లు పొందే మొత్తం గాకుండా వాయిదా వేయించటంవల్ల జాప్యం జరుగుతున్నదని, సభ అభిప్రాయపడింది (వి

కొత్త కార్యవర్గం

హీట్‌సెట్టింగ్ ప్లాంటు సిబ్బంది సంఘం నూతన కార్యవర్గంగా వర్క్‌శీ ఎ. అజయకుమార్ అధ్యక్షులు, వి. వి. రామారావు ఉపాధ్యక్షులు, డి. సాంబశివరావు కార్యదర్శి, డి. రమణ సంయుక్త కార్యదర్శి, సై. గాంధి కోశాధికారి, డి. దామోదరం, ఎం. రామారావు, వి. జనవయ్య, వి. ఆనందరావు, తాతయ్య, విస్పెంటులు ఎన్నికైనారు. (వి)

—o:o—

సంతాపం

గత శుక్రవారంరాత్రి గుండెపోటుతో తాడేపల్లిలోనిగ్రామ విస్తరణాధికారి శ్రీ జె. అచ్యుయ్య మరణంపట్ల శ్రీ రామారావు ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. (వి)

చిలకలూరిపేటలో సహాయ చర్యలు

చిలకలూరిపేట, జూన్ 15 : ఇటీవల చిలకలూరిపేట 20వ వార్డులోని సుభాని నగర్ నందు జరిగిన అగ్ని ప్రమాదంలో నిరాశ్రయులైన 84 కుటుంబాలవారికి చిలకలూరిపేట పట్టణ వండ్ల చిల్లర వ్యాపారుల సంఘంవారు ప్రతి కుటుంబ నికి ఒక చీర జాకెట్టు, కండువా పంచిపెట్టారు.

స్థానిక శ్రీ వెంకటేశ్వర థియేటర్ యజమాని శ్రీజంపన భాస్కరరావుకుటుంబానికి ఒక్కొక్కటికిచొప్పున 84 కుటుంబాలకు దుప్పట్లు పంచిపెట్టారు.

భాగ్యలక్ష్మి నేత్రాలయ్ యజమాని శ్రీ ఉప్పాల చంద్రశేఖర్ అగ్ని బాధితులకు వంట పాత్రలను, స్థానిక కవ్వాలీర్ శ్రీయుతులు షేక్ ఖుదావన్, సుభాని మేస్త్రీ, ఆదెయ్య, నాగేశ్వరరావు, శ్రీ రాంప్రసాద్ అగ్ని బాధితుల కుటుంబాలకు పిల్లలకు ఒక్కొక్కరికి ఒకొకరా పీటరు గుడ్డ పంచిపెట్టారు. (క)

జంధ్యాలసమాధానములకు ప్రశ్నలుపంపువారు జతపరచవలసిన కూపన్

..... క్షత్రియులు .....

పేరు.....

చిరునామా.....

.....

.....

ఊరు.....

.....

జిల్లా..... పిన్.....

జ్యోతిశ్శాస్త్ర సలహాలు

★ ఎస్. జ్యోతి - గుంటూరు. దశాశేషంప్రాయలేదు. రాహు మహాదశా కావ్యంతరంలో ఉద్యోగావకాశాలున్నాయి.

★ జె. కృష్ణ మూర్తి - నిడుబ్రోలు. శని మహాదశ చంద్రాంతరంలోగా విదానంగా వృత్తిలో అభివృద్ధి కలుగుతుంది. శని - కుజులకు జపం చేయించడమంచిది. శని మహాదశా కుజాంతరంలో నివసించు గృహంలో కొన్ని మార్పులు చేస్తారు.

★ జె. వి. ఎల్. నాగేశ్వరి-నిడుబ్రోలు. కుజ - రాహు - శని - కేతు గ్రహాల దోషం వల్ల వివాహానికి ఆటంకాలు వస్తాయి. గ్రహజపం చేయిస్తే శుక్ర మహా దశా శుక్రాంతరం వెళ్ళి కావ్యంతరం వస్తూండగా వివాహ ప్రాప్తి. 1985 మే లోపుగా.

★ మందా రవి కుమార్ - గుడివాడ. ఇంజనీరింగు విద్యకు ప్రయత్నం చేయవచ్చు. 1984 దీపం బరు లోపుగానే సాధ్యం.

★ ఎస్. ఎస్. నాగేంద్ర రావు- అమరావతి. ఉపాధ్యాయ వృత్తిప్రయత్నించండి. జీవితంలో రాణిస్తారు.

★ ఎం. పి. వరప్రసాద రావు- గుతకల్లు. దశా శేషం ప్రాయ లేదు.వృషభ రాశి ననుసరించి 1983 దీపం బరు లోగా ఉద్యోగ ప్రాప్తి.

★ రెడ్డి సాయిమల్లి భాస్కర రావు- ఏలూరు. ఉద్యోగం ఒక సమస్యే ; అయినా 1984 సంవత్సరంలో కొంత ఆశతో ఉండవచ్చు.

★ బసవరాజు మల్లి భార్జునరావు విజయవాడ. ఏదో ఒక ఉద్యోగం చేస్తున్నారు కదా ? భవిష్యత్తు కోసం అధికంగా ప్రాకులాడ వద్దు! ప్రయోజనం తక్కువ.

★ భైరవ జోస్యుల సుబ్రహ్మణ్యం - నంద్యాల. దశా శేషం ప్రాయకుండా ఏ దశ జరుగుచున్నది ? అని వ్రాశారు. సుమారుగా రాహు మహా దశా చంద్రాంతరం జూలైలో రావచ్చును. అది పోయినతరువాత కుజాంతరంలో ఉద్యోగం రావచ్చును.

★ ఐ. కె. ఆర్. - కర్నూలు. రాబోవు గురు మహా దశా కుటుంబ సమస్యలున్నా ఆర్థికంగా కొంత అనుకూలం. శని దశ మిశ్రమంగా ఉంటుంది.

★ పెండ్యాల వీర వెంకట సత్యనారాయణ. ఇందుపల్లి ; వ్యాపారము ప్రారంభించినా ముందుకు సాగదు.

★ క. రా. కృ. రా – అద్దంకి 1984 ఫిబ్రవరి 20 తరువాత వచ్చు బుధ మహా దశా బుధాంతరంలో ఉద్యోగంలో ఉన్నతి లభిస్తుంది.

★ ఐ. వెంకట రత్న శాస్త్రి - అమలాపురం. గ్రహాలు - దశాశేషం ప్రాయ లేదు. పునర్వసు నక్షత్రాను సారం 1984 లో పట్టభద్రులు కాగలరు.

★ కొండపల్లి రంగారావు – కప్పల బందం. శని మహా దశలోరవ్యంతరం వెళ్ళే వరకు ఋణ బాధ లుంటాయి.

—తాయ్యేటి భానుమూర్తి

గమనిక : జనన కాల వివరాలు, దశాశేషం, ప్రస్తుత దశాంతర్దశలు, రాశి-అంశ చక్రములలో (మీకు తెలిసిన చక్రాలు మరొక జాగితం మీద వేసి) గ్రహాలు నింపి పత్రికి కూపనులో పంప వలయును. తప్పుడు జాతకాలకు సమాధానాలు రావు. సమాధానాలు వరుసక్రమంలో ప్రచురింపబడతాయి.

భారతి

సాహిత్య మాసపత్రిక

తెనుగువారి సంస్కృతికి ప్రతిబింబం

విడి ప్రతి : రూ. 4-00

తిరుపతి, హైదరాబాదులలో నన్నయ ఉత్సవాలు జరగవా?

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జూన్ 15:

ఈనెలలో తిరుపతి, హైదరాబాదులలో జరుగవలసిన నన్నయ ఉత్సవాలు జరుగవేమోనన్న అనుమానం కలుగుతోంది. ఈ ఉత్సవాలను తిరుపతిలో మొదట యీనెల 11, 12 తేదీలలో నిర్వహించాలనుకున్నారు. ఆ తర్వాత వీటిని 18, 19 తేదీలకు మార్చారు. ఈ ఉత్సవాల నిర్వహణకు ప్రభుత్వం రు. 10 వేలు మంజూరుచేసిందికూడా తిరుమల, తిరుపతి దేవస్థానం సహకారంతో యీ ఉత్సవాలను నిర్వహించాలని భావించారు. అయితే టి. టి. డి. ఎగ్జిక్యూటివ్ అధికారితో సంప్రదించి కార్యక్రమాన్ని నిర్ణయించాలను నన్నయ కాని అయనవర్యతలో ఉన్నందున యీ ప్రయత్నం నెరవేరలేదు. పైగా రెండురోజుల ఉత్సవాలకు రు. 10 వేలు చాలవన్న అభిప్రాయంతో టి. టి. డి. ఉన్నట్లు తెలుస్తోంది. ఇందువల్ల ఆ సభలలో పాల్గొనవలసిన పండితులకు, విద్వాంసులకు ఆహ్వానాలు పంపలేదు. నేటివరకు నన్నయ ఉత్సవాలను నిర్వహించవలసి ఉండగా యీనెలాఖరు లోగా పూర్తిచేయవలసి ఉంది. 87-88 విద్యాసంవత్సరాన్ని నన్నయ సంవత్సరంగా రాష్ట్రప్రభుత్వం క్రిందటి ఏడాది ప్రకటించింది. జూన్ నెలలో విద్యాసంవత్సరం ముగుస్తుంది. అదికాక, హైదరాబాదులో కూడ నన్నయ ఉత్సవాలను నిర్వహించవలసి ఉంది. రాజధానిలో యీ ఉత్సవాల నిర్వహణకు ఈ నెల 25, 26 తేదీలను నిర్ణయించి, యీ సభలలో పాల్గొనవలసిన పండితులకు, విద్వాంసులకు ఆహ్వానాలు పంపబడినవి. నేటివరకు మంజూరు చేసింది. సాహిత్య అకాడమీ విశ్వాసం వీరిలో చెరపోలేదు.

'గాంధి' చిత్రానికి డెన్మార్కులో ఆదరణ

కోపెన్‌హాగన్, జూన్ 15:

సర్ రిచర్డ్ అటెన్‌బరో నిర్మించిన గాంధిజీ తండ్రి డెన్మార్కులోను బరోపాలోను అనేక థియేటర్లలో ప్రదర్శింపబడుతున్నది. ఇది భారతలో అనుకూల కలిగిస్తోంది. డెన్మార్కు పత్రికలలో చిత్రం తాలూకు ప్రకటనలు ఎక్కువగా ప్రచురిస్తున్నారు. శ్రీమతి గాంధి జరిపిన పతిరా గోష్ఠులలో విలేకరులు సహోత్సుని సూత్రాలను భారత్ అనుసరిస్తున్నదా! అని ప్రశ్నించారు.

"ఈ చిత్రం మంచిదే కాని కొన్ని లోపాలున్నాయి. ముందుగా తెలిసివుంటే వాటిని సరిదిద్దేట్లు చూసే దానిని" అని అమె చెప్పారు.

భారత ప్రభుత్వం ఈ చిత్ర నిర్మాణానికి అన్ని సదుపాయాలు కల్పించి దన సహాయంచేసిందని తెలిపారు. అయితే భారత స్వాతంత్ర్యోద్యమ లక్ష్యాన్ని అది సరిగా చూపలేదన్నారు.

కర్నూలు జిల్లా యువజన కాంగ్రెస్(ఐ) కార్యకర్తల రాజకీయ శిక్షణ శిబిరం

హైదరాబాద్, జూన్ 15:

ఈ నెల 9 నుండి 12 వరకు కర్నూలు జిల్లా జనగానవల్లి తాలూకా ఇల్లూరు కొత్తపేటలో జరిగిన జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ శిబిరంలో కర్నూలు జిల్లాకు చెందిన సుమారు 200 మంది యువజన కాంగ్రెస్ (ఐ) కార్యకర్తలు శిక్షణ పొందినట్లు ఆంధ్రప్రదేశ్ యువజన కాంగ్రెసు (ఐ) అధ్యక్షుడు శ్రీ ఉ. చిన్నారెడ్డి తెల్పారు.

రాష్ట్రంలో కాంగ్రెసు (ఐ) పార్టీ ఓడిపోయాక మొదటి సారిగా ఏర్పాటైన రాజకీయ శిక్షణా శిబిరం ఇదే. ఈ శిబిరానికి కేంద్ర పెట్రోలియం, ఇంధన శాఖ మంత్రి శ్రీ పి. శివశంకర్ లాంఛనోత్సవం జరిపారు. దేశీయాంగ శాఖ సహాయ మంత్రి శ్రీ పెండేకంటి వెంకటసుబ్బయ్య అధ్యక్షత వహించారు. పి. సి. సి. (ఐ) కార్యదర్శి శ్రీ టి. గాంధి కొత్త 20 అంశాల ఆర్థిక కార్యక్రమం తదితర ముఖ్యమైన అంశాలపై వీరు ప్రవచనంగించారు.

కేంద్ర కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి శ్రీ వి. ఎన్. గాడ్గిల్ ముగింపు కార్యక్రమంలో ప్రసంగించారు.

ప్రతిజిల్లాలో జిల్లా స్థాయి రాజకీయ శిక్షణా శిబిరాలను నిర్వహించాలని రాష్ట్ర యువజన కాంగ్రెస్ (ఐ) తలపెట్టినట్లు శ్రీ చిన్నారెడ్డి చెప్పారు.

యువజనకాంగ్రెస్(ఐ)కార్యకర్తలను ఈ రాజకీయ శిక్షణా శిబిరాలలో పాల్గొన్నారు తమ తమ జిల్లాలలో ప్రతి గ్రామాలకు పాదయాత్రలు జరుపుతారు. ప్రజలవద్ద నుండి సమస్యలను వింటారు. వారి సమస్యలను సత్వర పరిష్కారానికి సంబంధిత అధికారులను వాటిని నివేదిస్తారు.

గుడి సెలకు భీమా

న్యూఢిల్లీ, జూన్ 15:

సాధారణ బీమాసంస్థలు అనుబంధించిన ఓరియంటల్ ఫైర్ అండ్ జనరల్ ఇన్స్యూరెన్సు కంపెనీ ఆంధ్రప్రదేశ్‌లో బలహీన వర్గాలకు చెందినవారి గుడి సెలను కూడా భీమా చేయటానికి కొత్త పథకం చేపట్టింది.

రాష్ట్రంలో నిమ్నపారాటి ప్రాంతాలలో నివసిస్తున్న 1,50,000 గుడి సెలకు ఒక్కొక్కదానికి రు. 2 వేలదాకా భీమా చేస్తుంది, అగ్నిప్రమాదం, దోపిడి నష్టానికి పరిహారం కలిగి పంట మొదలయిన వాటివల్ల నష్టపోయిన గుడిసె వాసులకు ఇది వరి స్తుంది.

వీటికి కనీస ప్రీమియం రు. 4.20 ప్రీమియం యజమాని. ప్రభుత్వం సమానంగా భరిస్తాయి.

ఈ ప్రయోగం విజయవంతం అయితే కార్యక్రమాన్ని గ్రామీణ ప్రాంతాలకు కూడా విస్తరిస్తుంది.

తిరుమలేశుని తంచికామకోటి స్వామి దర్శనం

తిరుపతి, జూన్ 15:

కంచికామకోటి పీఠం శంకరాచార్యులు శ్రీ జయేంద్ర సరస్వతి గురువారం తిరుమలలో శ్రీ వేంకటేశ్వరస్వామి వి అర్చించారు.

శంకరాచార్యకు టి. డి. టి. ఎగ్జిక్యూటివ్ అధికారి ఇతర అధికారులు పూర్ణ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.

కంచికామకోటి పీఠం తరపున శంకరాచార్యులు "తిరుప్పావడ" సేవలు 5 వేలు చెల్లించారు.

—:—

జార్జ్ షల్జ్ భారత్ సందర్శన

న్యూఢిల్లీ, జూన్ 15

అమెరికా విదేశాంగశాఖ మంత్రి జార్జ్ షల్జ్ పర్యటనలో జూన్ 29 నుండి జులై 2 వ తేదీవరకు భారతదేశాన్ని అధికారికంగా సందర్శిస్తారు.

విదేశవ్యవహారాల మంత్రి శ్రీ పి.వి. నరసింహారావు అహ్వానంపై అయన ఇక్కడికి వస్తున్నారు.

ఇరిగేషన్ శాఖ ఇంజనీర్ల సమావేశం

హైదరాబాద్, జూన్ 15:

డిప్లోమా ఇంజనీర్ల సంఘం కార్యదర్శి శ్రీ కె. ఎల్. ఎన్. రెడ్డి ఒక ప్రకటన చేస్తూ, ఇరిగేషన్ శాఖకు చెందిన వివిధ ఇంజనీరింగు సంఘాల సంయుక్త సమావేశం 14న జరిగిందని, ఇంజనీర్ల సమస్యలు చర్చించారని తెలిపారు.

ఒక లాయింటు కౌన్సిల్ ఏర్పాటుకు నిర్ణయించారు. లాయింటు డిపార్టుమెంటల్ స్టాఫ్ కమిటీ ఏర్పాటు చేయవలసిందిగా చీఫ్ ఇంజనీరును, ప్రభుత్వాన్ని కోరాలని నిర్ణయించారు. పదోన్నతి విషయంలో కాన్ఫిడెన్షియల్ రిపోర్టుల గురించి విచారించి అధారపడే ఎద్దతి విరమించాలని కమిటీల సభ్యులను కోరదలచారు.

హైదరాబాద్ మార్కెట్

హైదరాబాద్, జూన్ 15:

హైదరాబాద్ మార్కెట్‌లో ధరలు ఈవిధంగా వున్నాయి:

బియ్యం:	
మసూరి పాతవి	రు. 350.00
హంస పాతవి	రు. 250.00
సాంబారు పాతవి	రు. 360.00
కొన్నలు తెల్లవి	రు. 200.00
పచ్చవి	రు. 135.00
ముక్క కొన్నలు	రు. 130.00
రాగులు	రు. 120.00
వజ్జలు	రు. 120.00
కొడుకు బస్సీ	రు. 310.00
పర్పతి	రు. 140.00
అముదాలు	రు. 422.00
నువ్వులు	రు. 730.00
పసుపు కొమ్ములు	
పాలిషు	రు. 850.00
మిర్చి మేలిరకం	రు. 500.00
బోల్డ్	రు. 460.00
ఉల్లిపాయలు	రు. 110.00
ధనియాలు	రు. 480.00
చింతపండు	రు. 410.00
బెల్లం	
అనకాపల్లి రకం	రు. 285.00

10 కిలోల కూరగాయల ధరలు:

సబ్జిమండి:	
బంగాళాదుంపలు	రు. 23.00
టమాటాలు	రు. 50.00
బెండకాయలు	రు. 27.50
వంకాయలు	రు. 12.50
పచ్చిమిర్చి	రు. 21.00
హిస్సాంగంజ్:	
బంగాళాదుంపలు	రు. 20.00
టమాటాలు	రు. 70.00
బెండకాయలు	రు. 25.00
వంకాయలు	రు. 16.00
పచ్చిమిర్చి	రు. 25.00
మీరాలంమండి:	
బంగాళాదుంపలు	రు. 18.00
టమాటాలు	రు. 75.00
బెండకాయలు	రు. 22.00
వంకాయలు	రు. 8.50
పచ్చిమిర్చి	రు. 22.90
పచ్చ అరటిపళ్ళు గెల	రు. 37.00
మోసంబి పండు	రు. 60.00
సపోటా పండు	రు. 80.00
అవిసె 100	
కాయరి దెబ్బిషియస్	రు. 260.00
మహరాజా	రు. 150.00
మామిడి:	
బేనిషన్:	రు. 130.00
పీలం	రు. 28.00

కోడిగ్రుడ్డు ధరలు

హైదరాబాదు, జూన్ 15,

బొంబాయి మార్కెట్ ధర

నూటికి రూ. 53.50

హైదరాబాదు మార్కెట్

రైతుదగ్గర

కొనుగోలు ధర నూటికి రూ. 49.00

బోనుఅమ్మకందరనూటికి రు. 51.00

చిల్లర ధర నూటికి రు. 52.00

వెండి, బంగారు ధరలు

బొంబాయి, జూన్ 15:

వెండి ఆరంభ ధర	రు. 3295.
ముగింపు ధర	రు. 3255.00
పండుగ బంగారం	రు. 1800.00
మునిపటి ధర	రు. 1790.00
22కారట బంగారం	రు. 1650.00
ముగింపు ధర	రు. 1641.00

రంగారెడ్డి జిల్లా రైతుల ఆందోళన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 15:

జూన్ నెల సగం గడిచినప్పటికి ఇంతవరకు వర్షాలు పడక పోవడంతో ఈ సంవత్సరం గూడా అనావృష్టి పరిస్థితి తప్పదని రంగారెడ్డి జిల్లా రైతాంగం తీవ్ర ఆందోళన చెందుతోంది.

గత సంవత్సరం గూడా దారితంతా వర్షాలు పడకపోవడంతో ఇప్పుడు జిల్లాలోని చెరువులు ఎండిపోయాయి. వ్యవసాయదారులు గూడా చాలా వరకు ఎండిపోవడమో లేదా ఉన్న నీరు పొలాలకి పోవడమో జరిగింది. ఈ దాపులను రోతు చేసేందుకు రైతులు నానా అగాచాట్లు పడుతున్నారు.

సాధారణంగా మే నెలవరకు నాటికి వేసే వరినారులు వర్షాభావంవల్ల రైతులు ఇంతసేపటికి వెయ్యలేక పోయారు. మే నెలాఖరులో పడిన కొద్దిపాటి వర్షంవల్ల కొన్ని ప్రాంతాలలో దాపులలో నీరు ఉన్నచోట్ల వరినాట్లు వేసినప్పటికీ ఆ తర్వాత వర్షాలు లేనందువల్ల వేసిన నారులు ఎండి పోయాయని జిల్లా అధికారులు తెలియజేశారు.

ఈ జిల్లాలోని ముఖ్యపంట అయిన జొన్న విత్తనాలను గూడా రైతులు ఇప్పటికీ నాటలేక పోయారు.

వీటికి తోడు పులి మీద పుట్రలా రైతులకు పశుగ్రాసం కొరత తీవ్ర ఆందోళనను కలిగిస్తోంది. ఇబ్రహీంపట్నం, చేవెళ్ళతాలూకాలలో పశుగ్రాసం కొరత ఎక్కువగా ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు.

ఇది ఇలా ఉండగా ప్రజలను మంచి నీటి కొరత వేధిస్తోంది. ఈ జిల్లాలో ఈ ఏడాది 160 గ్రామాలను నీటి సమస్యా గ్రామాలుగా గుర్తించడం జరిగింది. నీటి కొరతలను తీర్చేందుకు ఏప్రిల్ నుండి ఇప్పటి వరకు రెండు వందల గొట్టపు బావులను జిల్లా యంత్రాంగం త్రవ్వించింది. నిజాంబాదు, వికారాబాదు, ఇబ్రహీంపట్నం రాజేంద్రనగర్ తాలూకాలోని సుమారు పది గ్రామాలకు గత నెల నుండి టాంకర్ల ద్వారా నీరు సప్లై చేస్తున్నారు. ఈ జిల్లాలో మంచి నీటి కల్పనకై ప్రభుత్వం 83.84 సంవత్సరానికి రూ. 1,90 కోట్లు కేటాయించింది.

గత సంవత్సరం ఈ జిల్లాకు అనావృష్టి సహాయ కార్యక్రమం క్రింద మొత్తం రూ. 1,32 కోట్లు ప్రభుత్వం విడుదల చేసిందని, ఆ మొత్తం మంతా ఖర్చు చేయబడిందని అధికారులు తెలిపారు.

77 రాజ్యాల బృందం నిరాశ

బెల్‌గ్రేడ్, జూన్ 15:

సంవన్న దేశాలు 77 రాజ్యాల బృందం సూచించిన తక్షణ చర్యలపట్ల తమ వైఖరిని వ్యక్తం చేయడంలో ఆలస్యం చేస్తున్నాయి. దీని మూలంగా సంక్షిప్త పరిస్థితిలో వుండిపోతున్నాయి. పరుగులు. వాణిజ్యం, ద్రవ్యం గురించిన మూడు ప్రధానమయిన సంఘాలు తమ పని తీరును తగ్గుస్థాయిలోకి దింపాయి. ఇందుకు కారణం సంవన్న దేశాలు తమ ఎదురు ప్రతిపాదనల తయారీకి వరుసగా సమావేశాలు జరపడమే.

పరిస్థితి చాలా జటిలంగా తయారయింది. 77 రాజ్యాల బృందం వచ్చే సోమవారం నుంచి సమావేశం జరుపనుందని ఒక ప్రతినిధి చెప్పారు.

శుక్రవారంలోగా సంవన్న రాజ్యాలు చర్చలకు సుముఖత తెలుపగల సూచన లేవీ కనపడంలేదు. కమిటీలలో ప్రాథమిక ప్రతిపాదనలు చూడగా 77 రాజ్యాల ప్రతిపాదనలను వ్యతిరేకించినట్లు విదితమయింది. వర్తమాన రాజ్యాలు ముందుగానే ప్రతిపాదనలతో వచ్చాయని, కాని [illegible] తయారు చేయడానికి వ్యవధి కోరుతున్నారని తెలిసింది. ఏమయినా సంవన్న రాజ్యాల వైఖరిపట్ల 77 రాజ్యాల బృందం ఆగ్రహం చెందాయి.

మంగళవారం విస్తృత సమావేశంలో ప్రవందర్థిక పరిస్థితిపై చర్చజరిగింది. ఒకవర్కింగ్ గ్రూపును ఏర్పాటు చేశారు దీనికి నెదర్లాండ్స్‌కు చెందిన లియోన్ మజరక్ చైర్మన్‌గా వుంటారు.

విబంధ రాజ్యాలకు కుయెలార్ ప్రశంస

'టీనస్' వారపత్రికతో సమితి కార్యదర్శి శ్రీ కుయెలార్ మాట్లాడుతూ విరాయీకరణ మొదలయిన అంతర్జాతీయ ఆర్థిక సంబంధాలకు క్రొత్త దూపు ఇవ్వడం దాకా వివిధ రంగాలలోను వర్తమాన దేశాల గణనీయమైన పేదలు [illegible] ప్రశంసించారు.

మద్దతు ఉత్పత్తి జంఇచ్చే విబంధరాజ్యాలపై హేళ్వాసంపుంటటంలో తమకు ఎట్టి తటపటాయింపు లేదని కమక ఇటీవల జరిగినసమ్యాధీర్లీసభ పలువదమనేచెప్పాలని అన్నారు, ఈ అర్థంలో సభకు వర్తమాన రాజ్యాల అవసరాల దృష్ట్యా అధిక ప్రాముఖ్యం కలదన్నారు. వర్చలు, సంప్రతింపులు ద్వారామాత్రమే అంతర్జాతీయ సంబంధాలకు స్థిరమయిన ప్రాతిపదిక ఏర్పడ గలదని శ్రీ కుయెలార్ స్పష్టం చేశారు.

జులైలో ఉపాధ్యాయుల ప్రత్యక్ష చర్య

హైదరాబాదు, జూన్ 15:

ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయ, ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలను నిరసించే అర్థనెస్కు. గత ప్రభుత్వ ఉద్యోగుల సంఘాలు వరదనందుకు వ్యతిరేకంగా జులై నెలలో పోరదగ ఉద్యోగ సమాంతరి కలసి ప్రత్యక్షచర్య జరపనున్నట్లు ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమన్వయ చైర్మన్ డి. రామిరెడ్డి యం ఎల్. సి. జనరల్ ఎన్నికలలో మార్పు వాటాక్షణ్ణమ్మ, యం. ఎల్. సి. ఎన్నికల ప్రకటనలో తెలియజేశారు.

పాస్టోరల్ జనరల్ కౌన్సిల్, జిల్లా కన్వీనర్ సంయుక్త సమావేశం ఈనెల 9, 10 తేదీలలో హైదరాబాదులో డి. రామిరెడ్డి అధ్యక్షతన జరిగిందని. గత రెండేళ్లలో ప్రభుత్వ విధానాలు, పరిపాలన [illegible] గమనించినపుడు తీవ్ర ప్రత్యక్ష చర్యకు దిగడం మినహా గత్యంతరం లేదని, ఈ పోరాటం కేవలం ఉపాధ్యాయులకే యితర ఉద్యోగ సంఘాలన్నిటితో కలసి సంఘటిత పోరాటం చేయాలని నిర్ణయించినట్లు పత్రికా ప్రకటనలో తెలియజేశారు.

"నన్నో త్యాగాలు చేసి సాధించుకున్న రిటైర్మెంటు సౌకర్యాన్ని కర్ధాక్షిణ్యంగా రద్దుచేశారు. పండమెంటల్ రూల్స్‌లో ఉద్యోగులకు రక్షణగా ఉన్న రూలు 2 ను రద్దుచేశారు. ఉద్యోగులను తన యిష్టమైనపుడు రిటైరు చేయుటకు ఏ పట్టాన్నైనా వెనుకటి తేదీ నుండి అమలుజరుపుటకు కోర్టు, తీర్పు గూడా లెక్క చేయకుండా క్రమశిక్షణా చర్యగ్రహించుటకు పీనియారిటిని కాదని మేరిట్ పేరుతో తమ అడుగులకు మడుగులొత్తు వారికి ప్రమోషన్ ఇచ్చుటకు అవకాశమిచ్చే నిరంకుశ అర్థినెస్సు ఉద్యోగుల మనుగడకే సవాలు లాంటిదని పోస్టో భావిస్తోంది. గత ప్రభుత్వం అంగీకరించిన అగ్రిమెంటులో వదానమైన రీగ్రూపింగు స్కేల్సువై 10, 15 సం. స్కేళ్ళ విస్తరణం, గ్రేడ్-2 భాషానందితులకు గ్రేడ్-1 స్కేలు అమలు జరపడం, పోలిస్సులైజేషన్ రూల్సు విడుదల చేయకపోవడం ప్రభుత్వాలలో అనవసరమైన అదనపు పోస్టులు మంజూరు చేయలేదు. ఉపాధ్యాయులతో చర్చలు జరిపి 2 నెలలోసమస్యలను స్వయముగా పరిష్కరిస్తామని ముఖ్యమంత్రి మార్చి 23 న హామీ యిచ్చి 3 నెలలైనా ఇంతవరకు సమావేశము జరుగలేదని, అధికారులు తప్పుడు తడువుగా 1, 2 పాత్రల చర్చలు జరిపి ఎన్నటికప్పుడు కొత్త వాదనలతో సమస్యలను జటిలం చేస్తున్నారని వారు పేర్కొన్నారు.

జి. ఒ. 161 ను బలవంతంగా ఉపాధ్యాయులపై రుద్ది రిగ్రూపింగు ప్రయోజనంలేకుండా చేయాలని అధికార్లు ప్రయత్నిస్తున్నారని ఈ విషయమై వివరణలు కావాలని అడిగినా, వివరణ లీయకుండా దాటవేస్తూ ఉపాధ్యాయులను అయోమయస్థితిలో వుంచారని వారా ప్రకటనలో పేర్కొన్నారు.

ప్రత్యక్ష చర్యను జయప్రదం చేయటకు శ్రీయుతులు డి. రామిరెడ్డి మాడ్సు బాలకృష్ణమ్మ, పి. శ్రీరామమూర్తి, యస్. రామకృష్ణయ్య, యం. జె. మాణిక్యరావు, ఎ. శ్యామసుందరరావు, ఎమ్. గజపతిరావు, కె. కోటేశ్వరరావు యన్. మోహనరావు. నరేంద్రరెడ్డి, సి. రాఘవరెడ్డి, ఎ. వెంకటస్వామి, సి. వెంకటేశ్వరరావు గారపు యాకోబ్ కమిటి సభ్యులుగా ఎన్నుకొన్నట్లు కూడా తెలియజేశారు తీవ్రమైన ఆందోళనకర పరిస్థితులు ఏర్పడక ముందే సత్వర చర్యలు తీసికొనడం ద్వారా ప్రభుత్వం పరిస్థితులు కల్పించవలసినదిగా ప్రభుత్వాన్ని పోస్టో విజ్ఞప్తి చేసింది.

జంటనగరాల్లో రాకపోకల రద్దీ తగ్గించే మార్గాల అన్వేషణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జూన్ 15:

జంట నగరాలలో వాహనాల రాకపోకలు మెరుగుపరచేందుకు రాష్ట్ర రోడ్ రవాణా సంస్థ నగర పాలక సంఘాల సహకారంతో హైదరాబాదు నగర అభివృద్ధి సంస్థ [illegible] రాకపోకల పథకం రూపొందించేందుకు ఒక అధ్యయనాన్ని జరపాలని నిర్ణయించింది.

ఇందుకోసం అధ్యయనం జరిపి, నివేదిక తయారుచేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం హూడా, నగర ట్రాఫిక్ పోలీసు రాష్ట్ర రోడ్ రవాణా సంస్థ తరపున హూడా కార్యాలయంలో "ట్రాఫిక్ ఇంప్రూవింగ్ సెల్"ను ఏర్పాటు చేశారు.

హైదరాబాదు నగర అభివృద్ధి సంస్థ ఉపాధ్యక్షులు శ్రీ ఎస్. కె. ఖందార్కర్ ఆదివారం ఇక్కడ పత్రికల వారితో మాట్లాడుతూ, సదరు నివేదిక తయారు చేయడానికి రు. 30 లక్షలు వ్యయం అగాలదని, రెండేళ్ళలో నివేదిక తయారవుతుందని చెప్పారు.

నగరంలో కూడలి ప్రాంతాలను మెరుగు పరచేందుకు రింగ్ రోడ్ నిధుల నుండి కోటి రూపాయలను మళ్ళించేందుకు అనుమతిందవలసిందిగా తమ సంస్థ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదన తెలిపారు.

ట్రాఫిక్ ఇంప్రూవింగ్ సెల్ ఇటీవల జరిపిన సర్వేలో రోజుకు రాజధాని నగరం నుండి 80 వేల వాహనాలు బయటకు వెడుతుండగా, 20 వేల వాహనాలు నగరములోకి వస్తున్నాయని అయన చెప్పారు.

1917లో ప్రారంభం కాబడిన ఇన్నర్ రింగ్ రోడ్ 1985 సంవత్సరానికి పూర్తి కాగలదని శ్రీ ఖందార్కర్ ఒక ప్రశ్నకు జవాబుగా చెప్పారు. నగరాన్ని కలిపే అన్ని జాతీయ రహదారులను కలిపే 52 కిలోమీటర్ల ఇన్నర్ రింగ్ రోడ్‌కు రు. 8 కోట్లు ఖర్చు కాగలదని అంచనా వేయబడింది. వర్తమాన సంవత్సరంలో ఈ పథకానికి రు. 3 కోట్లు కేటాయించబడ్డాయి.

మూసీనదిపై నాగోల్ వద్ద వంతెన నిర్మాణం జరుగుతోందని. అది పూర్తి అయితే ఈ ఏడాది సెప్టెంబర్ నాటికి తూర్పు వైపు రింగ్ రోడ్‌పై రాకపోకలు ప్రారంభమవుతాయని అయన చెప్పారు.

హైదరాబాదు—విజయవాడ జాతీయ రహదారిపై మన్సూరాబాదు వద్ద, హైదరాబాద్ బొంబాయి జాతీయ రహదారిపై మియాపూర్ వద్ద, హైదరాబాదు - బెంగుళూరు జాతీయ రహదారిపై పంజాబ్ వద్ద లారీలను నిలిపే ప్రదేశాలను ఏర్పాటు చేయ ప్రతిపాదించినట్లు అయన తెలిపారు.

వినియోగదారులకు స్థలాలను కేటాయించేందుకు, నగరంలో చెల్లాచెదరుగా నివసిస్తున్న కుటుంబాలను నిర్ణయించేందుకు, అయితే ఇందుకు క్షణాంహితంగా కొట్టకుండా వాటిని పరిశీలించిన వివిధ అంశాలు పరిశీలనలో పరిశీలించేందుకు, కొన్ని పూరతన, బారిగా వున్నాయని అయన చెప్పారు.

కేరళ కర్ణాటక రాష్ట్రాలో వర్షాలు

మద్రాసు, జూన్ 15:

నైరుతి రుతుపవనాలు దక్షిణాన దాగా లోపలికి కర్ణాటక తీరప్రాంతంవైపుకు వస్తున్నాయి. కార్వార్‌లో అరు సెంటిమీటర్లు వర్షం పడింది తమిళనాడులో తీరానికి దూరంగా వర్షాలు పడ్డాయి. కేరళలో రుతుపవనాలు బలం పుంజుకున్నాయి. ఆ రాష్ట్రంలో చాలాచోట్ల మంచి వర్షాలు పడ్డాయి. వర్షాలకు అడ్డు దేశవాళీ పడవలు తప్పిపోయాయి. విమాన సర్వీసులకు స్వల్పంగా అంతరాయం ఏర్పడింది.

కృష్ణాజిల్లా లో బుధవారంనాడు మంచి వర్షాలు పడ్డాయి

తెలంగాణాలో ఆరు సెంటిమీటర్ల. నందిగామలో మూడు సెంటిమీటర్ల వర్షం నమోదయింది. ఏలూరు (నాలు సెం. మీ.), ఎంబంచిలి (3 సెం.మీ), మెడక (ఒక సెం.మి.)లలో కూడా వర్షాలు బాగానే పడినవి.

స్వల్పమ వర్షాలు

విశాఖపట్నం నగరంలో స్వల్పమ వర్షాలు కురుస్తున్నాయి. ఈ ప్రయత్నం జరుగుతోంది. ఈ విషయాన్ని కేంద్రప్రభుత్వం అమోదించి వెంటనే ఇలాగే నీటి ప్రణాళిక రూపొందించి అమలు జరపాలని అయన తెలిపారు. ఈ విధంగా నగరంలోని వరుసలను [illegible] రోడ్‌లోని పేవ్‌మెంట్‌కి తరలించ నిర్ణయించినట్లు, అయితే ఇందుకు క్షణాంహితంగా కొట్టకుండా వాటిని పరిశీలించిన వివిధ అంశాలు పరిశీలనలో తేలినట్లు తెలిపారు.

లోంగోవాల్‌కు సముదాయింపు?

న్యూఢిల్లీ, జూన్ 15:

అకాలీదళ్ అధ్యక్షుడు సంత్ హరచందన్‌సింగ్ లోంగోవాల్ వర్తమానానికి 17వ తేదీలోగా కేంద్ర ప్రభుత్వం సమాధానం పంపగలదని తెలుస్తున్నది. 11వ తేదీన అకాలీదళ్ "రైల్‌రోకో" అందోళన నిర్వహిస్తున్నది.

పంజాబ్ సమస్యలపై చర్చలకు కేంద్ర హోంమంత్రి శ్రీ నేతి అకాలీ అధ్యక్షునికి లేఖ పంపారు. దీనిపై శ్రీ లోంగోవాల్ కేంద్రాన్ని కొన్ని వివరణలు కోరారు. ఇలా హోంమంత్రి అడుగుతున్న అకాలీదళ్ తన ఆందోళన కార్యక్రమం కొనసాగిస్తూనే వున్నది. 17న "రైల్‌రోకో" కార్యక్రమం చేపట్టింది. ఇది తీవ్ర పరిణామాలకు దారితీసే ప్రమాదంవున్నందున ఈలోగానే శ్రీ లోంగోవాల్‌కు సముదాయింపు సమాధానం పంపాలని కేంద్రం ఆత్రుతతో వున్నది.

కేంద్ర మంత్రి మండలి రాజకీయ వ్యవహారాల కమిటి సోమవారం నాడు సమావేశమై పంజాబ్ పరిస్థితిని, ఇందుకు సంబంధించిన ఇతర అంశాలను పరిశీలించింది. శ్రీ లోంగోవాల్‌కు ఏయ వలసిన సమాధానం గురించి కూడా చర్చించింది.

11వ తేదీ ఉదయం 9 గంటల నుంచి అరు గంటలపాటు రాష్ట్రంలో రైల్ రాకపోకలు నిరోధించాలని అకాలీదళ్ నిర్ణయించింది. 16వ తేదీ రాత్రి అకాలీదళ్ కార్యకర్తలు రంగం లోకి దిగివస్తున్న పండితోరిగా అందుకున్న సమాచారంపట్ల తెలుస్తున్నది.

జూన్ 16 రాత్రే అకాలీ కార్యకర్తలు వివిధ ప్రదేశాలలో రైలు పట్టాలను అడ్డుగా చేట్లు, బండలు పడవేయనున్నట్లు తెలుస్తున్నది. అంటే 16 రాత్రి నుంచే రైళ్ళ రాకపోకలు నిలిచిపోవచ్చు.

ఇది గాక కొన్ని చోట్ల విచ్ఛిన్న కార్యకలాపాలు జరుగవచ్చని రైల్వే అధికారులు అనుమానిస్తున్నారు. సోమవారం నాడు జలంధర్ రైల్వేస్టేషన్ వద్ద ఇండస్ట్రీ బస్సులో పెట్రోల్ బాంబు కతిరించారు. ఇందువల్ల సిగ్నలు పని చేయక, జలంధర్ - పఠాన్‌కోట్ సెక్షనులో రైళ్ళ రాకపోకలకు అంతరాయం కలిగింది.

రుణాన్ని తగ్గించవద్దు: భారత్ విజ్ఞప్తి

పారిస్, జూన్ 15:

భారతదేశం విదేశాల నుంచి స్వీకరించే రుణాలో, రాయితీలపై లభించే రుణాల భాగం కనీసం ప్రస్తుత స్థాయిలో నయినా వుండేట్లు చూడాలని ప్రపంచ బాంకుకు చెందిన ఎయిడ్ ఇండియా కన్సార్టియంని భారతదేశం కోరింది.

1983-84 సంవత్సరానికి భారతదేశం విదేశ మారక ద్రవ్య అవసరాలను పరిశీలించడానికిక్కడ ఎయిడ్ ఇండియా కన్సార్టియం సమావేశాలు జరుగుతున్నాయి. భారత ఆర్థికశాఖ కార్యదర్శి శ్రీ యం నరసింహం ఈ సమావేశంలో పాల్గొన్నారు.

గత ఏడాది భారతదేశం ఆర్థికాభివృద్ధి, భవిష్యత్తులో అభివృద్ధి అవకాశాల గురించి శ్రీ నరసింహం సమావేశంలో వివరించారు. వాణిజ్య పరంగా రుణాలు తీసుకునే విషయంలో భారతదేశం [illegible] వ్యవహరించ దలచిందని, అందువల్ల రాయితీలపై లభించే రుణాల భాగం గతం స్థాయిలో నయినా [illegible] పెట్టు చూడాలని అయన కోరారు.

రాయితీలపై లభించే నిధులు తక్కువనే విషయం గ్రహించే, [illegible] కంటే ఎక్కువగా వాణిజ్య పరమైన రుణాలను గత రెండేళ్లుగా భారతదేశం సేకరిస్తున్నదని శ్రీ నరసింహం తెలిపారు. వాటిలో అధిక భాగం నిర్దిష్ట ఎగుమతులకు తీసుకున్నదని అయన చెప్పారు.

భారతదేశం వాణిజ్యం లోటులో అర్థ భాగం మాత్రమే రాయితీలపై లభించే విదేశీ సహాయం వల్ల పూడుతున్నదని అయన తెలిపారు. ఈ రకమైన సహాయం పెంచక పోయినా కనీసం తగ్గకుండా చూడాలని అయన కన్సార్టియంను కోరారు.

విదేశ వాణిజ్యంలోటు, రుణాలు, ఆర్థికాభివృద్ధి కార్యక్రమాలు, సాంఘిక న్యాయం— ఈ అంశాలన్నింటితో సంబంధం వున్నదని, భారతదేశానికి అండగా నిలబడాలని శ్రీ నరసింహం కోరారు.

వనరుల సమీకరణకు సంబంధించి ప్రపంచ బాంకు ఇచ్చిన సలహాను ప్రస్తావించి, వ్యవసాయ పన్నుల గురించి అయన పేర్కొన్నారు. వ్యవసాయ దాదులపై ఇప్పటికే అధికంగా ప్రత్యక్ష పన్నులు వున్నట్లు ఇంపుడు భావిస్తున్నారని అయన చెప్పారు.

22న నగరానికి రాష్ట్రపతి రాక

హైదరాబాద్ జూన్ 15

రాష్ట్రపతి ఈ నెల 22న ఇక్కడికి వస్తారు. రాష్ట్రపతి నిలయంలో అయన జస చేస

నిరుద్యోగ యువజన సంక్షేమ సంఘం

హైదరాబాదు, జూన్ 15:

ఆంధ్ర ప్రదేశ్ నిరుద్యోగ యువజన సంక్షేమ సంఘం కె. సుధాకర్ అధ్యక్షతన సమావేశమై సూక్ష్మ కార్యవర్గాన్ని ఎన్నుకుంది.

కె. సుధాకర్ అధ్యక్ష పదవికి రాజీనామా చేయడంగా శ్రీ వి. సాయిబాబును హఠాత్తన అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా రఘుపతి, శ్రీ బాబూరి ఆంజనేయులను ఎన్నుకున్నారు.

శ్రీ టి. దయానంద్ బాబు ప్రధాన కార్యదర్శిగా, వి. హెచ్. నరేంద్రగౌడ్ కార్యదర్శిగా, శ్రీ వి. కొండయ్యను కార్యవిర్వాహక కార్యదర్శిగా, శ్రీ సుధాకర్‌ను కన్వీనర్‌గా ఎన్నుకున్నారు. పదకొండుమంది సభ్యులను వివిధ జిల్లాల నుండి ఎన్నుకోవడంజరిగింది. క్రిస్టియాయిలు మాతన అధ్యక్షునిగా తనను ఎన్నుకున్నందులకు కార్యవర్గ సభ్యులందరికీ కృతజ్ఞతాదాలు తెలియజేస్తూ నిరుద్యోగ యువకుల సంక్షేమానికి అహర్నిశం శ్రమించగలనని వాగ్దానం గావించాడు. తదుపరి సమావేశంలో తీర్మానాలను ప్రవేశపెట్టారు. కె. సుధాకర్ (కన్వీనర్) ప్రతిపాదించగా టి. దయానంద్‌బాబు (ప్రధాన కార్యదర్శి) బలపర్చారు.

35 సంవత్సరాలు అధికారంలో వున్న కాంగ్రెసు తన హయాంలో నిరుద్యోగులను గురించి పట్టించుకోకుండా, తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి 150 రోజులు కాకముందే నిరుద్యోగులను సమీకరించి రాష్ట్ర ప్రభుత్వంపై పోరాడాలని ప్రకటించినందుకు ఈ సమావేశం తన తీవ్ర నిరసనను వ్యక్తం చేసింది. ఇం. కాం. వాయిదాల ఎత్తివేతలకు మోసపోవలదని నిరుద్యోగులకు విజ్ఞప్తి చేసింది.

తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం చేపడుతున్న ప్రజాహిత కార్యక్రమాలన్నింటికి మేము అత్యంత విశ్వాసాన్ని వ్యక్తపరుస్తూ ఆరోగ్య కమాలన్నింటికి చేయూత నివ్వాలని మద్దతు ప్రకటిస్తున్నాము.

యువకుల కోసం ప్రమోదయం అన్న కార్యక్రమంలో ప్రభుత్వం కి అన్ని నిధులు కేటాయించాలని వాగ్దానం గావించాడు,

ఆర్. ఎం. పి. డాక్టర్ల వేతనం పెంచాలని విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 15:

గ్రామీణ ఆసుపత్రులలో పనిచేస్తున్న ఆర్. ఎం. పి. డాక్టర్లకు ఇస్తున్న వేతనాన్ని పెంచి పెన్షన్ సౌకర్యం కల్పించాలని అనంతపురం జిల్లా రూరల్ మెడికల్ ఎంప్లాయీస్ అసోసియేషన్ తన్విన్ శ్రీ వి. నారాయణస్వ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

శ్రీ నారాయణస్వ వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ ఎన్. రామమునిరెడ్డికి ఒక వినతి పత్రాన్ని సమర్పిస్తూ ఆర్. ఎం. పి. డాక్టర్లకు ప్రస్తుతం నెలకు ఇస్తున్న పారితోషికం రు 300 నుండి రు 500 లకు పెంచాలని వారికి పెన్షన్ సౌకర్యం కల్పించాలని కోరారు.

ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా ఆర్. ఎం. పి. డాక్టర్లకు జీతభత్యాలు లేనందువల్ల ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో వారికి వదవీ విరమణ వయస్సు నిర్ణయించబడ లేదని, అయితే రాష్ట్రావతరణ జరిగిన అనంతరం పంచాయితీరాజ్ శాఖ వీరికి వదవీవిరమణ వయస్సును 60 ఏళ్ళుగా నిర్ణయించిందని మరో ఆరు నెలలు గడిచాక దానిని 55 సంవత్సరాలకు ప్రభుత్వం తగ్గించిందని, తెలుగుదేశం ప్రభుత్వం ఈ వయస్సును 55 సంవత్సరాలకు తగ్గించిందని శ్రీ నారాయణస్వ వివరించారు.

వయస్సులో ఉన్నప్పుడు ఆర్, ఎం. పి, డాక్టర్ సేవలను వినియోగించుకొని రిటైరైనప్పుడు రిక్త హస్తాలతో ఇంటికి సంపడం శోచనీయమని, అందువల్ల సబ్సిడీ క్రింద పనిచేసే ఆర్. ఎం. పి. లకు రూ 200 లు పెన్షను నిర్ణయించాలని, 1982 జనవరి నెలాంభం నుండి ఈ పెన్షన్ ఇచ్చే విధంగా ఉత్తర్వు జారీ చేయాలని అయన ప్రభుత్వాన్ని కోరారు.

కనబడుటలేదు

పడ్డేపల్లి కృష్ణహరి
c/o తుకారాం. షోలాపూర్

పై ఫోటోలోవున్న వ్యక్తి 30.4.83 నుంచి కనుపించుటలేదు. ఇతని ఎత్తు 5"5" వయస్సు 27 సం. రంగు నామవర్ణం. పైవ్యక్తి ఆచూకీ ఈ క్రిందివారికి తెలిసినవారికి తగిన బహుమతి ఇవ్వబడును. క్రిష్ణహరి! నీ భార్య, పిల్లలు బెంగలో వున్నారు. తల్లి ఆరోగ్యం బాగలేదు. నువ్వెక్కడవున్న వెంటనే వస్తాను.

పడ్డేపల్లి తుకారం
1043, న్యూ పాచపేట్.
అశోక్ బాక్, షోలాపూర్
పెరాల్ రాజేరు
102A, 14 జాన్‌సీపేట్ (గాంగ్ లేపిస్)
షోలాపూర్-2 ఫోన్: 5164

ఒకే కాన్పులో ఏడుగురు బిడ్డలు

బుందేల్‌ఖండ్, జూన్ 15:

బుందేల్‌ఖండ్ జిల్లా అహమ్మదాపూర్ గ్రామంలో ఒక స్త్రీ గత ఆదివారం నాడు ఏడుగురు బిడ్డలను కన్నది.

ధనవతి అనే ఆమెకన్న ఏడుగురు పిల్లలలో ఆరుగురు పుట్టీపుట్టగానే మరణించారు. ఏడవ బిడ్డ, తల్లి కులాగా వున్నారు. ఈ వార్త ఇరుగు పొరుగు గ్రామాలకు పాకగానే ఆ గ్రామాలనుంచి ప్రజలు తండోప తండాలుగా వచ్చి ఆ తల్లీ బిడ్డలను చూచిపోతున్నారు.

వర్క్ ఇన్‌స్పెక్టర్ల అసోసియేషన్

అనంతపురం, జూన్ 15:

ఆంధ్రప్రదేశ్ వర్క్ ఇన్‌స్పెక్టర్ల అసోసియేషన్, అనంతపురం శాఖకు హైదరాబాద్ ఇన్‌స్పెక్టర్లు శ్రీ హరి ప్రసాదరావు, శ్రీ వి. హనుమంతరావు, మస్తానయ్య అధ్యక్షత్వమున ఎన్నికలు జరిగాయి.

శ్రీ వి. రామకృష్ణారావు, అధ్యక్షులు కె. గుండూరావు, వర్కింగ్ అధ్యక్షులు యస్ దేవరాజ్- కార్యదర్శి టి. శివరామకృష్ణయ్య, కోశాధికారి, ఉపాధ్యక్షులు శ్రీ గోపాల కృష్ణయ్య కె. వెంకటపతి పి. కృష్ణమూర్తి మరి 10 మంది కార్యవర్గ సభ్యులు. (కం)

దోపిడీ ముఠా పట్టివేత

హైదరాబాద్, జూన్ 15:

నల్గొండ జిల్లాలో ఏడు దోపిడీలతో సంబంధమున్న నల్గొండ జిల్లాకు చెందిన ఒక మహిళతో సహా ఆరుగురు దోపిడీ దొంగల ముఠాను నల్గొండ పోలీసులు పట్టివేశారని పోలీసు డైరెక్టరు జనరల్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దాదాపు 16 వేల రూపాయల విలువచేసే ఆస్తులను వారి నుంచి స్వాధీనం చేసుకున్నారు. ఈ ముఠాలోని మరో 6 గురు సభ్యులు తప్పించుకు తిరుగుతున్నారు. వారిని పట్టుకోడానికి పోలీసులు వలవేశారు. నల్గొండ జిల్లాలో లొగడ రెండు దోపిడీ కేసుల విషయంలో విచారణను ఎదుర్కొంటున్న ఒక మహిళతో సహా ఇద్దరు దోపిడీ దొంగలు జైలునుంచి తప్పించుకు పోయారు.

రహదారి దొంగలు

కరీంనగర్, మెదక్, వరంగల్ జిల్లాలలో అనేక దొంగతనాలకు కాధ్యులైన కరీంనగర్‌కు చెందిన బాబూఖాన్, షేక్ ఇమాం అనబడే అంజద్‌ఖాన్ అనే ఇద్దరు వ్యక్తులను జూన్ 1 వ తేదీన కరీంనగర్ పోలీసులు అరెస్టు చేశారు. అనేక చోట్ల గడియారాలను, బంగారు ఉంగరాలను వారినుంచి స్వాధీనం చేసుకున్నారు.

వడ్లగింజలో బియ్యపు గింజ

న్యూఢిల్లీ, జూన్ 15:

తన మిత్ర దేశం వియత్నాంకు వత్తిడిగా అగ్నేయాసియాలో, తన ఆధీనమలో వున్న ఆఫ్ఘనిస్తాన్‌లో సోవియట్ యూనియన్ రసాయనిక అయుధాలు ప్రయోగిస్తున్నయని, ఇందువల్ల అక్కడి పంటపూర్తిగా నష్టపోవడం జరుగుతున్నాయని అమెరికా ప్రభుత్వం ఆరోపించినా వచ్చింది. ఇందుకు సాక్ష్యంగా అమెరికా ప్రభుత్వం ఈ వర్షం నీడ నమూనాలను కూడా పేకరించి చూపింది.

అయితే ఈనమూనాలను పరీక్షించిన అమెరికన్ శాస్త్రజ్ఞులు ఇది విషరసాయిన అవశేషం కాదని తేల్చారు. హార్వర్డ్ విశ్వవిద్యాలయ శాస్త్రజ్ఞుడు మాథ్యూ మెసెల్సన్ ఒక శాస్త్రజ్ఞుల సమావేశంలో ప్రసంగిస్తు ఈ సంగతి చెప్పడించారు. ఇది మామూలు వర్షం నమూనాలేనని, తినెటోలను అతరించే సుగంధ పుష్పాల పరాగరేణువులు కలసిన గాలి. మిశ్రితమై అక్కడి వర్షపు రంగు పసుపుగా వున్నదని అయన వివరించారు.

'మకావో' లో పొగతాగడంపై ఆంక్షలు

మకావో జూన్ 15:

పోర్చుగీస్ వలస ప్రాంతం 'మకావో' లో పొగతాగడం చాలావరకూ ఒపేపించిలోతున్నారు. పనంపలో మరి దేశంలో ఇలాంటి నిషేధం అమల్లోలేదు.

దేశంలోని 11వ తేదీనుంచి అమల్లోకి వచ్చేటట్లు ను మకావో శాసనసభ అమోదించింది. బహిరంగ ప్రదేశాలలో ఇక పొగతాగడానికి వీలుండదు సిగిరెట్ కంపెనీల ప్రచారంపై కూడా ఆంక్షలు విధిస్తున్నారు.

ఆంధ్రసచిత్ర వారపత్రిక

24-6-1983 సంచిక

ముఖచిత్రం : నర్తకి సబిత

కథలు.

★ ఇలాగ ఎందరో
★ ఏటిజోరు

సీరియల్స్ :

★ తిరుచరణాలు
★ ఇది మేఘసందేశమా...
★ అతడు అడవిని జయించాడు
★ జీవన్ స్మృతులు

వ్యాసాలు, శీర్షికలు : శ్రీరంగపట్నం – వ్యాసం, బాబీ కేసులో....ప్రముఖులు, వ్యక్తిగతం, సినిమా, ఇ'వేమన పద్యాలు, ఇతర మామూలు శీర్షికలతో....

త్వరలో ప్రారంభం !
కొత్త సీరియల్
మానస మురళి
రచన : కొడాలి సాంబశివరావు

చిత్ర జగత్ - గీత



పెద్దపల్లి ఉపఎన్నికపట్ల నాయకుల ఆరాటం: ఓటర్లలోమాత్రం అనాసక్తి, నిర్లిప్తత

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జూన్ 15: లోక్‌సభకు పెద్దపల్లి నియోజకవర్గం నుంచి ఈనెల 19న జరగనున్నఉపఎన్నికకు తెలుగుదేశం, ఇందిరాకాంగ్రెసు పార్టీలు తమప్రతిష్టకే సవాలుగా భావించి, వోటర్లను ఆకట్టుకొనే నిమిత్తం విశ్వప్రయత్నాలు ప్రారంభించడంతో రెండు పార్టీల మధ్య పోటీ తీవ్ర రూపందరిస్తోంది.

ఈఉపఎన్నికలోవిజయం సాధించి తీరావలనే ఆరాటం రెండు పార్టీల నాయకులలోను తీవ్రంగా వున్నప్పటికీ గెలిచి తీరుతామనే దృఢవిశ్వాసం మాత్రం ఉభయులలోనూ కనపడడంలేదు.

"అన్న" ప్రభుత్వ విధానాలపై ప్రజలలో ఆసంతృప్తిలయల్దేరిందని, ఫలితంగా వోటర్లు అమ్ముకైవుమొగ్గుతారనికాంగ్రెస్ (ఐ) నాయకులు ఆశిస్తున్నారు.

ఈఅసంతృప్తి కొన్నివర్గాలకుమాత్రమే పరిమితమైనా వుండదని, దీనివల్ల ఈ ఉపఎన్నిక ఫలితంపై ప్రభావం వుండదని ఎక్కువమంది వోటర్లలో "అన్న" పట్ల అభిమానం తప్పలేదని తెలుగుదేశం పార్టీ నాయకులుఅంటున్నారు.

విజయావకాశాలపై ధీమాతో ఎన్నికల ప్రచారం ఉధృతంచేయటానికి ఉభయపార్టీల నాయకులుఅనియోజక వర్గంలో ముమ్మరంగా పర్యటనలు ప్రారంభించారు.ముఖ్యమంత్రి కిఎన్.టి. రామారావు స్వయంగా ఈనెల 15 నుంచి మూడు రోజుల పాటు ఆ నియోజకవర్గం లోని 37 గ్రామాలలో పర్యటించడానికి సిద్ధమవుతున్నారు.మంత్రులు,శ్రీయుతులు నాదెండ్ల భాస్కరరావు, జీవన్‌రెడ్డి, జానారెడ్డి, ఎన్. సత్యనారాయణ, తెలుగుదేశం ప్రధానకార్యదర్శి శ్రీ ఉపేంద్రప్రభృతులు పర్యటనలు చేశారు.మరికొందరుమంత్రులు కూడా పర్యటనలకు బయలుదేరుతున్నారు.

కాంగ్రెస్ (ఐ)తరపునకేంద్రమంత్రులు శ్రీ పి. వి. నరసింహారావు,మూడుగోజులు శ్రీపి.శివశంకర్ రెండురోజులు అనియోజక వర్గంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొని వెళ్లారు. ఎ.ఐ.సి.సి(ఐ) ప్రధానకార్యదర్శి రాజేంద్రకుమారి బజాజ్‌కూడాపర్యటించారు. శ్రీ ఎన్. టి. ఆర్. పర్యటించే సమయంలో జూన్ శ్రీ పి. వి. నరసింహారావు, శ్రీ పెండేకంటి వెంకటసుబ్బయ్య కూడా పర్యటించబోతున్నారు.

అయితే ఎన్నికల ప్రచారం ఇంకా ఉధృతం కాలేదు. ఈ ప్రతినిధి గత శని, ఆదివారాలలో ఆ నియోజకవర్గానికి వెళ్లినప్పుడు గోడలపై ఎన్నికల నినాదాలు గాని పోస్టర్లు గాని కనిపించలేదు. గత అసెంబ్లీ ఎన్నికలలో గోడల పై రాసిన నినాదాలు అలాగే వున్నాయి.

అయిదుగురు అభ్యర్థులు రంగంలో వున్నప్పటికీ పోటీ ప్రధానంగా తెలుగుదేశం, కాంగ్రెస్ (ఐ)ల మధ్య జరుగుతోంది. తెలుగుదేశం అభ్యర్థిగా శ్రీ జి. భూపతి కాంగ్రెస్ (ఐ) అభ్యర్థిగా శ్రీ జి. శ్రీహరిపోటీచేస్తున్నారు. ముగ్గురు ఇండిపెండెంట్‌అభ్యర్థులలోఒకరయిన మేడారం తెలుగుదేశం శాసనసభ్యుడు శ్రీ మానంగి నరసయ్య తెలుగుదేశం అభ్యర్థిని బలపరుస్తూ సైకిలు గుర్తుకు వోటు వేయవలసిందిగా వోటర్లలో ప్రచారం చేస్తున్నట్లు పెద్దపల్లిలో చెప్పారు. తెలుగుదేశం పార్టీ 'దమ్మిడీ' అభ్యర్థిగా తాను నామినేషన్ వేశానని నామినేషన్ ఉపసంహరణకు ఆఖరు రోజున తాను ప్రయత్నాలు చేస్తున్న బస్సు ఛెరు పాడుకావడంవల్ల సకాలంలో నామినేషన్ ఉపసంహరించుకో లేకపోయానని ఆయన చెప్పారు. మరో ఇండిపెండెంట్ అభ్యర్థి శ్రీ పర్సా రాజలింగయ్య పోటీ నుంచి విరమించి కాంగ్రెస్ (ఐ) అభ్యర్థికి తాను మద్దతు యిస్తున్నట్లు సోమవారంనాడు హైదరాబాద్‌లో ప్రకటించారు. మరో ఇండిపెండెంటు అభ్యర్థి శ్రీ జి. రాజలింగు బాటలో వున్నారు.

ఈ పార్లమెంటు నియోజక వర్గంలో ఏడు అసెంబ్లీ నియోజక వర్గాలలో గత జనవరి ఎన్నికలలో హుజూరాబాద్, మేడారం, లక్సెట్టిపేటలను తెలుగుదేశం గెలుచుకోగా, పెద్దపల్లి, చెన్నూరులను తెలుగుదేశం మద్దతుతో రాష్ట్రీయ సంజయ్ మంచ్ గెలుచుకొన్నది. ఇందుర్తి, మంథని నియోజక వర్గాలలో కాంగ్రెస్ (ఐ) గెలిచింది.

పెద్దపల్లి పట్టణంలో కాంగ్రెస్ (ఐ) ఎన్నికల ప్రచార కార్యాలయం ఈ నెల 6వ, తెలుగుదేశం ఎన్నికల కార్యాలయం ఈ నెల 9వ తేదీలలో ఎన్నికల ప్రచారం ప్రారంభమయింది.

పెద్దపల్లి ఉప ఎన్నిక పట్ల నాయకులు ఎంతో శ్రద్ధాసక్తులు చూపిస్తున్నప్పటికీ వోటర్లలో అనాసక్తి నిర్లిప్తత కనిపిస్తున్నాయి. గ్రామీణులలో నిస్పృహలు కూడా వ్యక్తమవుతున్నాయి.

"అమ్మ ఏంచేసింది? అన్న ఏం చేయండు? ఎలక్షన్లు వున్నప్పుడే వస్తారు, పోతారు అంతే. తాగేందుకు మంచినీళ్ళయినా సప్లయి చేయరు" అంటూ పెద్దపల్లి సమీపంలోని పానుమంతాపేట వాసులు ఫిర్యాదు చేశారు.

"బియ్యం యిస్తానన్నారు. యియ్యాలా బియ్యంలేదు, చక్కెరలేదు, రరంచీ పెంచే సిండ్రు" అని అక్కడికి దగ్గరలో వున్న బోయిన్ పేట, మారేడుగుంట గ్రామస్థులు అన్నారు.

"కాకతీయ కాలువ క్రింద నీళ్ళుయిస్తాం అన్నారు. ఇయ్యలా కాల్వకింద్లోళ్లు బంగారం పండించుకుతింటున్నారు.మాకేమో మూడేళ్ళ నుండి అన్నం లేదు. మంచినీళ్లయినా లేవు. చస్తున్నాం. ఎవరేజేస్తలేరు" అనిమూజూరాబాద్ సమీపంలోని కొత్తకుండ గ్రామం రైతులు వాపోయారు. "అన్నకు వోటేస్తే యిళ్లుయిస్తాంలనన్నారు. ఏశాం. యియ్యాల ఇందిరమ్మ వుంటేనే మంచిగా వుంటే" అని అక్కడికి దగ్గరలోనే వున్న రామయిలపల్లి గ్రామస్థులు అన్నారు.

"హాకేంజెప్పయ్య? సర్పంచ్ సాబ్ ఎవరు కెయ్యమంటే అరిపేస్తే" అని రాతి పని చేసే ఒక కూలీ అన్నాడు. "అన్నే గెలుస్తడు— కూలోళ్ళం అన్నకే వోటేస్తాం" అని గోదావరిఖని కూలీ, అతని భార్య అన్నారు.

"ఎన్.టి.ఆర్. ఉద్యోగుల పొట్ట కొడుతున్నాడు. పోటీ చూసుకోండి, గట్టి వుంటుంది" అని గోదావరిఖని ప్రాంత ఉద్యోగి ఒకరు అన్నారు.

"ఢిల్లీలో అన్న, అన్న అంటున్నారు. ఎన్.టి.ఆర్. పర్యటిస్తే చాలు గ్రామంలో స్త్రీలు, యువకులు వోట్లు పడతాయి" అని ఆదిలాబాద్‌కు చెందిన లాయర్ ఒకరు కరీంనగర్‌లో అన్నారు.

స్థానిక నాయకుల అభిప్రాయాలు

"తెలుగుదేశం" అన్నెల్ల పాలనలో కనిగతి పోయిన జనం కాంగ్రెస్ (ఐ)ని గెలిపించబోతున్నారని కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ (ఐ) కార్యదర్శి శ్రీ ఎన్. మదాకర్ పెద్దపల్లిలో చెప్పారు.

"బియ్యం, చక్కెర, వంటనూనె గ్రామాల్లో జనానికి అందడమే లేదు. ఉద్యోగులు, లారీ యజమానుల్లు తెలుగుదేశం వల్ల ఆగ్రహంతో ఉన్నారు. మధ్యాహ్న భోజన పథకం విఫలమయింది. ప్రజల్లో తెలుగుదేశం వల్ల అసంతృప్తి పెరిగిపోతోంది. వారిని ఆకట్టుకోవడానికి అరువు పద్ధతి మీద ఈ నెల 19 దాకా ఇక్కడి గ్రామాలలో చౌకదుకాణాల డీలర్లకు బియ్యం సరఫరా చేయడానికి ఆదేశాలు ఏర్పాట్లు చేశారు. ఇది ఎన్నికల ఎత్తుగడ. చెన్నూరు, పెద్దపల్లి అసెంబ్లీ నియోజక వర్గాలలో సంజయమంచ్ కార్యకర్తలు కాంగ్రెసు (ఐ) తరపున పనిచేస్తున్నారు. పెద్దపల్లి అసెంబ్లీ నియోజక వర్గంలో బి.జె.పి. కార్యకర్తలు కూడా కాంగ్రెస్(ఐ) కి మద్దతు నిస్తున్నారు" అని శ్రీ మదాకర్ అన్నారు.

"పెద్దపల్లి, చెన్నూరు, లక్సెట్టిపేట, మంథని అసెంబ్లీ నియోజక వర్గాలలో కాంగ్రెస్ (ఐ)కి ఎక్కువ బలం ఉంది. కాంగ్రెస్ (ఐ) ఈ ఎన్నికలలో గెలవబోతుంది" అని పెద్దపల్లి సమితి అధ్యక్షుడు శ్రీ గీట్ల ముకుంద రెడ్డి పెద్దపల్లిలో చెప్పారు.

"ప్రజలు ఈ ఎన్నికపట్ల నిర్లిప్తంగా ఉన్నారు. పెద్దగా ఆసక్తిచూపడంలేదు. రెండు రూపాయలకు కిలో బియ్యం, ఐదు పేసలకు మధ్యాహ్నభోజనం, ఇళ్ళ నిర్మాణం మొదలైన పథకాలు విఫలం కావడంవల్ల, ఉద్యోగులకు వ్యతిరేకంగా తీసుకొన్న చర్యలవల్ల ప్రజలలో తెలుగుదేశం ప్రభుత్వం పట్ల అసంతృప్తి పెరిగిపోతున్నది. యువకులలో కూడా ఈ ప్రభుత్వం పట్ల మునుపటి ఉత్సాహం లేదు" అని శ్రీ ముకుందరెడ్డి అన్నారు.

"సంజయ్ మంచ్ బి. జె. పి. వి. పి. ఐ పార్టీలు తెలుగుదేశం అభ్యర్థికి మద్దతు నిస్తున్నాయి" అని పెద్దపల్లి తెలుగుదేశం ఉపాధ్యక్షుడు శ్రీ ప్రేమ్ కుమార్ చెప్పారు.

"సంజయ్ మంచ్‌కు చెందిన పెద్దపల్లి శాసన సభ్యుడు శ్రీ ప్రకాశరావు మాకు మద్దతు ఇవ్వకపోయినా పరవాలేదు. సంజయ్ మంచ్ కార్యకర్తలలో అయనకు ఏమంత పలుకుబడి లేదు. సంజయ్‌మంచ్ రాష్ట్ర నాయకులు. కార్యకర్తలు మాకు మద్దతునిస్తున్నారు" అని ఆయన చెప్పారు.

"మంథని అసెంబ్లీ నియోజకవర్గం ఒక్కటే మాకు కష్టంగా ఉంది. మిగిలిన అసెంబ్లీ నియోజకవర్గాలలో మాకు మెజారిటీవస్తుంది" అని శ్రీ ప్రేమ్‌కుమార్ చెప్పారు.

"గత అసెంబ్లీ ఎన్నికలలో తెలుగుదేశానికి 60 నుంచి 70 వేల దాకా ఓట్ల మెజారిటీవచ్చింది ఈసారి కొంత తగ్గినా 40 నుంచి 50 వేల ఓట్ల మెజారిటీతో తెలుగుదేశం విజయం సాధిస్తుంది" అని గోదావరి ఖని ప్రాంతంలో తెలుగుదేశం ఎన్నికల ప్రచారానికి నాయకత్వం వహిస్తున్న శ్రీ పి. టి. స్వామి కరీంనగర్‌లో చెప్పారు.

"హుజూరాబాద్, ఇందుర్తి, మేడారం, లక్సెట్టిపేటలలో మాకు విజయం ఖాయం. పెద్దపల్లి చెన్నూరులలో కొంత కష్టం" అని అయన అన్నారు. ప్రభుత్వోద్యోగుల సంఖ్య ఓటర్లలో 6 నుంచి 10 శాతం మాత్రమేనని, వారి ప్రభావం ఎన్నిక ఫలితంపై అంతగా ఉండదని అయన అన్నారు.

కదిరి తాలూకా ఆఫీసులో మూకుమ్మడి బదిలీలు

కదిరి, జూన్ 15:

కదిరి తాలూకా ఆఫీసులో మూకుమ్మడిగా ఇది బదిలీలు జరుగుతున్నాయి. ఉద్యోగులు అలజడి చెందుతున్నారు. రాజకీయ కుట్ర అని ఆరోపిస్తున్నారు.

నగరంలో ఒక చోట పాఠశాలకు నీరు తినుకెడుతున్న టాంకును ఆపి నీరు పట్టుకొంటున్న దృశ్యం.

విజయవంతమయిన 15 వ సంయుక్త వారం

రోజూ 3 ఆటలు.

అస్తమిస్తున్న సూర్యుని తీవ్రత అత్యల్పం. రెక్కలొచ్చిన పిల్లలు తల్లిదండ్రులు చెప్పిన మాట వినకపోవడం! ప్రేమను ఆశించాలి! ఎన్నెన్నో కోరికలు చంపుకొని తమ ప్రేమ ఫలితాల్ని సంతోషపెట్టాలని చూసిన తల్లిదండ్రులకు చివరకు ఏమి మిగిలింది?



సంధ్య 35 ఎంఎం
ఎ/సి హైదరాబాద్
2.15 5.45 9.00
అలంకార్
ఎ/సి - సికింద్రాబాద్
2.15 6.00 9.00

రాఘవ మహల్ ఖమ్మం
కాకతీయ పిక్చర్ ప్యాలెస్
కరీంనగర్
వెంకటేశ్వర
కరీంనగర్

అడ్వాన్సు బుకింగ్:— సంధ్య 35 ఎంఎం.లో ప్రతి ఆటకు ఒక గంట ముందుగా ఇవ్వబడును. — శ్రీ శాయికృష్ణ.

రేపే ఉదయం ఆటతో బ్రహ్మాండమైన విడుదల!

రేపటి నుండి 19 వ తేది ఆదివారం వరకు రోజూ 4 ఆటలు.



దీపక్ ఎ/సి కమల్ మీరా ఎ/సి
11—00 2—15 6—00 9—00
రాజా డీలక్స్ ఎ/సి శ్రీ రమణ ఎ/సి శోభన
11-30 2-45 6-30 9-30
చిత్రా జీ (సికిందరాబాదు) 12—00 3—15 6—45 9—45
రాధిక ఎ/సి అశోక్ ఎ/సి సత్యం ఎ/సి వెంకటేశ్వర ఎ/సి
వరంగల్ హనుమకొండ ఖమ్మం ఖమ్మం

అడ్వాన్సు బుకింగ్:—పై తరగతికి దీపక్‌లో రోజూ ఉ. 11 నుండి 1 గం. & సా. 4 నుండి 5—30 గంటల వరకు. మిగతా థియేటర్లలో ప్రతి ఆటకు ఒక గంట ముందుగా టిక్కెట్లు యివ్వబడును. —ఎస్.ఎస్.ఎస్. రిజిత్.

నేడే ఉదయం ఆటతో బ్రహ్మాండమయిన విడుదల

19 వ తేది ఆదివారం వరకు రోజూ 4 ఆటలు.

పుత్ర-బేబి

వెంకటేశ 70 ఎంఎం ఎ/సి మీరా డీలక్స్ ఎ/సి తిరుమల ఎ/సి
ప్యారడైజ్ ఎ/సి విమల్ 70 ఎంఎం రాధిక ఇటిఎస్
11—00 2—15 6—00 9—00
కోణార్క్ 70 ఎంఎం ఎ/సి శ్రీదేవి ఎ/సి సత్యం 70 ఎంఎం
జ్యోతి ఎ/సి ప్రతాప్ ఎ/సి రాజ్యలక్ష్మి 70 ఎంఎం ఎ/సి
రామచంద్రపురం లంగర్‌హౌజ్ సుల్తాన్
11—00 3—00 6—45 9—45
రాయల్ ఎ/సి — రోజూ ఉ. 10—30 గంటలకు
రామ ఎ/సి- వరంగల్ శ్రీదేవి ఎ/సి- హనుమకొండ

అడ్వాన్సు బుకింగ్: పై తరగతికి వెంకటేశ, విమల్, శ్రీదేవి, రాజ్యలక్ష్మి, రాయల్ సంధ్యలో రోజూ ఉ. 11 నుండి సా. 1 గం. వరకు, & సా. 4 నుండి 5—30 గంటల వరకు. మిగతా థియేటర్లలో ప్రతి ఆటకు ఒక గంట ముందుగా టిక్కెట్లు ఇవ్వబడును. — శ్రీ వెంకటకృష్ణ.